తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నిజామాబాద్ : fb.com/vaartha Digital

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-8-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 195 పేజీలు: 10+4 వెల: 6.50



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


ఎర్రకోట పేలుళ్లు అల్‌ఖైదా పనే: ఐరాస నివేదిక

ముప్పుతోనే విమానం మారాను: ట్రంప్

5



5

పార్లమెంటు నిరవధిక

## వాయిదా

ఉభయ సభల్లోనూ విపక్షాల రభస

మూజువాణి ఓటుతోనే బిల్లులు ఆమోదం

చివరి రోజు మోడీ, అమిత్ షా హాజరు

'వందేమాతరం' ఆలాపనతో ముగింపు



## అంగారకుడిపై రత్నాలు

**నాసా ప్రయోగాల్లో బయటపడిన ఆనవాళ్లు**

**న్యూయార్కు, ఆగస్టు 13:** అంగారకుడిపై సాధారణంగా కనిపించిన ఓ రాయిని పరిశీలించేందుకు నాసా రోవర్ లేజర్ ప్రయోగించింది. ఆ రాయిలో భూమిపై రత్నాలతో సంబంధం ఉన్న ఖనిజాల ఆనవాళ్లు బయటపడ్డాయి. నాసాకు చెందిన పర్సీవరెన్స్ రోవర్ జెజెరో క్రేటర్లో సేకరించిన సమాచారాన్ని విశ్లేషించిన శాస్త్రవేత్తలు ఈ అనూహ్య విషయాన్ని గుర్తించారు. రోవర్లోని సూపర్క్యామ్ పరికరంతో రాయిపై లేజర్ ప్రయోగించి దాని రసాయన కూర్పును పరిశీలించారు. ఇందులో క్రోమియం కలిగిన

>>2

గనుల ఆదాయం

# రాష్ట్రాలకే..

**సంస్కరణలతో రూ. 71 వేల కోట్లు**

**పార్లమెంటులో ఆమోదించిన బిల్లు**

**మేజర్ మినరల్స్‌కు మాత్రమే వర్తింపు**

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు13:** గత 12 ఏళ్లలో బొగ్గు, గనుల రంగంలో తీసుకొచ్చిన సంస్కరణలతో రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయం భారీగా పెరిగిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. గురువారం ఆయన ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2014కు ముందు రాష్ట్రాలకువచ్చే రెవెన్యూ వాటా రూ.



13,258 కోట్లు కాగా, ఇప్పుడు అది రూ.71 వేల కోట్లకు చేరిందని పేర్కొన్నారు. రెవెన్యూ వాటా 65 శాతం నుంచి 88 శాతానికి పెరిగిందన్నారు. ఈ- ఆక్షన్ ద్వారా ఇప్పటివరకు 141 బొగ్గు గనుల వేలం పూర్తయిందని, అందులో 105 మినరల్ బ్లాక్స్‌లో ఉత్పత్తి మొదలైందని తెలిపారు. రాష్ట్రాలకు 100 శాతం ఆక్షన్ ప్రీమియం, రాయల్టీ మొత్తం రాష్ట్రాలకే ఇస్తున్నామన్నారు. రాష్ట్రాలకు వచ్చే ఆదాయం 2014 15లో రూ.12 వేల కోట్ల నుంచి ఇప్పుడు రూ.58,592 కోట్లకు

>>2



గురువారం హైదరాబాద్ కెపిహెచ్‌బిలో ఇందిరమ్మ ఇళ్ల సముదాయానికి భూమి పూజ చేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి తదితరులు

నిషేధిత జాబితా(22ఏ)లోని

## భూములకు బైనంబర్లు

2

**ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సిఎం రేవంత్**

**ఈ ఇళ్లకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు రద్దు చేయాలని మంత్రులకు ఆదేశం**

మైనారిటీ రిజర్వేషన్లకు

# మోడీ, అమిత్ షా మోకాలడ్డు!

**హిందూ, ముస్లింలు నాకు రెండు కళ్లు లాంటి వారు**

**మైనారిటీలు చదువుతో పాటు నైపుణ్యం సంపాదించాలి**

**మైనారిటీ ప్రతిభా సదస్సులో సిఎం రేవంత్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 13:** ముస్లిం మైనారిటీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ముస్లింలకు కాంగ్రెస్ 4శాతం రిజర్వేషన్లు కల్పించిందని, వీటిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ల రద్దు కోసం అత్యున్నత న్యాయస్థానాల వరకూ వెళ్లారని ముఖ్యమంత్రి విమర్శించారు. అయినా చిత్తశుద్ధితో కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. 'హిందూ ముస్లింల మధ్య నాకు వ్యత్యాసం లేదు. హిందూ ముస్లింలు ఇద్దరూ నాకు రెండు కళ్లలాంటి వారు' అని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో నిర్వహించిన తెలంగాణ మైనారిటీల ప్రతిభా సదస్సులో సిఎం పాల్గొన్నారు. గ్రూప్ 1, 2, 3, 4 తదితర కేటగిరీల్లో జరిగిన ఉద్యోగ నియామకాల్లో ఎంపికైన, అలాగే నీట్, ఐఐటీ, ఎన్ఐటీ లాంటి జాతీయ స్థాయి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన 782 మంది మైనారిటీ అభ్యర్థులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమితులైన అభ్యర్థులు తెలంగాణ రైజింగ్ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. మైనారిటీ రిజర్వేషన్లకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యతిరేకమని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే

>>2



బిసి మహిళలకు

## లక్ష కుట్టు మిషన్లు

**నియోజకవర్గానికి వెయ్యి పంపిణీ**

**100 శాతం సబ్సిడీతో అందజేత**

**ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు పథకాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** బిసి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, కుట్టు వృత్తి ద్వారా స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్లు పథకాన్ని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్

>>2







## 9 సెక్యూరిటీ ఫీచర్లతో స్మార్ట్ రేషన్‌కార్డులు

**హైదరాబాద్,ఆగస్టు 13,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం జారీచేస్తున్న స్మార్ట్ రేషన్‌కార్డులు తొమ్మిది సెక్యూరిటీ ఫీచర్లుకలిగి ఉంది. కార్డు ఫ్రంట్‌సైడ్‌లో సివిల్ సప్లయ్ కమీషనర్ సంతకం ఉంటుంది. కార్డుకు ఒక ఎడమవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫోటో కుడివైపు సివిల్‌సప్లయ్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిఫోటో ఉంటుంది. కుటుంబ యజమాని పేరు షాపు నెంబరు ఉంటుంది.వెనుకవైపు గ్రామం, మండలం జిల్లా లబ్దిదారు చిరునామా ఉంటుంది.ఇది డూప్లికేట్ తయారీచేయకుండా రీలీఫ్ టెక్స్ ఉంటుంది. మైక్రోటెక్స్ కూడా కాపి చేయలేని విధంగా బ్యాంక్‌నోట్,పాస్‌పోర్టు ఉపయోగించే సెక్యూరిటి ఉంటుంది ఇన్‌విజిబల్ యువి లోగో ఉంటుంది అంతే కాదు క్యూ ఆర్ కోడ్ ఉంటుంది.

## అంగారకుడిపై రత్నాలు

>> కొరండం ఖనిజం ఉన్నట్లు తేలింది. భూమిపై కొరండం ఖనిజానికి చెందిన కొన్ని రూపాలు రూబీ, సఫైర్ వంటి విలువైన రత్నాలుగా కనిపిస్తాయి. అంగారకుడిపై ఇలాంటి ఖనిజాలు ఈ ప్రాంతంలో ఉండొచ్చని శా వేత్తలు ముందుగా ఊహించలేదు. ఈ ఖనిజాలు కోట్లాది ఏళ్ల క్రితం ఏర్పడి ఉండొచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. భూగర్భంలో వేడి నీరు రాళ్లలోని పగుళ్ల నుంచి ప్రవహించినప్పుడు ఇలాంటి ఖనిజాలు ఏర్పడే అవకాశం ఉంది. అంగారకుడిపై కూడా ఒకప్పుడు నీరు చురుగ్గా కదిలిందన్న వాదనకు ఈ పరిశీలన మరింత బలం చేకూర్చుతోంది. ఈ ఆవిష్కరణతో అంగారకుడి భౌగోళిక చరిత్రపై మరిన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గ్రహంపై గతంలో అగ్నిపర్వత కార్యకలాపాలు ఎలా సాగాయి భూగర్భంలో నీరు ఎలా ప్రవహించింది అక్కడి పరిస్థితులు ఎప్పుడైనా సూ జీవుల జీవనానికి అనుకూలంగా ఉన్నాయా అన్న విషయాలపై పరిశోధనకు ఈ ఖనిజాలు ఉపయోగపడొచ్చు. పర్సీవరెన్స్ రోవర్ మరిన్ని నమూనాలను సేకరిస్తోంది. భవిష్యత్తులో వాటిని భూమికి తీసుకొచ్చి లోతుగా పరిశీలించే అవకాశం ఉంది. అప్పుడు అంగారకుడి సుదీర్ఘ భౌగోళిక చరిత్రపై మరిన్ని ఆధారాలు లభించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

## ఆదాయం రాష్ట్రాలకే..

>> పెరిగిందని, రాష్ట్రాలకు వాటా 55 శాతం వచ్చేదని, అది ఇప్పుడు 90 నుంచి 96 శాతానికి పెరిగిందని తెలిపారు. 2018 తర్వా త కోల్ ఇండియా బొగ్గు ధర పెంచలేదని, తక్కువ రేటుతో విద్యుత్ అందిస్తు న్నామని కిషన్ రెడ్డి తెలిపారు. కోల్ గ్యాసిఫికేషన్‌కు రూ.46వేలకోట్లు ఖర్చు చేస్తున్నామని, క్రిటికల్ మినరల్స్ కోసం రూ.34 వేల కోట్ల మిషన్ ప్రారంభించామని తెలిపారు. పార్లమెంటులో ఆమోదించిన బిల్లుమేజర్ మినరల్స్‌కు మాత్ర మే వర్తిస్తుందని, రాష్ట్రాల అధికారాలను తగ్గిం చలేదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. సిమెం ట్, స్టీల్ ధరలు పెరగకుండా ఉండేందుకే ఈ సవరణలు తెచ్చామని వివరించారు. ఆక్షన్ ప్రీమియంలో కూడా వంద శాతం రాష్ట్రాలకే అందజేస్తున్నా రాయల్టీ కూడా వంద శాతం రాష్ట్రాలకే అందజేస్తున్నాం. వీటిలో కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా తీసుకోవ ట్లేదు. మైనింగ్ ద్వారా ప్రభావితమయ్యే ప్రాంతాల్లో అభివృద్ధి పనుల కోసం డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ను జిల్లా కలెక్టర్ ద్వారా ఖర్చు చేయిస్తున్నాం. ఇందులోని ప్రతి రూపాయి కూడా ఆయా ప్రాంతాల్లో మౌలికవసతుల కల్పన, విద్య, వైద్యం, తదితరాలకు ఖర్చు చేస్తున్నాం.దేశంలో, విద్యుత్ ఇప్పటికీ కూడా 72బొగ్గు ద్వారానే ఉత్పత్తి అవుతోంది. తక్కువ రేటుతో విద్యుత్ తయారీ సంస్థలకు ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు విద్యుత్ తయారీ సంస్థలకు తక్కువ ధరకే బొగ్గును అంద జేస్తున్నాం. 2018 తర్వాత కోలిండియా కంపె నీ బొగ్గు ధరను ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా పెంచలేదు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో తక్కువ రేటుకే విద్యుత్ అందజేసేలా కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.ఇక్కడ ఓ కీలకమైన విషయా న్ని అందరూ గమనించాలి. ఇవాళ పార్లమెం టులో పాస్ అయిన బిల్లు..కేవలం మేజర్ మినరల్స్ విషయానికి సంబంధించినదే. రాష్ట్రాల పరిధిలో ఉన్న మైనర్ మినరల్స్ విషయంలో ఎలాంటి సవరణలు తీసుకురా లేదు. ఈ విషయాన్ని స్పష్టంగా అర్థం చేసు కోవాలి. మేజర్ మినరల్స్ చాలా కీలకమైనవి. వీటి ధరలు పెరిగితే పేద, మధ్య తరగతిపై, పరిశ్రమలపై దీని ప్రభావం తీవ్రంగా ఉం టుంది. పేద, మధ్యతరగతి వారి ఇళ్ల నిర్మా ణం, ఇతర మౌలిక వసతుల కల్పన విష యంలో ఇబ్బందులు ఎదురవుతాయి. అందుకే సిమెంట్, స్టీల్, అల్యూమినియం ఉత్పత్తికి కీలకమైన మేజర్ మినరల్స్ ధరలు పెరగొద్దనే ఉద్దేశంతో ఈ చట్టంలో సవరణలు తీసుకొ చ్చాం. దేశీయంగా బొగ్గు ఉత్పత్తి పెంచి, దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు.

## 'సుప్రీం'లో 'ఓటుకు నోటు' మళ్లీ మొదటికి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు13:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓటు నోటు కేసు సుప్రీంకోర్టులో మళ్లీ మొదటికొచ్చింది. గతంలో ఈ కేసుపై విచారణ జరిపిన జడ్జీలు పదవీ విరమణ పొందటంతో కేసు మళ్లీ మొదటి నుంచి వినాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. గురువారం పార్ట్‌హెడ్ మ్యాటర్‌గా సీజేఐ ధర్మాసనం ముందు ఓటుకు నోటు పిటిషన్లు విచారణకు వచ్చాయి. అయితే కేసు విచారణ జరుపుతున్న న్యాయమూర్తులు పదవీ విరమణ పొందడంతో కేసు విచారణ మళ్లీ మొదలు పెట్టాల్సిందేనని సీజేఐ స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవహారానికి సంబంధించిన అంశాన్ని ఏసీబీతో విచారణ చేయించడంపై సుప్రీంకోర్టులో రేవంత్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య పిటిషన్లు దాఖలు చేశారు. ఇదే కేసులో బీఆర్ఎస్ నేతలు సైతం ఇంప్లీడ్ అయ్యారు. పార్ట్‌హెడ్ అని సీజేఐ ధర్మాసనం దృష్టికి బీఆర్ఎస్ నేతల తరఫు న్యాయవాది తీసుకొచ్చారు. కొత్త కేసుగానే విచారణ చేపడతామని సీజేఐ తేల్చి చెప్పారు. ఇందుకు తగిన తేదీ, సమయం కేటాయించనున్నట్లు సీజేఐ ప్రకటించారు. తదుపరి విచారణను వాయిదా వేశారు.

## రాయదుర్గం భూముల వేలం తక్షణమే ఆపాలని సిఎంకు హరీష్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు13:** హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని అత్యంత విలువైన రాయదుర్గంలో 10.63 ఎకరాల వారసత్వ భూమి వేలాన్ని తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి టి. హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం ఓ లేఖ రాశారు. ఆగస్టు 17, 21 తేదీల్లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) నిర్వహించ తలపెట్టిన వేలాన్ని తీవ్రంగా ఖండించారు. గతంలో ప్రభుత్వ భూములను పూర్వీకులు అందించిన జాతీయ సంపదగా అభివర్ణిస్తూ ఉద్వేగభరిత ప్రసంగాలు చేసిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాక అవే భూములను అమ్మకానికి పెట్టారంటూ హరీశ్ రావు వ్యాఖ్యానించారు. గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ పరిసరాలు, రాయదుర్గం వంటి ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను అమ్మేయడానికి కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

# నిషేధిత జాబితా(22ఏ)లోని భూములకు బైనంబర్లు

### ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సిఎం రేవంత్

### ఈ ఇళ్లకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు రద్దు చేయాలని మంత్రులకు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు13:** రాష్ట్రంలో నిషేధిత జాబితాలో (22ఏ) చేర్చిన భూముల విషయంలో హక్కుదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. కోర్టు కేసుల కారణంగా మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో చేర్చిన సందర్భాల్లో, వివాదంలో లేని భూములకు బైనంబర్లు కేటాయించి సమస్యను పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీలో కోర్ అర్బన్ (క్యూర్) ప్రాంత పరిధిలో నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్లు (టవర్స్) నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి ఆయన భూమిపూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 22ఏ భూముల సమస్యపై కీలక హామీ ఇచ్చారు. ఏదైనా కారణంగా మీ భూమి 22ఏ జాబితాలోకి చేరితే, కొనుగోలు చేసిన హక్కుదారుల స్థలాలు ఎక్కడికీ పోవు. నేను హామీ ఇస్తున్నా. కోర్టు కేసుల్లో ఉన్న కొంత భూమి కోసం మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో పెట్టారు. ఆ వివాదాస్పద భూమిని పక్కనపెట్టి, మిగతా వాటికి బైనంబర్లు ఇచ్చి రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పిస్తాం అని స్పష్టం చేశారు.

సమస్య ఉన్న ఒక సర్వే నంబర్‌లో 500 ఎకరాలు ఉంటే అన్నీ నిషేధిత జాబితాలో పెట్టారు. సబ్ నంబర్లు ఇచ్చి సమస్యకు పరిష్కరిస్తాను అని చెప్పారు. కూకట్‌పల్లిలో 11 ఎకరాల అత్యంత విలువైన స్థలంలో పేదల కోసం ఇందిరమ్మ టవర్స్ నిర్మించడం గొప్ప సంకల్పమని సీఎం అన్నారు. నగరంలో నిరుపేదలు ఎక్కడ నివసిస్తుంటే అక్కడే వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ ఇళ్ల నిర్మాణానికి అయ్యే వ్యయంలో లబ్ధిదారులు ఐదారు లక్షలు భరిస్తే, నిర్మాణ నాణ్యతను పర్యవేక్షించే హక్కు కూడా వారికి ఉంటుందన్నారు. పేదలపై భారం తగ్గించేందుకు ఈ ఇళ్లకు రిజిస్ట్రేషన్ ఛార్జీలను కూడా రద్దు చేయాలని వేదికపైనే మంత్రులకు సూచించారు. మొదటి విడతలో కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్, ఎల్బీనగర్ వంటి వలస కార్మికులు అధికంగా ఉండే ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్టు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, గత ప్రభుత్వంలోని ఏ పథకాన్నీ ఆపలేదని, అదనంగా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వంటి పథకాలతో పేదలకు అండగా నిలుస్తున్నామన్నారు.

రెండేళ్లలోనే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని గుర్తు చేశారు. కూకట్‌పల్లి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్లు, ఫ్లైఓవర్లు, చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచించారు. విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపించడానికి తాను రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని, ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు. పదేళ్ల బిఆర్ఎస్,రెండేళ్ల కాంగ్రెస్ పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి కోరారు. గతంలో ఉన్న పథకాలకు అదనంగా సంక్షేమాన్ని అందిస్తున్నామని చెప్పారు. పేదల రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని, ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలపై సిఎం విమర్శలు చేశారు. రాష్ట్రం ఎండిపోవాలని కుట్ర చేశారని ఆరోపించారు. చేతబడుల కోసం కొందరు కర్ణాటకు వెళ్లారు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు కెసిఆర్ పరిస్థితి ఉంది. అందుకు అల్లుదు క్షుద్ర పూజలు చేశారు.మీరు చేసిన చేతబడి మీపైనే తిరగబడి అష్టదిగ్బంధనం చేస్తుంది. ఫాంహౌస్ నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితి వస్తుంది. నా సంకల్పం రాష్ట్రం బాగుకోసం అందుకే వర్షాలు పడుతున్నాయి. పదేళ్ల అధికారంలో ఉన్నవారు చేతబడులు చేయిస్తారా? అని వ్యాఖ్యానించారు.

**వచ్చే ఏడాది ఇందిరమ్మ టవర్స్ నుంచే బోనాలు ఎత్తిస్తాం: మంత్రి పొంగులేటి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా నేడు శంకుస్థాపన చేసుకున్న ఇందిరమ్మ టవర్స్ నుంచి వచ్చే ఏడాది బోనాలు ఎత్తిస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.ఆనాటి ప్రభుత్వం కమిషన్లు రావన్న కారణంగా పేదలకు ఇళ్ళు కట్టలేదని, కమిషన్లు వచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి సారించిందని ఆరోపించారు. దీనికి భిన్నంగా ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఎకరా 200 కోట్ల రూపాయల వరకు ఉన్నప్పటికీ హైదరాబాద్ మహానగరంలో పెద్ద పెద్ద టవర్స్ పక్కనే పేదలకు కూడా ఇళ్ళ నిర్మించాలని నిర్ణయించి ఆచరణలోకి తెచ్చిందన్నారు.హస్తం పార్టీ రాష్ట్ర ప్రజలకు నేస్తమని మంత్రి గుర్తుచేస్తూ ఈ ప్రభుత్వం తల తాకట్టు పెట్టి అయినా పేదలకు ఇళ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియగా చేపడుతుందన్నారు. తొలివిడతగా లక్ష ఇళ్ల నిర్మాణానికి సంకల్పించామని దీనికి సంబంధించి ఇప్పటి వరకు 51 వేల దరఖాస్తులు వచ్చాయని, మరో రెండు రోజుల్లో దరఖాస్తులు స్వీకరణ గడువు ముగుస్తుందని అన్నారు. ఆ కార్యక్రమం తర్వాత అందరి సమక్షంలో ఎటువంటి లాలూచీలు లేకుండా పారదర్శకంగా మంత్రులతో సైతం ఎవరి సిఫార్సులు లేకుండా అందరి ముందు లక్కి డిప్ తీసి ఇళ్లను కేటాయిస్తామని చెప్పారు. లబ్ధిదారులకు ముందే ఇళ్ల వివరాలను అందిస్తాం కాబట్టి వారు దగ్గరుండి కాంట్రాక్టర్ తో నాణ్యంగా తమ ఇళ్ళను కట్టించుకోవచ్చునని సూచించారు .ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని గత ప్రభుత్వ పాలకులు జీర్ణించుకోలేక కక్షపూరితంగా గుడ్డ కాల్చి నెత్తిన వేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల ఇళ్ల గృహప్రవేశాలు పూర్తయ్యాయని గుర్తు చేస్తూ గత ప్రభుత్వం పదేళ్లలో నిర్మించిన ఇళ్ల కంటే మరో రెండున్నర ఇళ్లలో మూడింతలు ఎక్కువగా ఇళ్లు నిర్మిస్తామని ,అది చేయకపోతే తాను శాసనసభకు పోటీ చేయనని మరోసారి మంత్రి పొంగులేటి ప్రకటించారు. గతంలోనే ఈ ఛాలెంజ్ విసిరినప్పటికీ కిందర్ కింగ్ దీన్ని స్వీకరించలేదని, ఆయన నుంచి ఎటువంటి స్పందన లేదని అన్నారు. అంతేగాక సొల్లు పురాణం సొల్లు కథలు చెబుతూ పేదలను పేదల ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో కొన్ని భూములు నిషేధిత జాబితాలో ఉన్నట్లు శాసనసభ్యులు తమ దృష్టికి తీసుకువచ్చారని అవి ప్రభుత్వ భూములు కాకపోతే రెండు రోజుల్లోనే ఆ భూములపై నిషేధం తొలగిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.



80వ స్వాతంత్ర్య దినోత్సవ రిహార్సల్స్‌లో భాగంగా గురువారం అమృత్‌సర్‌లోని గురునానక్ స్టేడియంలో ఒక విద్యార్థి ప్రదర్శన ఇస్తున్న దృశ్యం

## మోడీ, అమిత్ షా మోకాలడ్డు!

>> మైనారిటీలకు 4శాతం రిజర్వేషన్ తొలగిస్తామని అమిత్ షా అన్నారని, తెలంగాణలో కాదు ముందు గుజరాత్‌లో తొలగించి చూపించాలని సవాల్ విసిరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ నేతృత్వంలోనే మైనారిటీలకు సంక్షేమం అందుతోందని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే సెక్యులర్ పార్టీ అని, హిందూ, ముస్లింలను రెండుకళ్లలా చూస్తోందని పేర్కొన్నారు.ప్రజాప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. చదువొక్కటే మన భవిష్యత్తును మార్చుతుంది. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు చదువుకోవాలి. ఆ తర్వాత నుంచి విద్యార్థులు స్కిల్స్ పై దృష్టి సారించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో స్కిల్స్ ఉంటే ఉద్యోగావకాశాలకు కొదవలేదు. స్కిల్స్ ఉన్నవారికి జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో ఎన్నో ఉద్యోగావకాశాలు ఉన్నాయి. స్కిల్స్‌లో యువతను సిద్ధం చేయాలన్న లక్ష్యంతోనే ఐటీఐలను ఏటీసీలుగా మార్చు చేశాం. పాలిటెక్నిక్ కాలేజీలను స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చాం. నైపుణ్యం ఉంటే భవిష్యత్తు మారుతుందన్నారు. సంక్షేమ కార్యక్రమాల్లో మైనారిటీలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వల్ల మైనారిటీలకే ఎక్కువగా ప్రయోజనం పొందుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వ హయాంలో గ్రూప్ 1 తో పాటు ఉద్యోగ నియామకాలేవీ జరగలేదు. గ్రూప్1 కు సంబంధించి ఒకసారి ప్రయత్నం జరిగినప్పటికీ పల్లీ బఠానీల్లా పరీక్షా పత్రాలను మార్కెట్ లో విక్రయించారని పేర్కొన్నారు. గ్రూప్ 1, 2 లాంటి పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయాలంటే పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో అర్హత కలిగిన వారు సభ్యులుగా ఉండాలి. అనామకులను సర్వీసు కమిషన్‌లో నియమించారు అని ఆరోపించారు. ఓ ఆర్ఎంపీ డాక్టర్‌ను టీజీపీఎస్సీ సభ్యుడిగా నియమించారని సీఎం ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌తో పాటు నిపుణులతో సమాలోచనలు జరిపి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పూర్తిగా ప్రక్షాళన చేశామని వివరించారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని బలోపేతం చేశామని, రిటైర్డ్ డీజీపీని టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా నియమించామని చెప్పుకొచ్చారు. ఎంతో పారదర్శకంగా గ్రూప్1 పరీక్షలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలను అడ్డుకోవాలని అనేక అడ్డంకులు సృష్టించారు. మీరంతా మా కుటుంబ సభ్యులుగా భావించి హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు ఉద్దండులైన న్యాయవాదులను నియమించి పోరాటం చేసి నియామకాలను పూర్తి చేశాం అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నిఖత్ జరీన్ గ్రూప్1 ఉద్యోగం ఇచ్చాం, రూ.3 కోట్లు నగదు బహుమతి అందించాం, అలాగే నిబంధనలు పక్కనపెట్టి క్రికెటర్ మహమ్మద్ సిరాజుద్దీన్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామని సీఎం రేవంత్ గుర్తు చేశారు. మైనారిటీ యువత చదువుతో పాటు నైపుణ్యం సంపాదించాలని కోరారు. జర్మనీ, జపాన్ లాంటి దేశాల్లో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంచేందుకు స్కిల్స్ యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ఎస్ఐఆర్ పేరుతో ఓట్లు తొలగించాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బెంగాల్‌లో గెలిచామని, ఇక తెలంగాణనే టార్గెట్ అని కొందరు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్కడ మమతా బెనర్జీ వదిలేశారేమో కానీ, ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తలు వదిలిపెట్టరని హెచ్చరించారు. గల్లీ గల్లీ తిరగండి, ఇంటింటికీ వెళ్లండి.. ప్రతీ ఒక్కరి ఓటును చెక్ చేయండి అంటూ కార్యకర్తలకు సీఎం పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ ఒక రేవంత్ రెడ్డిలాగా మారి ప్రజల ఓటు హక్కును కాపాడాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, టిజిఎంఆర్ఐఇఎస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఫహీముద్దీన్ ఖురేషితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

14-08-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
శ్రావణం మాసం, దక్షిణాయణం,
వర్ష ఋతువు, శుక్లపక్షం, ఆశ్లేషకార్తె
తి.విదియ సా.6.52
న.పూర్వఫల్గుణి రా.3.44
వ.మ.12.21-మ.1.53
దు.1. ఉ.8.23-ఉ.9.14
దు.2. మ.12.38-మ.1.29
రాహు ఉ.10.30-ఉ.12.00
శుభ ఉ.6.00-ఉ.7.00

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగంలో నూతన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి పై అధికారుల ప్రశంసలు పొందుతారు. వస్త్ర లాభం.

**వృషభం :** నూతన వ్యాపారాలు పరిశ్రమలను ప్రారంభిస్తారు. మిత్రులతో కలిసి విందు, వినోదాలో పాల్గొంటారు.

**మిథునం :** ప్రముఖ వ్యక్తి ద్వారా ఒక ముఖ్యమైన వ్యవహారాన్ని విజయవంతంగా పూర్తి చేస్తారు. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కర్కాటకం :** పనులు వాయిదాపడే సూచనలు ఉన్నాయి. మిత్రులు ఒత్తిడి వలన కొంత బాధ కలుగుతుంది.

**సింహం :** కుటుంబంలో శుభకార్యాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మిత్రుల కలయిక.

**కన్య :** ఓర్పుతో, ధైర్యముతో చేయవలసిన పనిని సఫలము చేయగలుగుతారు. సంఘంలో ప్రత్యేక గౌరవం పొందుతారు.

**తుల :** విధి నిర్వహణలో గాని, వ్యాపారములో గాని మార్పులు జరుగ వచ్చును. క్రయ విక్రయాలలో లాభాలు.

**వృశ్చికం :** రాజకీయాలు, సంఘములు, యూనియన్లు మొదలగు కార్యక్రమాలకు అనుకూల కాలము. క్రయ విక్రయాలలో లాభాలు.

**ధనుస్సు :** వైరి వర్గంలోని అనైక్యత మీకు లాభిస్తుంది. మొండి బాకీలు రాబట్టు కోవడానికి కొత్త విధానాలు అవలంభిస్తారు.

**మకరం :** ముఖ్యమైన విషయాలలో పెద్దల సలహాలు తీసుకుంటారు. కొన్ని అవకాశాలు అప్రయత్నంగా కలిసి వస్తాయి.

**కుంభం :** కార్యాలయాలలో సహోద్యోగుల సహాయ సహకారాలు అందిస్తారు. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**మీనం :** స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ఆరోగ్యం జాగ్రత్త.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## లక్ష కుట్టు మిషన్లు

>> సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో బిసి మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. బిసి మహిళలకు 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందించి, వారిని కేవలం ప్రభుత్వ పథకాల లబ్ధిదారులుగా కాకుండా స్వయం ఉపాధి పొందే మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1,19,000 ఆటోమేటిక్ కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో కుట్టు మిషన్ విలువ రూ.12,000 కాగా, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 100 శాతం సబ్సిడీపై అందజేస్తామని చెప్పారు. ఈనెల 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు అర్హులైన బిసి మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మంత్రి వెల్లడించారు. కుట్టు వృత్తిపై ఆసక్తి ఉన్న నిరుద్యోగ బిసి మహిళలకు ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కల్పించడమే ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. అత్యంత పేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, నిరాశ్రయులు, అనాథలు, వికలాంగులు, అలాగే కుట్టు వృత్తిలో అనుభవం ఉన్న మహిళలకు నిబంధనల మేరకు ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. కుట్టు మిషన్ల వినియోగంపై అవసరమైన శిక్షణను కూడా తప్పనిసరి చేస్తున్నట్లు తెలిపారు. కుట్టు మిషన్లు కోరుకునే మహిళల సంఖ్య ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అందుకని మొదటి దశలో 1.19 లక్షల మంది అర్హులకు ప్రయోజనం కల్పిస్తామని మంత్రి తెలిపారు. భవిష్యత్‌లో పథకాన్ని మరింత విస్తరించి ఎక్కువ మంది బిసి మహిళలకు ప్రయోజనం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, ఇతర స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. అదే విధంగా ఇంటింటా ఇందిరమ్మ కుట్టు మిషన్ల పథకం ద్వారా బిసి మహిళలకు ఇంటి నుంచే ఆదాయం పొందే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. బిసి సంక్షేమ శాఖ ద్వారా ఆత్మగౌరవ భవనాలకు నిధులు కేటాయిస్తూ, వాటి నిర్మాణాలను పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఇటీవల బలహీన వర్గాల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి బిసిల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని చెప్పారు. కులగణన అనంతరం బిసిల అభివృద్ధికి సంబంధించిన తదుపరి కార్యాచరణను ముందుకు తీసుకెళ్తామని మంత్రి పేర్కొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంకు punjab national bank
...the name you can BANK upon!
సాధారణ సేవల పరిపాలన విభాగం – జోనల్ ఆఫీస్
6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీ-కా-పూల్, హైదరాబాద్-500004.
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లలో ఆర్కిటెక్చరల్ సేవలు అందించు ఆర్కిటెక్ట్‌లు/సంస్థల ఎంప్యానెల్‌మెంట్ ప్రకటన
'ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో వివిధ విభాగాలలో ఆర్కిటెక్చరల్ సేవలను అందించే ఆర్కిటెక్ట్‌లు / సంస్థల ఎంప్యానెల్‌మెంట్ కోసం దరఖాస్తులను' పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆహ్వానిస్తోంది. దరఖాస్తుల డౌన్‌లోడ్ ప్రారంభం: తేదీ 14.08.2026 ఉదయం 10:00 గంటల నుండి. దరఖాస్తుల డౌన్‌లోడ్ మరియు సమర్పణకు చివరి తేదీ: 27.08.2026 సాయంత్రం 17:00 గంటల వరకు. ప్రీ-క్వాలిఫికేషన్ దరఖాస్తు పత్రాన్ని మా వెబ్‌సైట్ www.pnbindia.in/Tender.aspx నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. బ్యాంక్‌లో ప్రస్తుతం ఎంప్యానెల్ అయి ఉన్న ఆర్కిటెక్ట్‌లు / ఆర్కిటెక్చరల్ సేవల సంస్థలు కూడా ఈ ప్రస్తుత ఎంప్యానెల్‌మెంట్ ప్రక్రియలో తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.
పూర్తిగా భర్తీ చేసిన దరఖాస్తు ఫారమ్‌ను అవసరమైన అన్ని పత్రాలతో కలిపి పంజాబ్ నేషనల్ బ్యాంక్, GSAD, జోనల్ ఆఫీస్, 6-1-73, రెండవ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 500004 చిరునామాలో సమర్పించాలి. పైన పేర్కొన్న ప్రీ-క్వాలిఫికేషన్ పత్రానికి సంబంధించి ఏవైనా సవరణలు (Corrigendum) లేదా స్పష్టీకరణలు ఉంటే కేవలం పైన తెలిపిన వెబ్‌సైట్‌లో మాత్రమే విడుదల చేయబడతాయి. కావున వెబ్‌సైట్‌ను క్రమం తప్పకుండా చూడగలరు.
చీఫ్ మేనేజర్

AU SMALL FINANCE BANK
నమోదిత కార్యాలయం: 19-A ధులేశ్వర్ గార్డెన్, జైపూర్, రాజస్థాన్, ఇండియా, 302001.
www.au.bank.in
బంగారంపై రుణం-"ఏది ఎక్కడ ఎలా ఉన్నదీ అక్కడ అలా" ప్రాతిపదికపై వేలం ప్రకటన
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") నుండి బంగారంపై రుణ సౌకర్యాలు పొందిన క్రింద పేర్కొన బడిన రుణగ్రహీత/లు వారి రుణ బకాయి మొత్తాలను చెల్లించవలసినదిగా నోటీసులు జారీ చేయడమైనది. రుణ గ్రహీత/లు అతని/వారి బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున అందులో నిర్దేశించబడిన పద్ధతి ప్రకారం క్రింద పేర్కొనబడిన శాఖలలో 14 సెప్టెంబర్ 2026న ఉ.11.00-మ.3.00 (సమయం) మధ్య తాకట్టు పెట్టిన బంగారు ఐటమ్‌లు/వస్తువుల యొక్క వేలం మేము ఐదవంతప్పు పర్యగా నిర్వహించటానికి వస్తోంది. దివంగతులైన రుణగ్రహీతల విషయమై వారి చట్టబద్ధమైన వారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి. పై వేలం నిర్వహించడం ఒకవేళ విఫలమైతే బ్యాంక్ ముందస్తుగా తెలియపరచవలసిన అవసరం లేకుండానే మరొక వేలం నిర్వహించటానికి దానికి హక్కు రిజర్వ్ అయిఉన్నదని దయచేసి గమనించవలసినదిగా ఇందుమూలముగా తెలియజేస్తున్నాము.
భౌతిక వేలం శాఖ వివరాలు
కామారెడ్డి -L9001090157337470 L25660001891690 L26660000875176
L25660001946478 L26660000805660 L26660000905362 L25660001977999
L26660000661809 పరకాల-L25660001849471 L25660001863544 L26660000352661
L25660001353204 L25660002033489 L25660001823040 L25660001987020
L25660001831015 L26660000832268 L25660001860999 L25660002068293
L25660002069191 L25660002020164 L25660001805885 L25660002011031 ।
కొత్తగూడెం -L25660001885372 L25660001858214 L25660001816484 L25660001805105
L25660001884304 షాద్‌నగర్ L25660002266120 L25660002007399
L25660002265772 L25660002265842 హుస్నాబాద్ L25660001978837
L25660001330057 L25660001993188 L25660001981721 L25660002042972
L25660001868125 L26660000806308 L26660000823126 । నర్సంపేట -
L25660002062114 L25660001989806 L25660001934871 L25660001830496
L9001090157200216 L25660001976451 L25660002032291 L25660001927905
L25660002010013 L25660001820575 బోధన్ -L25660001805715 L26660000879339
L26660000805740 L25660000718065 । జగిత్యాల -L26660000838917
L25660002025915 L25660001808229 L25660001984175 L25660001860029 ।
మహబూబాబాద్ L25660000658267 L25660002274145 L25660002234561
L25660001908641 L25660002087976 L26660000786034 L25660000734465
L25660001816524 L26660000847260 । అచ్చంపేట -L25660002015804
L25660001958705 । బొధ్రూర్ L26660000785886 L25660001870170
L25660002000972 L25660001970552 L25660001946968 L25660001939272
L25660001996093 L25660001937755 L25660001832483 । హుజూరాబాద్ కరీంనగర్ -
L25660001833511 L26660000854436 L25660002023248 L25660001845208
L25660001921985 L25660001857875 L25660002015124 L25660002020694
L25660000825874 । హన్మకొండ వరంగల్ - L26660000792982 L25660001936607
L26660000885917 L25660001967928 L25660002217464 L25660002042172
L25660001876999 L25660001867206 L25660001889235 L25660001868985
L25660001995155 L25660002027451 L25660001867416 L25660001968246 ।
షాద్‌పూర్ -L25660001896651 L25660001889065 L25660001896761 । వేములవాడ -
L25660001902912 L25660000597761 L25660001932605 L25660001868465
L25660001901854 L25660002008987 L25660001931156 L25660002014915
L25660001860479 L25660001977699 L25660002011831 L25660002038430
L25660000664465 L25660001880471 L25660001968196 । కోదాడ -
L25660001844940 L25660001817352 । వికారాబాద్ -L25660001848053
L25660001926256 L25660001993478 L25660001995755 L25660002011591 ।
సిద్ధిపేట -L25660002009595 L25660002005573 L25660002032361
L25660002013827 । సంగారెడ్డి L25660002034517 L25660002031513
L25660001918352 L25660002038550 L25660002043450 । నల్గొండ -
L26660000425215 L25660002002378 L25660002009965 L25660002029797 ।
జోగిపేట -L25660002010523 L25660002042212 L25660001884744
L25660001884054 L25660001905666 L25660002018288 L25660001991072
L25660002032701 । సూర్యాపేట -L25660001914749 L25660001995975
L26660000882603 L25660001897309 L25660002041714 L25660001974095
L25660001812311 । కోరుట్ల -L25660001880621 L25660000598499
L25660001981851 L25660001824048 L26660000387965 । కరీంనగర్
L26660000843907 L25660001946558 L25660001967898 L25660002042292
L25660002020884 । వెస్ట్ మారేడ్‌పల్లి -L9001090156973659 । నాగర్ కర్నూల్
L25660001931576 L26660000844286 L25660000729555 L25660001897039।
వనస్థలిపురం-L25660001966220 L26660000351733 గద్వాల్ L25660002007909 । కొడంగల్
-L25660001998649 L25660001824418 L25660001904458 । చిట్యాల -
L25660001889375 L25660002042772 L25660001906935 L25660002009815
L25660001934241 । మంథని -L25660002006151 L25660001944682
L25660001963985 । భూపాలపల్లి -L25660001883635 L25660002056175
L25660000616277 L25660001900275 L25660001856177 । పెద్దపల్లి -
L26660000716417 L25660001848313 । మహబూబ్‌నగర్ -L25660001955391
L26660000866144 L26660000805440 L25660002035785 । మిర్యాలగూడ
L25660002036204 L26660000862221 L26660000916131 L25660002036404 ।
సత్తుపల్లి -L26660000774526 । ఖమ్మం -L25660002036744 L25660001813259
L25660001988098 L25660001999387 L25660002040665 L25660002085840
L25660001981761 L25660001811793 L25660001998059 । జనగాం -
L25660001997971 L26660000790556 L25660001966120 L25660001855689
L25660001871108 । మెదక్ - L25660001991592 L25660001876329
L25660001956469 L25660002031193 L26660000830122 । నారాయణపేట -
L25660002012569 L25660001947776 L25660000705250 L25660001849521
L25660001811303 । రోడ్ నం. 1 బంజారాహిల్స్ హైదరాబాద్ -L25660001853543 । చౌటుప్పల్
-L25660002025765 L26660000868910 L25660001951398 L25660001908291 ।
నారాయణఖేడ్ -L25660002056305 L25660002016272 । వనపర్తి -L25660000713685
L25660002157255 L25660001869493 L25660002151736 L25660002047523 ధర్మారం
L25660002020394 L25660002022610 । అర్మూర్-L25660001848843 । ములుగు
L25660002042162 L25660001999837 L25660001922124 । యాదాద్రి భువనగిరి
L25660001836965 । మణుగూరు -L25660001837504 L25660002026693 । కొండ మల్లేపల్లి
-L25660001921125 । గజ్వేల్ -L25660001981831 । జమ్మికుంట L26660000841111 ।
రామాయంపేట -L25660001810025 నక్కలగుట్ట వరంగల్ L26660000876925
గమనిక: 1. ఒకవేళ భౌతికంగా వేలం విఫలమైతే వెబ్‌లింక్ - https://gold.samil.in ఉపయోగించటం ద్వారా ఇ-వేలం నిర్వహించవచ్చును.
2. ఒకవేళ ప్రతిపాదించబడిన వేలం విఫలమైతే తర్వాతి వేలం కొరకు ఈ నోటీసును ముందస్తు-ప్రకటనగా దయచేసి పరిగణించవలెను.
3. వేలం యొక్క ప్రారంభానికి ముందు అందుబాటులో ఏర్పాటు చేసిన బిడ్ ఫారమ్‌లోని రూఢీ అయిన నియమాలు మరియు నిబంధనలకు లోబడి వేలం ఉంటుంది.
సం/- మేనేజర్, AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# గోల్కొండకోటలో పంద్రాగస్టు వేడుకల ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

### ప్రోటోకాల్‌ను తప్పక పాటించాలి
### అధికారులు సమన్వయంతో పనిచేయాలి
### శాఖలవారీగా అధికారులకు దిశానిర్దేశం చేసిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు13:** పంద్రాగస్టు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను రవాణా, ఆర్ అండ్ బి శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ఆదేశించారు. శనివారం గోల్కొండ కోటలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగే ప్రాంతాన్ని గురువారం సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఆయన పరిశీలించి, ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో కార్యక్రమానికి ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా వాటర్‌ప్రూఫ్ షామియానాలు, వాటర్ ప్రూఫ్ జనరేటర్, నిరంతర విద్యుత్ సరఫరా, డ్రైనేజీ, బారికేడింగ్, గ్యాలరీలు, వచ్చే అతిథులు, విద్యార్థులు, ప్రజల సీటింగ్ సామర్థ్యం, సౌండ్ సిస్టమ్ తదితర ఏర్పాట్లను ఉన్నతస్థాయి అధికారులతో కలిసి ఆయన సమీక్షించారు. కార్యక్రమ నిర్వహణలో ఎక్కడా ప్రోటోకాల్‌కు ఇబ్బంది కలగకుండా అధికారులు నిబద్ధతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. అదేవిధంగా స్టేజ్ ఏర్పాటుతో పాటు సుందరీకరణ పనులను వేగవంతంగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతి వాహనంలో వచ్చే పిల్లలకు ఒక లైజనింగ్ అధికారి తప్పనిసరిగా ఉండేలా చూడాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పంద్రాగస్టు రోజున గౌరవ ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమానికి హాజరుకానున్న నేపథ్యంలో ఏర్పాట్లు ఘనంగా ఉండాలని, ఎక్కడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను పక్కాగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రికి సమర్పించే పోలీసుల గౌరవ వందనం, పోలీస్ కవాతును ఆయన ఉన్నతాధికారులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, సమాచార శాఖ కమిషనర్ జి. ముకుంద రెడ్డి, అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్ జైన్, స్వాతి లక్రా, సీపీ సజ్జనార్, అడిషనల్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, ఇంటెలిజెన్స్ ఓఎస్డీ కమలాసన్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ జితేందర్ రెడ్డి, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, చీఫ్ ఇంజినీర్ రాధా కిషన్, రీజినల్ ఆర్గనైజేషన్ ఇంజనీర్ జయ రామమూర్తి, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, ఆర్ అండ్ బి, విద్యుత్, వైద్య, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సైంటిస్ట్ ఇన్ రెసిడెన్స్‌ను స్వీకరిస్తున్న డాక్టర్ తిరుమల్ ఎర్రగుంట

## నిమ్స్ న్యూరోసర్జన్‌కు అంతర్జాతీయ గౌరవం

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), ఆగస్టు 13, ప్రభాతవార్త:** నిమ్స్‌లో న్యూరోసర్జరీ అదనపు ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ తిరుమల్ ఎర్రగుంటకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ ఫ్లోరిడా ఇండియా సెంటర్‌లో ఆయనను సైంటిస్ట్ ఇన్ రెసిడెన్స్‌గా ఎంపిక చేశారు. ఈ గౌరవాన్ని అందుకున్న తొలి భారతీయుడిగా డాక్టర్ తిరుమల్ గుర్తింపు పొందారు. ఆగస్టు 9 నుంచి 16 వరకు జరుగుతున్న వారం రోజుల విద్యా కార్యక్రమంలో భాగంగా ఆయన యూసీఎఫ్ అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, ఉన్నత పాలక వర్గాలు, వైద్యులు, సెంట్రల్ ఫ్లోరిడా కమ్యూనిటీ సభ్యులతో సమావేశమవుతున్నారు. ఆధునిక న్యూరోసర్జరీ, వైద్య విద్య, వైద్య సాంకేతికత, ఆరోగ్య రంగంలో కృత్రిమ మేధ వినియోగం తదితర అంశాలపై ఆయన ప్రసంగించడంతోపాటు యూసీఎఫ్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్‌లో ఆయన ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు. భారత్, అమెరికా వైద్య సంస్థల మధ్య విద్యా, పరిశోధనా సహకారాన్ని మరింత విస్తరించే అంశాలపై ఆయన చర్చలు జరిపారు. ఇదిలా ఉండగా, ఆగస్టు 15న ఓర్లాండోలోని యూసీఎఫ్ ఇండియా సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించే భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు డాక్టర్ తిరుమల్ ఎర్రగుంట ప్రత్యేక అతిథిగా, వక్తగా హాజరుకానున్నారు. డాక్టర్ తిరుమల్‌కు బైపోర్టల్ ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీ, స్కల్‌బేస్ సర్జరీ, వాస్క్యులర్ న్యూరోసర్జరీ, న్యూరోఆంకాలజీ, న్యూరోట్రామా తదితర విభాగాల్లో ప్రత్యేక నైపుణ్యం ఉంది. వైద్య సేవలతో పాటు పరిశోధన, వైద్య విద్యార్థులు, రెసిడెంట్ వైద్యుల శిక్షణలోనూ ఆయన చురుకుగా పాల్గొంటారు. నిమ్స్ వైద్య నిపుణుడికి లభించిన ఈ అంతర్జాతీయ గుర్తింపు నిమ్స్‌తోపాటు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని వైద్య వర్గాలు అభినందించాయి.

## 'సర్' పేరుతో సైబర్ మోసాలు

### నగదు చెల్లించాలంటూ వస్తే నమ్మొద్దు
### ఓటర్లకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు13:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) డైరెక్టర్ శిఖా గోయల్ గురువారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. ఎన్నికల సంఘం అధికారుల పేరుతో సైబర్ నేరగాళ్లు ఓటర్లను లక్ష్యంగా చేసుకుని బ్యాంకింగ్ సమాచారాన్ని దొంగిలించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఓటరు వివరాలు తప్పుగా ఉన్నాయని, ఎస్ఐఆర్ ఫారం తిరస్కరణకు గురైందని పేర్కొంటూ వాట్సాప్ లేదా ఇతర డిజిటల్ వేదికల ద్వారా సందేశాలు పంపుతున్నారని వెల్లడించారు. వివరాలను సరిచేయడం, అప్‌డేట్ చేయడం లేదా ధ్రువీకరించడం పేరుతో అనుమానాస్పద లింకులను పంపుతున్నారని చెప్పారు. ఎన్నికల సంఘం అధికారుల పేరుతో సైబర్ నేరగాళ్లు ఓటరు వివరాలను అప్‌డేట్ లేదా వెరిఫై చేయడానికి ఐదు రూపాయలు వంటి స్వల్ప మొత్తం చెల్లించాలని కోరుతున్నారన్నారు. పంపిన లింక్‌పై క్లిక్ చేసిన వెంటనే లేదా అడిగిన వివరాలను నమోదు చేసిన తర్వాత బ్యాంక్ లాగిన్ వివరాలు, కార్డు వివరాలు, పిన్ నంబర్లను సేకరించేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. అధికారిక సర్ ప్రక్రియ పూర్తిగా ఉచితం అని ఆమె స్పష్టం చేశారు. డబ్బులు చెల్లించాలంటూ వచ్చే సందేశాలు, ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని సూచించారు.




## దేశంలోనే తొలి ప్రైవేట్ బ్రాండ్ రైలు 'స్ప్రైట్ తేజస్'

**లక్నో, ఆగస్టు 13:** దేశంలోనే తొలి ప్రైవేట్‌రైలు పేరు తేజస్. ఈ రైలును ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ప్రారంభించింది. ఇది లక్నో- ఢిల్లీ మధ్య నడుస్తుంది. ఇప్పుడు ఈ రైలును స్ప్రైట్ తేజస్ ఎక్స్‌ప్రెస్ అని పిలువనున్నారు. ఈ ప్రకటన హక్కులను ఆరునెలల కాలానికి ఐఆర్‌సీటీసీ కల్పించింది. దీంతో ఈ రైలును స్ప్రైట్ తేజస్ ఎక్స్‌ప్రెస్ పిలవాలని నార్త్ ఈస్టర్న్ రైల్వే సూచించింది. దేశంలో ఒక రైలుకు బ్రాండ్ పేరు పెట్టడం ఇదే మొదటిసారి. సూపర్‌ఫాస్ట్ రైలు అయిన దీనిలో ఏసీతో పాటు అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయి. దీనిలో ఆహార, పానీయాలు, ఇన్ఫోటైన్‌మెంట్ సేవలు కల్పిస్తారు. అదేవిధంగా గ్రూప్ బుకింగ్ చేసు కోవచ్చు. సమావేశాలు, వివాహాలు, ఏదైనా ఈవెంట్ కోసం 78 సీట్ల ఏసీ చైర్ కార్‌ను వినియోగించుకో వచ్చు. ఈ ప్రైవేట్ రైలు ట్రాకులు, మౌలిక సదుపాయాలు వినియోగించుకుంటున్నందుకు అయ్యే ఖర్చును ఐఆర్‌సీటీసీ భారతీయ రైల్వేకు చెల్లిస్తుంది. దేశంలోనే మొట్టమొదటి ప్రైవేట్ రైలు అయిన తేజస్‌ను ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఐదేళ్లక్రితం డిసెంబర్ 3న ప్రారంభించారు.

## సాంకేతికతతో విద్యుత్ పంపిణీ పటిష్టం

### ఉత్తర తెలంగాణ విద్యుత్ సంస్థ సిఎండి వరుణ్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 13,ప్రభాతవార్త:** వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో విద్యుత్ పంపిణీ వ్యవస్థ మరింత పటిష్టపరుస్తున్నట్లు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి కె వరుణ్‌రెడ్డి తెలిపారు. గురువారం విద్యుత్ భవన్ ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ సర్వీసుల మంజూరు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. పనులు సకాలంలో పూర్తయ్యేలా అవసరమైన మెటీరియల్ సరిపడా అందుబాటులో ఉందని, ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని తెలిపారు.

# అల్పపీడనంతో రాష్ట్రంలో భారీ వర్షాలకు ఛాన్స్

### 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు

**హైదరాబాద్, ఆగస్టు 13,ప్రభాతవార్త:** అల్పపీడనం కారణంగా వచ్చే వారం తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఇది వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. గాలులు ఉధృతంగా వీచే అవకాశం ఉందని, తరచుగా పిడుగులు పడే అవకాశాలు కూడా ఉన్నాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. అల్పపీడనం, రుతుపవన ద్రోణి ప్రభావం కారణంగా తెలంగాణలో రాబోయే 7 రోజుల పాటు భారీ వర్షాలు కురవనున్నాయి. రాబోయే మూడు రోజుల పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనాలు తెలిపాయి. అదనంగా, ఉత్తర తెలంగాణలోని ఆసిఫాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, పెద్దపల్లి, ములుగు జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉంది. కాగా పశ్చిమ బెంగాల్ తీరప్రాంతం, బంగ్లాదేశ్‌ని ఆనుకోని ఉన్న ప్రాంతాలు, వాయువ్య బంగాళాఖాతంపై ఏర్పడిన నిన్నటి సుస్పష్టమైన అల్పపీడన ప్రాంతం వాయువ్య దిశగా కదిలి, గురువారం ఉదయం 8.30 గంటలకు (భారత కాలమానము ప్రకారము) వాయుగుండంగా కేంద్రీకృతమై, పశ్చిమ బెంగాల్ తీరప్రాంతంపై 22.3 ఉత్తర అక్షాంశం, 88.6 తూర్పు రేఖాంశం వద్ద కేంద్రీకృతమై ఉంది. ఇది కానింగ్ (పశ్చిమ బెంగాల్)కు వాయువ్యంగా, కోల్‌కతా (పశ్చిమ బెంగాల్)కు ఆగ్నేయంగా సుమారు 40 కిలోమీటర్లు, మేదినీపూర్ (పశ్చిమ బెంగాల్)కు తూర్పున 130 కిలోమీటర్లు, బాలిసడ (ఒడిశా)కు తూర్పుఈశాన్యంగా 190 కిలోమీటర్లు, జంషెడ్‌పూర్ (జార్ఖండ్)కు తూర్పుఆగ్నేయంగా 260 కి.మీ. దూరంలో ఉంది. ఇది రాబోయే 24 గంటల్లో గంగా పరివాహక పశ్చిమ బెంగాల్- జార్ఖండ్ మీదుగా దాదాపు వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉంది. అలాగే సగటు సముద్ర మట్టం వద్ద ఉన్న రుతుపవన ద్రోణి ఇప్పుడు ఫిరోజ్‌పూర్, ముజఫర్ నగర్, బారాబంకి, డేహ్రి, తీరప్రాంత పశ్చిమ బెంగాల్ తీరప్రాంతం, బంగ్లాదేశ్‌ని ఆనుకొని ఉన్న ప్రాంతాలు వాయువ్య బంగాళాఖాతంపై ఉన్న వాయుగుండం కేంద్రం గుండా ప్రయాణిస్తూ, సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ. ఎత్తు వరకు విస్తరించి ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

# శ్రీచైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో వ్యక్తిత్వ నిర్మాణ కార్యక్రమ ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** విద్యార్థులకు విద్యాభ్యాసంతోపాటు మంచి వ్యక్తిత్వాన్ని, నైతిక విలువలను, క్రమశిక్షణను, దేశభక్తిని పెంపొందించేందుకు శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్‌పర్సన్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీ బాయి గురువారం కానూరు ఐ.పి.యల్ క్యాంపస్‌లో వ్యక్తిత్వ నిర్మాణ కార్యక్రమం, పుస్తకావిష్కరణ వేడుక ఘనంగా ప్రారంభించబడింది. ఈ సందర్భంగా విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడే ప్రత్యేక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఝాన్సీ మాట్లాడుతూ.. విద్యార్థులలో చిన్నప్పటి నుండి చదువుతో పాటు సంస్కారం పెంపొందిస్తూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలు, గురువులు, పెద్దలు, తల్లిదండ్రులతో పాటు సమాజం పట్ల గౌరవ మర్యాదలు పెంపొంది న్యాయం, ధర్మం మొదలైన విషయాలు తెలుసుకొని నడుచుకొనే విధంగా ఈ వ్యక్తిత్వ నిర్మాణ కార్యక్రమాన్ని విద్యా కరిక్యులమ్‌లో భాగంగా చేరుస్తున్నట్లు తెలిపారు.



దేశంలో ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా ఇలాంటి కార్యక్రమం రూపొందించడం శ్రీచైతన్యకే సాధ్యమైనదన్నారు. ఇప్పటి వరకూ ర్యాంకులతో, మార్కులతో తనదైన శైలితో విజయాల దుందుభి మ్రోగించిన శ్రీచైతన్య వాటితోపాటు ఇప్పటి నుండి విద్యార్థుల వ్యక్తిత్వ నిర్మాణానికి, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. పాఠ్యబోధనకు అనుబంధంగా విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దేందుకు శ్రీచైతన్య విద్యాసంస్థ నిరంతరం కృషిచేస్తుందన్నారు. విద్యార్థులకు ప్రేరణ ఇచ్చే అంశాలతో రూపొందించిన ఈ పుస్తకములో పొందుపరిచిన విషయాలు విద్యార్థులలో సానుకూల ఆలోచనా విధానము, లక్ష్యసాధనపట్ల పట్టుదల, ఆత్మవిశ్వాసము పెంపొందేందుకు దోహద పడతాయన్నారు. కార్యక్రమంలో ఇ.జి.యమ్ మురళీకృష్ణ, ఆలిండియా అకడమిక్ కోఆర్డినేసర్ బి.వి. సతీష్, రీజనల్ ఇన్‌ఛార్జెస్, ప్రిన్సిపాల్స్, డీన్స్, సెంట్రల్ ఆఫీస్ టీమ్, ఉపాధ్యాయ, విద్యార్థిని, విద్యార్థుల బృందం పాల్గొన్నారు.

# సర్కార్ ధ్రువీకరించిన వరిని రిజిస్ట్రీ చేసుకోవాలి

### నకిలీ డిఎపి ఘటనలో 8 మందిపై కేసులు, ఆరుగురు అరెస్ట్
### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ధృవీకరించిన 9 వరి రకాలను సాగు చేస్తున్న రైతులు ఎఈఓల దగ్గర రిజిస్ట్రీ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఎకో పాండ్లు, వెదురు సాగు చేపట్టేలా ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. హైదరాబాద్‌తో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై యంత్రాల పంపిణీలో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. రైతులకు సేవలందించేందుకు అవసరమైన మేరకు ఉద్యోగులను భర్తీ చేసుకోవాలని, అవసరమైతే ఇతర శాఖల నుంచి సిబ్బందిని సర్దుబాటు చేసుకోవాలని సూచించారు. కేంద్రం నుంచి వచ్చే ప్రతి పైసాను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. మంజూరైన 65 వేల టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణాలను వరి అధికంగా పండించే జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టాలని వెల్లడించారు. విధులకు ఆలస్యంగా వచ్చే ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే శాఖలో వివిధ శాఖలు, కార్పొరేషన్లు, సొసైటీలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చే అవకాశాలను పరిశీలించాలన్నారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ఖర్చు ఎంతైనా నాణ్యమైన విత్తనాలను సమకూర్చి అధిక దిగుబడినిచ్చే నాణ్యమైన మొక్కలను రైతులకు అందించాలని సూచించారు. సంవత్సరానికి 2 లక్షల ఎకరాలు లక్ష్యం పెట్టుకొని అందుకు అనుగుణంగా పనిచేయాలన్నారు. డ్రిప్ కంపెనీలతో మాట్లాడి ఆయిల్‌పామ్ కంపెనీలే రైతులకు నేరుగా డ్రిప్ వ్యవస్థలను ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. ఆయిల్‌పామ్ మిల్లుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి ట్రయల్ రన్స్ ప్రారంభించాలని చెప్పారు. పాఠశాలలకు అవసరమైన కూరగాయలను ఆయా ప్రాంతాల్లోని రైతుల నుంచే కొనుగోలు చేసేలా, అలాగే వంట నూనెగా విజయ ఆయిల్‌ను వినియోగించేలా చూడాలన్నారు. నకిలీ డీఏపీ ఘటనలో 8 మందిపై కేసులు నమోదు చేసి, 6 మందిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. నష్టపోయిన రైతులకు సంబంధిత వ్యక్తుల నుంచే పరిహారం ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని మార్కెట్ యార్డులు, మిర్చి కోల్డ్ స్టోరేజీలను తనిఖీ చేయించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, డైరెక్టర్ బి గోపి పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంతో పెరుగుతున్న విద్యుత్ వినియోగం

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** ఎల్‌నినో ప్రభావం కారణంగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుదల చోటుచేసుకుంది. సాధారణ వర్షపాతం లోపించడం, ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవడం, విద్యుత్ ఆధారితసాగు వైపు మళ్లడం వంటి సవాళ్లు ఎదురైనా ముందస్తు కార్యాచరణతో వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నట్లు గురువారం ఎస్పీడీసీఎల్ తెలిపింది. వర్షాభావ పరిస్థితుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు భూగర్భ జలాలపై ఆధారపడి మోటార్ల వినియోగాన్ని పెంచడంతో బోర్లకు విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందని పేర్కొంది. మరోవైపు పట్టణ ప్రాంతాల్లో వినియోగం అధికమవడం, పారిశ్రామిక, ఐటీ రంగాల విస్తరణతో విద్యుత్ అవసరాలు మరింత పెరిగాయని పేర్కొంది. సంస్థ పరిధిలో ఈ నెల 12న 10839 మెగావాట్ల గరిష్ఠ విద్యుత్ డిమాండ్ నమోదుకాగా, గతేడాది ఇదే రోజున నమోదైన 7,216 మెగా వాట్లతో పోలిస్తే 3623 మెగావాట్ల అధిక డిమాండ్ నమోదైంది. అలాగే విద్యుత్ వినియోగం 207.30 మిలియన్ యూనిట్లకు చేరగా, గత ఏడాది 147.12 మిలియన్ యూనిట్లతో పోలిస్తే 60.18 మిలియన్ యూనిట్ల అదనపు వినియోగం నమోదైంది. హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఈ నెల 12న 3920 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ నమోదు కాగా, గత ఏడాది ఇదే రోజున నమోదైన 3310 మెగావాట్లతో పోలిస్తే 610 మెగావాట్ల పెరుగుదల నమోదైంది.

# బరితెగించిన గంజాయి ముఠా

### సోదాలకు వెళ్లిన ఈగల్ అధికారులపై కత్తితో దాడి
### కుక్కలు వదిలి భయభ్రాంతులు
### స్మగ్లర్లను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్, ఆగస్టు 13,ప్రభాతవార్త:** హైదరాబాద్ బాలానగర్ లో గంజాయి స్మగ్లర్లు బరితెగించారు. సోదాలకు వెళ్ళిన ఈగల్ అధికారుల పై గంజాయి స్మగ్లర్ లు కత్తితో దాడి చేయడంతో పాటు కుక్కలను వదిలి భయభ్రాంతులకు గురి చేసేందుకు ప్రయత్నించారు. అయినా ఈగల్ అధికారులు బాలానగర్ లోని గంజాయి స్మగ్లర్లు బొల్ల కిరణ్ కుమార్, బొల్ల దుర్గాప్రసాద్, బొల్ల కమలాకర్ లను అదుపులోకి తీసుకున్నారు. ఈ స్మగ్లర్ లు ఒడిసా నుంచి గంజాయి ని తీసుకువచ్చి వాటిని చిన్న చిన్న పాకెట్లలోకి మార్చి వాటిని డెడ్ డ్రాప్ పద్ధతిలో వినియోగదారులకు సరఫరా చేస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న ఈగల్ అధికారులు బుధవారం రాత్రి బాలానగర్ లో సోదాలకు వెళ్ళినప్పుడు స్మగ్లర్లు నానా హంగామా సృష్టించి ఈగల్ అధికారుల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఓ దశలో స్మగ్లర్ లో ఒకరు ఏకంగా నాలుగు అంతస్తుల భవనం పై ఎక్కి తనను పట్టుకుంటే దూకేస్తానని బెదిరించాడు. ఈగల్ అధికారులు చాకచక్యంగా సోదాలను నిర్వహించి దాదాపు 14 కేజీలకు పైగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ స్మగ్లర్లు 2025 నుంచి దాదాపు 1400 వందల ఆన్ లైన్ లావాదేవిలను నిర్వహించి 20 లక్షలకు పైగా నగదును వినియోగదారుల నుంచి తీసుకున్న వివరాలను ఈగల్ అధికారులు సేకరించారు. ఈ స్మగ్లర్ ముఠాలో మొత్తం 31 మంది సరఫరాదారులు, 240 మంది వినియోగదారులు ఉన్నట్లు ఈగల్ అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ప్రధాన స్మగ్లర్ ల ముఠాతో పాటు కొంత మంది వినియోగదారులను అరెస్టు చేశారు. గంజాయి ముఠా దాడిపై స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుతోపాటు స్మగ్లర్‌ల దందాపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నామని ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్య తెలిపారు.



పంజాబ్ నేషనల్ బ్యాంకు ...విశ్వాసానికి మరో పేరు! | punjab national bank ...the name you can BANK upon!
సాధారణ సేవల పరిపాలన విభాగం – జోనల్ ఆఫీస్
6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీ-కా-పూల్, హైదరాబాద్-500004.
**ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లలో ఆర్కిటెక్చరల్ సేవలు అందించు ఆర్కిటెక్ట్‌లు / సంస్థల ఎంప్యానెల్‌మెంట్ ప్రకటన**
'ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో వివిధ విభాగాలలో ఆర్కిటెక్చరల్ సేవలను అందించే ఆర్కిటెక్ట్‌లు / సంస్థల ఎంప్యానెల్‌మెంట్ కోసం దరఖాస్తులను' పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆహ్వానిస్తోంది. దరఖాస్తుల డౌన్‌లోడ్ ప్రారంభం: తేదీ 14.08.2026 ఉదయం 10:00 గంటల నుండి. దరఖాస్తుల డౌన్‌లోడ్ మరియు సమర్పణకు చివరి తేదీ: 27.08.2026 సాయంత్రం 17:00 గంటల వరకు. ప్రీ-క్వాలిఫికేషన్ దరఖాస్తు పత్రాన్ని మా వెబ్‌సైట్ www.pnbindia.in/Tender.aspx నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. బ్యాంక్‌లో ప్రస్తుతం ఎంప్యానెల్ అయి ఉన్న ఆర్కిటెక్ట్‌లు / ఆర్కిటెక్చరల్ సేవల సంస్థలు కూడా ఈ ప్రస్తుత ఎంప్యానెల్‌మెంట్ ప్రక్రియలో తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.
పూర్తిగా భర్తీ చేసిన దరఖాస్తు ఫారమ్‌ను అవసరమైన అన్ని పత్రాలతో కలిపి పంజాబ్ నేషనల్ బ్యాంక్, GSAD, జోనల్ ఆఫీస్, 6-1-73, రెండవ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 500004 చిరునామాలో సమర్పించాలి. పైన పేర్కొన్న ప్రీ-క్వాలిఫికేషన్ పత్రానికి సంబంధించి ఏవైనా సవరణలు (Corrigendum) లేదా స్పష్టీకరణలు ఉంటే కేవలం పైన తెలిపిన వెబ్‌సైట్‌లో మాత్రమే విడుదల చేయబడతాయి. కావున వెబ్‌సైట్‌ను క్రమం తప్పకుండా చూడగలరు.
చీఫ్ మేనేజర్

**NHPC Limited**
(A Government of India Navratna Enterprise)
**కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఎదుట**
**కంపెనీ పిటిషన్ నం. 24/2/2024 - CI-III**
2013 కంపెనీల చట్టం యొక్క విషయంలో
మరియు
కంపెనీల చట్టం 2013 మరియు దాని క్రింద రూపొందించబడిన నిబంధనలు దాని యొక్క ఇతర సంబంధిత ఏర్పాట్లు మరియు సెక్షన్‌లు 230-232 యొక్క విషయంలో
మరియు
జల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ మరియు NHPC లిమిటెడ్ మధ్య విలీనం యొక్క పథకం విషయంలో మరియు సంబంధిత షేర్ హోల్డర్‌లు మరియు క్రెడిటార్స్
**జల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్**
(CIN: U40109TG2004GOI043985) ...(ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ)
**NHPC లిమిటెడ్**
(CIN: L40101HR1975GOI032564) ...(ట్రాన్స్‌ఫెరీ కంపెనీ)
("ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ" మరియు "ట్రాన్స్‌ఫెరీ కంపెనీ" "పిటిషనర్ కంపెనీలు"గా చేర్చి రిఫర్ చేయబడతాయి)
**పిటిషన్ యొక్క హియరింగ్ కొరకు ప్రకటన**
(కంపెనీల యొక్క 16 నిబంధన అనుసరించి (రాజీలు, ఏర్పాట్లు మరియు విలీనములు) నిబంధనలు, 2016)
జల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ") NHPC లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫెరీ కంపెనీ")తో విలీనం యొక్క ప్రతిపాదిత పథకం యొక్క మంజూరు కొరకు, కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్‌లు 230-232 క్రింద ఒక జాయింట్ పిటిషన్, మరియు వారి సంబంధిత షేర్ హోల్డర్‌లు మరియు క్రెడిటార్‌లు, సదరు పిటిషనర్ కంపెనీలచే కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఎదుట అది ప్రెజెంట్ చేయబడింది.
పైన పేర్కొనబడిన జాయింట్ పిటిషన్, 25వ ఆగస్టు, 2026 మంగళవారంన ఉ.11.30 గం. వద్ద శ్రీ రాహుల్ జైన్, జాయింట్ సెక్రటరీ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, వద్ద 3వ అంతస్తు, "A" వింగ్, కర్తవ్య భవన్, డా. రాజేంద్ర ప్రసాద్ రోడ్, న్యూఢిల్లీ-110001 వారి ఎదుట హియరింగ్ నిమిత్తం నిర్ణయించబడింది.
ఏ వ్యక్తి అయినా పైన పేర్కొనబడిన జాయింట్ పిటిషన్‌ను, సపోర్టింగ్ లేదా వ్యతిరేకించదలచినట్లయితే అటువంటి ఉద్దేశ్యం యొక్క నోటీస్‌ను లిఖితపూర్వకంగా అతడు/ఆమె లేదా అతని/ఆమె న్యాయవాది సంతకంతో, అతని/ఆమె పేరు మరియు చిరునామాతో సదరు జాయింట్ పిటిషన్ యొక్క హియరింగ్ నిమిత్తం నిర్ణయించబడిన తేదీ ముందు ఐదు (05) రోజులు తర్వాత కాకుండా కంపెనీల పిటిషనర్‌కు చేరేటట్లుగా పిటిషనర్ కంపెనీలకు, **SBD & C డివిజన్, NHPC ఆఫీస్ కాంప్లెక్స్, వద్ద సెక్టార్-33, ఫరీదాబాద్, హర్యానా, ఇండియా 121003** వారికి పంపవలెను. ఎవరైనా వ్యక్తి పిటిషన్‌ను వ్యతిరేకించదలచినట్లయితే, వ్యతిరేకత యొక్క ఆధారాలు లేదా అఫిడవిట్ యొక్క ఒక కాపీ అటువంటి నోటీస్‌తో జతపరచవలెను.
తేదీ: 14 ఆగస్టు, 2026
NHPC లిమిటెడ్ యొక్క కొరకు మరియు తరపున — సం/- శ్రీ అమిత్ గుప్తా, జనరల్ మేనేజర్, SBD & C డివిజన్, అధీకృత సంతకందారు
జల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క కొరకు మరియు తరపున — సం/- శ్రీమతి మంజూషా మిశ్రా, నామినీ డైరెక్టర్ (DIN: 09288726), అధీకృత సంతకందారు

AU SMALL FINANCE BANK
**నమోదిత కార్యాలయం: 19-A ధులేశ్వర్ గార్డెన్, జైపూర్, రాజస్థాన్, ఇండియా, 302001.**
www.au.bank.in
**బంగారంపై రుణం-"ఏది ఎక్కడ ఎలా ఉన్నదీ అక్కడ అలా" ప్రాతిపదికపై వేలం ప్రకటన**
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") నుండి బంగారంపై రుణ సౌకర్యాలు పొందిన క్రింద పేర్కొన బడిన రుణగ్రహీత/లు వారి రుణ బకాయి మొత్తాలను చెల్లించవలసినదిగా నోటీసులు జారీ చేయడమైనది. రుణ గ్రహీత/లు అతని/వారి బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున అందులో నిర్దేశించబడిన పద్ధతి ప్రకారం క్రింద పేర్కొనబడిన శాఖలలో 14 సెప్టెంబర్ 2026న ఉ.11.00-మ.3.00 (సమయం) మధ్య తాకట్టు పెట్టిన బంగారు ఐటమ్‌లు/వస్తువులు యొక్క వేలం మేము బహిరంగ వద్దగా నిర్వహించటానికి వస్తోంది. దివంగతులైన రుణగ్రహీతల విషయమై వారి చట్టబద్ధమైన వారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి. పై వేలం నిర్వహించడం ఒకవేళ విఫలమైతే బ్యాంక్ ముందస్తుగా తెలియపరచవలసిన అవసరం లేకుండానే మరొక వేలం నిర్వహించటానికి దానికి హక్కు రిజర్వ్ అయుంటుందని దయచేసి గమనించవలసినదిగా అందుమూలంగా తెలియజేస్తున్నాము.
**భౌతిక వేలం శాఖ వివరాలు**
కామారెడ్డి -L9001090157337470 L25660001891690 L26660000875176
L25660001946478 L26660000805660 L26660000905362 L25660001977999
L26660000661809 పరకాల-L25660001849471 L25660001863544 L26660000352661
L25660001353204 L25660002033489 L25660001823040 L25660001987020
L25660001831015 L26660000832268 L25660001860999 L25660002068293
L25660002069191 L25660002020164 L25660001805885 L25660002011031 ।
కొత్తగూడెం -L25660001885372 L25660001858214 L25660001816484 L25660001805105
L25660001884304 షాద్‌నగర్ L25660002266120 L25660002007399
L25660002265772 L25660002265842 హుస్నాబాద్ L25660001978837
L25660001330057 L25660001993188 L25660001981721 L25660002042972
L25660001868125 L26660000806308 L26660000823126 । నర్సంపేట -
L25660002062114 L25660001989806 L25660001934871 L25660001830496
L9001090157200216 L25660001976451 L25660002032291 L25660001927905
L25660002010013 L25660001820575 బోధన్ -L25660001805715 L26660000879339
L26660000805740 L25660000718065 । జగిత్యాల -L26660000838917
L25660002025915 L25660001808229 L25660001984175 L25660001860029 ।
మహబూబాబాద్ L25660000658267 L25660002274145 L25660002234561
L25660001908641 L25660002087976 L26660000786034 L25660000734465
L25660001816524 L26660000847260 । అచ్చంపేట -L25660002015804
L25660001958705 । తొర్రూర్ L26660000785886 L25660001870170
L25660002000972 L25660001970552 L25660001946968 L25660001939272
L25660001996093 L25660001937755 L25660001832483 । హుజూరాబాద్ కరీంనగర్ -
L25660001833511 L26660000854436 L25660002023248 L25660001845208
L25660001921985 L25660001857875 L25660002015124 L25660002020694
L25660000825874 । హన్మకొండ వరంగల్ - L26660000792982 L25660001936607
L26660000885917 L25660001967928 L25660002217464 L25660002042172
L25660001876999 L25660001867206 L25660001889235 L25660001868985
L25660001995155 L25660002027451 L25660001867416 L25660001968246 ।
ఘన్‌పూర్ -L25660001896651 L25660001889065 L25660001896761 । వేములవాడ -
L25660001902912 L25660000597761 L25660001932605 L25660001868465
L25660001901854 L25660002008987 L25660001931156 L25660002014915
L25660001860479 L25660001977699 L25660002011831 L25660002038430
L25660000664465 L25660001880471 L25660001968196 । కోదాడ -
L25660001844940 L25660001817352 । వికారాబాద్ -L25660001848053
L25660001926256 L25660001993478 L25660001995755 L25660002011591 ।
సిద్దిపేట -L25660002009595 L25660002005573 L25660002032361
L25660002013827 । సంగారెడ్డి L25660002034517 L25660002031513
L25660001918352 L25660002038550 L25660002043450 । నల్గొండ -
L26660000425215 L25660002002378 L25660002009965 L25660002029797 ।
జోగిపేట -L25660002010523 L25660002042212 L25660001884744
L25660001884054 L25660001905666 L25660002018288 L25660001991072
L25660002032701 । సూర్యాపేట -L25660001914749 L25660001995975
L26660000882603 L25660001897309 L25660002041714 L25660001974095
L25660001812311 । కోరుట్ల -L25660001880621 L25660000598499
L25660001981851 L25660001824048 L26660000387965 । కరీంనగర్
L26660000843907 L25660001946558 L25660001967898 L25660002042292
L25660002020884 । వెస్ట్ మారేడ్‌పల్లి -L9001090156973659 । నాగర్ కర్నూల్
L25660001931576 L26660000844286 L25660000729555 L25660001897039।
వనస్థలిపురం-L25660001966220 L26660000351733 గద్వాల్ L25660002007909 । కొడంగల్
-L25660001998649 L25660001824418 L25660001904458 । చిట్యాల -
L25660001889375 L25660002042772 L25660001906935 L25660002009815
L25660001934241 । మంథని -L25660002006151 L25660001944682
L25660001963985 । భూపాలపల్లి -L25660001883635 L25660002056175
L25660000616277 L25660001900275 L25660001856177 । పెద్దపల్లి -
L26660000716417 L25660001848313 । మహబూబ్‌నగర్ -L25660001955391
L26660000866144 L26660000805440 L25660002035785 । మిర్యాలగూడ
L25660002036204 L26660000862221 L26660000916131 L25660002036404 ।
సత్తుపల్లి -L26660000774526 । ఖమ్మం -L25660002036744 L25660001813259
L25660001988098 L25660001999387 L25660002040665 L25660002085840
L25660001981761 L25660001811793 L25660001998059 । జనగాం -
L25660001997971 L26660000790556 L25660001966120 L25660001855689
L25660001871108 । మెదక్ - L25660001991592 L25660001876329
L25660001956469 L25660002031193 L26660000830122 । నారాయణపేట -
L25660002012569 L25660001947776 L25660000705250 L25660001849521
L25660001811303 । రోడ్ నం. 1 బంజారాహిల్స్ హైదరాబాద్ -L25660001853543 । చౌటుప్పల్
-L25660002025765 L26660000868910 L25660001951398 L25660001908291 ।
నారాయణఖేడ్ -L25660002056305 L25660002016272 । వనపర్తి -L25660000713685
L25660002157255 L25660001869493 L25660002151736 L25660002047523 ధర్మారం
L25660002020394 L25660002022610 । అర్మూర్-L25660001848843 । ములుగు
L25660002042162 L25660001999837 L25660001922124 । యాదాద్రి భువనగిరి
L25660001836965 । మణుగూరు -L25660001837504 L25660002026693 । కొండ మల్లేపల్లి
-L25660001921125 । గజ్వేల్ -L25660001981831 । జమ్మికుంట L26660000841111 ।
రామాయంపేట -L25660001810025 నక్కలగుట్ట వరంగల్ L26660000876925
గమనిక: 1. ఒకవేళ భౌతికంగా వేలం విఫలమైతే వెబ్‌లింక్ - https://gold.samil.in ఉపయోగించటం ద్వారా ఇ-వేలం నిర్వహించవచ్చును.
2. ఒకవేళ ప్రతిపాదించబడిన వేలం విఫలమైతే తర్వాతి వేలం కొరకు ఈ నోటీసును ముందస్తు-ప్రకటనగా దయచేసి పరిగణించవలెను.
3. వేలం యొక్క ప్రారంభానికి ముందు అందుబాటులో ఏర్పాటు చేసిన బిడ్ ఫారమ్‌లోని రూఢీ అయిన నియమాలు మరియు నిబంధనలకు లోబడి వేలం ఉంటుంది.
సం/- మేనేజర్, AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

వార్త

మన కష్టసుఖాలకు తరచూ కారణమయ్యేది మన మాట తీరే.

-షేక్‌స్పియర్

# ఆ లక్షల ఓట్లు ఎటుపోయాయి?

**ఓటరు జాబితా ఎంత చిన్నదైందన్నది విజయానికి కొలమానం కాదు. అర్హత లేని ఒక్క పేరు కూడా లేకుండా, అర్హత ఉన్న ఒక్క ఓటరు పేరుకూడా మిస్‌కాకుండా ఉండే జాబితానే నిజమైన, శుద్ధమైన ఓటరు జాబితా. ఈ నెల 17న వెలువడే డ్రాఫ్ట్ జాబితా నుంచి అక్టోబర్ 19న వచ్చే తుది జాబితా వరకు ప్రతి దశలో ఈ సూత్రాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల యంత్రాంగం పైనే కాకుండా ప్రతి పౌరుడిపైనా ఉంది. ప్రజాస్వామ్యంలో ఎన్నికల రోజు క్యూలో నిలబడటం మాత్రమే పౌరుడి బాధ్యత కాదు. తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో చూసుకోవడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత. 73లక్షల పేర్లు బయటపడుతున్నాయన్న వార్తల నేపథ్యంలో ప్రతి ఓటరూ అప్రమత్తం కావాలి. ఒకసారి పేరు తొలగిపోయిన తర్వాత ఎన్నికల సమయంలో ఆందోళన చెందడంకంటే, డ్రాఫ్ట్ జాబితా వచ్చినప్పుడే తన హక్కును నిర్ధారించుకోవడం మంచిది. ఎందుకంటే ఓటు కేవలం ఒక గుర్తింపు కాదు. అది ప్రజాస్వామ్యంలో పౌరుడి స్వరం. ఆ స్వరం జాబితాలో ఉండాలి.**

తిప్పర్తి శ్రీనివాస్


తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్( సర్) ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండేలా చూడటం ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశం.అయితే తాజాగా వెలువడుతున్న గణాంకాలు మాత్రం రాజకీయ వర్గాల్లోనే కాకుండా సామాన్య ప్రజల్లోనూ తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 73 లక్షల ఓట్లు జాబితా నుంచి బయటపడినట్లు తెలుస్తుండటం సాధారణ పరిణామంగా కొట్టిపారేయలేని అంశం.ముఖ్యంగా గ్రామీణప్రాంతాల్లో స్పందన ఎక్కువగా ఉండగా, పట్టణ ప్రాంతాల్లో తక్కువగా ఉండటం మరింత ఆందోళన కలిగిస్తోంది. తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సంబంధించిన ప్రక్రియలో భాగంగా ఎనిమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, పరిశీలన, డిజిటైజేషన్ వంటి అనేక దశలు కొనసాగాయి. దాదాపు 47రోజులపాటు ఎనిమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ సాగినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రక్రియలో ఓటర్ల నుంచి వచ్చిన వివరాలను ప్రస్తుత ఓటరు జాబితాలతో సరిపోల్చడం, ఒకే వ్యక్తి పేర్లు ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఉన్నాయా, మరణించిన వారి పేర్లు కొనసాగుతున్నాయా, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు ఉన్నాయా వంటి అంశాలను పరిశీలించడం జరిగింది. జిల్లాల వారీగా చూస్తే యాదాద్రి భువనగిరి జిల్లా అత్యధికంగా 94.30 శాతం స్థాయిలో ఎనిమరేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. మరోవైపు హైదరాబాద్ జిల్లా చివరి స్థానంలో 58.58 శాతంతో నిలిచినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఓటర్ల సంఖ్య గణనీయంగా తగ్గడం ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారింది. పల్లెల్లో ప్రజలు ఎనిమరేషన్ ప్రక్రియపై ఎక్కువగా స్పందించగా, పట్టణాల్లో ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవడం ఇందుకు ఒక కారణంగా కనిపిస్తోంది. అయితే ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతుంది. జాబితా నుంచి తొలగించబడుతున్న వారిలో నిజంగా అర్హతలేని వారెంతమంది? వాస్తవంగా అర్హులైనప్పటికీ తమ వివరాలు సమర్పించలేకపోయిన వారు ఎంతమంది? ఈ రెండు అంశాల మధ్య తేడాను స్పష్టంగా గుర్తించడం అత్యంత కీలకం. ఓటర్ల జాబితాను శుద్ధి చేయడం ప్రజాస్వామ్యానికి అవసరమే. కానీ శుద్ధి పేరుతో ఒక్క అర్హుడి ఓటు కూడా అన్యాయంగా తొలగిపోకూడదు. ప్రత్యేకించి హైదరాబాద్ వంటి మహానగరాల్లో సమస్య మరింత సంక్లిష్టంగా ఉంటుంది. ఉపాధి, విద్య, ఉద్యోగాల కోసం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ప్రజలు తరచూ వలస వెళ్తుంటారు. అద్దె ఇళ్లలో నివసించే వారి సంఖ్య ఎక్కువ. ఒకే కుటుంబంలోని కొందరు ఒక నగరంలో, మరికొందరు మరో ప్రాంతంలో ఉండే పరిస్థితి కూడా ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో చిరునామా మార్పు, తాత్కాలిక వలస, శాశ్వత వలస మధ్య తేడాను గుర్తించడం అధికారులకు పెద్ద సవాలే. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం కుటుంబాలు, స్థానిక సంబంధాలు, స్థిర నివాసాలు స్పష్టంగా ఉండటంతో ఎనిమరేషన్ ప్రక్రియ సులభంగాసాగి ఉండవచ్చు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలు పనులకు వెళ్లిపోవడం, అద్దె ఇళ్లలో మార్పులు, అవగాహన లోపం, ఫారాలు అందకపోవడం లేదా సమర్పించకపోవడం వంటి కారణాలు ప్రభావం చూపి ఉండవచ్చు. అందువల్ల గ్రామాల్లో అధిక స్పందన, పట్టణాల్లో తక్కువ స్పందనను కేవలం ప్రజల



నిర్లక్ష్యంగా చూడటం సరైనది కాదు. ఇక సుమారు 73 లక్షల ఓట్లు జాబితా నుంచి బయటపడుతున్నాయన్నఅంశం అత్యంత సున్నితమైనది. ఓటర్ల జాబితా నుంచి తొలగించబడిన ప్రతి పేరు వెనుక ఒక వ్యక్తి ఉంటాడు. ఆ వ్యక్తి ఒక కుటుంబ సభ్యుడు. ఒక ఓటు అంటే కేవలం ఒక సంఖ్య కాదు, అది రాజ్యాంగం కల్పించిన రాజకీయ హక్కు. ఎన్నికల సమయంలో ఆ హక్కును వినియోగించే అవకాశం కోల్పోతే, దాని ప్రభావం వ్యక్తిపైనే కాకుండా మొత్తం ప్రజాస్వామ్య ప్రక్రియపై పడుతుంది. అందుకే ఈ ప్రక్రియలో పారదర్శకత అత్యంత అవసరం. ఈనెల 17న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల కానున్న నేపథ్యంలో ప్రజలకు తమ పేర్లు జాబితాలో ఉన్నాయా లేదా అన్నది తెలుసుకునే అవకాశం కల్పించాలి. పేరులేకపోతే అభ్యంతరం లేదా క్లెయిమ్ దాఖలు చేసుకునే విధానం గురించి విస్తృత ప్రచారం చేయాలి. గ్రామాల్లోనే కాకుండా పట్టణాలు, అపార్ట్‌మెంట్ సముదాయాలు, బస్తీలు, వలస కార్మికులు నివసించే ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. అంతే కాదు, డ్రాఫ్ట్ జాబితాలో పేరు తొలగించబడిన ప్రతి ఓటరుకు సాధ్యమైనంతవరకు కారణాన్ని స్పష్టంగా తెలియజేయడం అవసరం. ఒకవ్యక్తి మరణించాడని భావించి పేరు తొలగిస్తే, దానికి ఆధారం ఏమిటో ఉండాలి. వేరే ప్రాంతానికి శాశ్వతంగా మారిపోయాడని భావిస్తే, ఆ నిర్ధారణ ఎలా జరిగిందో వెల్లడించాలి. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉన్నట్లు గుర్తిస్తే, సరైన చిరునామా ఏదో నిర్ధారించుకున్న తర్వాతే చర్య తీసుకోవాలి. ఎన్నికల సంఘం, జిల్లా యంత్రాంగం, బూత్ స్థాయి అధికారులు ఈ విషయంలో కీలక పాత్ర పోషించాలి. రాజకీయ పార్టీలు కూడా కేవలంతమకు అనుకూలంగా ఉన్న పేర్లు మాత్రమే కాపాడాలని కాకుండా, అర్హులైన ప్రతి ఓటరి హక్కును కాపాడేందుకు నిర్మాణాత్మకంగా వ్యవహరించాలి. ఓటర్ల జాబితా శుద్ధి రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా జరగాల్సిన ప్రక్రియ.అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా వెలువడనుండటంతో ఇప్పుడు అందరి దృష్టి ఆ జాబితాపైనే ఉంది. డ్రాఫ్ట్ జాబితా నుంచి తుది జాబితా వరకు వచ్చేకాలం అత్యంత కీలకం.ఈ మధ్యలో వచ్చే అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, సవరణలను అధికారులు నిష్పక్షపాతంగా పరిశీలించాలి. తుది జాబితా తయారయ్యే ముందు ప్రతి అర్హుడి ఓటుహక్కు రక్షించబడిందా లేదా అన్నదే ప్రధాన ప్రమాణంగా ఉండాలి. ఓటర్ల జాబితాలో అక్రమంగా చేర్చిన పేర్లను తొలగించడం ఎంత ముఖ్యమో, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా చూడడం అంతకంటే ముఖ్యం. దొంగ ఓట్లను తొలగించాలనే ఉద్దేశంతో నిజమైన ఓటర్లను కూడా జాబితా నుంచి తొలగిస్తే అది శుద్ధి కాదు హక్కుల హరణం అవుతుంది. అదే సమయంలో నకిలీ, డూప్లికేట్, మరణించిన,శాశ్వతంగా వలస వెళ్లిన వ్యక్తుల పేర్లు కొనసాగితే అది కూడా ప్రజాస్వామ్యానికి ప్రమాదమే. కాబట్టి సర్‌ను అనుమానంతో చూడాల్సిన అవసరం లేదు. కానీ గుడ్డిగా స్వాగతించాల్సిన అవసరమూ లేదు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే ప్రక్రియగా మారాలి. దానికి ప్రజల భాగస్వామ్యం, అధికారుల నిష్పక్షపాత వైఖరి, రాజకీయ పార్టీల బాధ్యతాయుత సహకారం ఈ మూడు తప్పనిసరి. చివరికి ఓటరు జాబితా ఎంత చిన్నదైందన్నది విజయానికి కొలమానం కాదు. అర్హత లేని ఒక్క పేరు కూడా లేకుండా, అర్హతఉన్న ఒక్క ఓటరు పేరు కూడా మిస్ కాకుండా ఉండే జాబితానే నిజమైన శుద్ధమైన ఓటరు జాబితా.ఈ నెల 17న వెలువడే డ్రాఫ్ట్ జాబితా నుంచి అక్టోబర్ 19న వచ్చే తుది జాబితా వరకు ప్రతి దశలో ఈ సూత్రాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల యంత్రాంగంపైనే కాకుండా ప్రతి పౌరుడిపైనా ఉంది. ప్రజాస్వామ్యంలో ఎన్నికల రోజుక్యూలో నిలబడటం మాత్రమే పౌరుడి బాధ్యత కాదు. తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో చూసుకోవడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత. 73 లక్షల పేర్లు బయటపడుతున్నాయన్న వార్తల నేపథ్యంలో ప్రతి ఓటరూ అప్రమత్తం కావాలి. ఒకసారిపేరు తొలగిపోయిన తర్వాత ఎన్నికల సమయంలో ఆందోళన చెందడం కంటే, డ్రాఫ్ట్ జాబితా వచ్చినప్పుడే తన హక్కును నిర్ధారించుకోవడం మంచిది. ఎందుకంటే ఓటు కేవలం ఒక గుర్తింపు కాదు. అది ప్రజాస్వామ్యంలో పౌరుడి స్వరం. ఆ స్వరం జాబితాలో ఉండాలి. ●

# రాజకీయ గ్రహణంలో దేవుళ్లు!

భారతీయ సంస్కృతికి మారుపేరుగా, భక్తి విశ్వాసాలకు నిలయాలుగా ఒకనాడు ప్రజాదరణ పొంది, దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు రానురాను దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్లు వేలాది కోట్ల రూపాయల ఆస్తిపాస్తులున్నా నిత్యపూజలకు నోచుకోలేక, కనీసం దీపంపెట్టే దిక్కులేక, కళావిహీనంగా ఎన్నో ఆలయాలు జీర్ణావస్థకు చేరుకుంటుండడం ఆందోళన కలిగిస్తున్నది. రాజకీయ అవసరాల కోసం దేవుడిని, దేవాలయాలను, దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్టసంప్రదాయం ఆరంభమైనప్పటి నుంచి దేవాలయ వ్యవస్థ పతనం ఆరంభమైందని చెప్పొచ్చు. పవిత్రమైన హిందూదేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరుగుతున్న కొద్దీ దేవుళ్లకు, భక్తులకు కష్టాలు పెరుగుతున్నాయి. ఎవరు ఎంత అరచి గీపెట్టినా, ఎన్ని హెచ్చరికలు చేసినా, దేవుళ్ల ఆస్తుల దుర్వినియోగం నివారించలేకపోతున్నారు. ఒర్లి, ఒర్లి వారుపోతారు, వండక తిని మనం పోతాం అన్నట్లుగా ఉంది పరిస్థితి. గతంలో ఎన్నో విదేశీ దాడులు ఎదుర్కొని మరెన్నో ఆటు పోట్లు తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీలను, దుర్మార్గాలను నియంత్రించలేపోతున్నారేమోననిపిస్తున్నది. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ముప్పైఆరువేలకు పైగా దేవాలయాలు ఉంటే అందులో నాలుగోవంతు దేవుళ్ల నిత్యపూజలు అందుకోలేకపోతున్నారు. ఆస్తులు స్వాహా చేయడమే కాదు, వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన అపురూప శిల్పకళాఖండాలున్న దేవాలయ ప్రాంగణాల నుంచి విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్తనిధుల కోసం నిరాటంకంగా తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ ముఠాలు అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడినా అంతంత మాత్రం చర్యలు తీసుకొని చేతులు దులుపుకుంటున్నారు. ఇక దేవుళ్ల ఆస్తులు అన్యాక్రాంతమైపోయాయి, పోతున్నాయి. తెలంగాణ రాష్ట్రం వరకు తీసుకున్నా రికార్డుల ప్రకారం దాదాపు తొంభైవేల ఎకరాలకుపైగా భూములు దేవుళ్లకు ఉన్నాయి. ఇందులో పదివేల ఎకరాలకుపైగా అన్యాక్రాంతమైనట్లు సమాచారం. అసలు దేవుళ్ల మాన్యాలను గుర్తించడం కష్టసాధ్యంగా మారిపోయింది. దేవాలయాల్లో నిత్యపూజ కైంకర్యాల నిర్వహణ, అర్చకుల జీవనోపాధి కోసం నిజాం, కాకతీయ ప్రభువుల నుంచి సామాన్య భక్తుల వరకు పెద్దమొత్తంలో భూములను విరాళంగా ఇచ్చారు. ఇప్పటికీ వాటి వివరాలు అస్తవ్యస్తంగానే ఉన్నాయి. మరికొన్ని భూములకు సంబంధించి వివిధ స్థాయిలో న్యాయస్థానాల్లో వివాదాల్లో కొనసాగుతున్నాయి. ఇంకొకపక్క ఆక్రమించుకునేందుకు కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఇంత జరుగుతున్నాదేవుళ్ల ఆస్తులను పరిరక్షించుకోవాల్సిన దేవాదాయ శాఖ కానీ, పాలకులు కానీ అంతగా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. జీతభత్యాలపై ఉన్న శ్రద్ధ దేవుళ్ల ఆస్తులపై ఉండడం లేదు. అసలు దేవాలయాల భూములు ఎన్ని? భవనాలు ఎన్ని? ఎవరు ఆధీనంలో ఉన్నాయి? వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? తదితర వివరాలు దేవాదాయ శాఖ వద్ద స్పష్టంగా లేవనే చెప్పొచ్చు.కొన్ని తెలిసినా రకరకాల కారణాలతో నోరు విప్పరు. గతంలో ఈ భూములకు రికార్డులు ఎంతో పకడ్బందీగా నిర్వహించేవారు. ఆదాయం, ఖర్చులు ఇతర వివరాలన్నీ నోట్ చేయడమేకాక జమాబంధి రూపంలో తనిఖీలు కూడా నిర్వహించేవారు.ఇప్పుడు రికార్డులు ఏమైనారాస్తున్నారేమోకానీ అవి ఏ మేరకు వాస్తవమో ప్రశ్నార్థకమే. దేవాదాయ భూములకు సంబంధించి నిజాం కాలంలో ఒక నిర్దిష్టమైన పద్ధతుల్లో నమోదు అయ్యేవి. హైదరాబాద్ రెగ్యులేషన్ కింద 1349 ఫస్లీ నుంచి తెలంగాణలో మొత్తం దేవాలయ భూములు వాటిపై వస్తున్న ఆదాయం పరిశీలించేవారు. ఆదాయ ఖర్చులకు సంబంధించి వివరాలు నమోదు చేసేవారు. ఆర్డిఒ స్థాయి అధికారితో పరిశీలన కూడా జరిగేది. దేవునిసొమ్ము ఏమాత్రం భోంచేసినట్లు తేలినా శిక్షలు తీవ్రంగా ఉండేవి. అప్పటి వరకు అమలులో ఉన్న మద్రాస్ యాక్ట్‌ను ఆంధ్రప్రదేశ్ అవరతణ అనంతరం కూడా కొనసాగించారు. 1966లో 17/66 చట్టం ద్వారా తెలంగాణ,ఆంధ్ర దేవాదాయ శాఖలను కలిపివేశారు. అప్పటివరకు అంతో ఇంతో రికార్డులు ఉండేవి. రానురాను భూములు అన్యాక్రాంతం కావడం, ఆక్రమణలు పెరిగిపోవడం వల్ల పరిస్థితి అదుపు తప్పింది. హైదరాబాద్ నడిబొడ్డులో అత్యంత విలువైన వందలాది ఎకరాలకుపైగా భూమిని తొంభైతొమ్మిది సంవత్సరాలకు ఒక కంపెనీకి నామమాత్రపు లీజుకు ఇచ్చారు. అయితే ఆ కంపెనీ ఒప్పందాలు ఉల్లంఘించి ఏకంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రారంభించడంతో ప్రజలు పెద్దఎత్తున ఆందోళనకు దిగడంతో న్యాయస్థానం దృష్టికి దేవాదాయ శాఖ తీసుకువెళ్లింది. సుప్రీంకోర్టువరకు నడిచిన ఈ కేసు లో భూమి దేవాదాయశాఖ పరమైంది. అయితే ఇప్పుడు భూమిపై కొందరు పెద్దలు కన్నేసినట్లు ఆరోపణలు వస్తు న్నాయి. ఇక్కడ అక్కడ అని కాదు ఎక్కడ వీలైతే అక్కడ భూములను ఆక్రమించుకునేందుకు నిత్యం ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. భక్తులు సమర్పించుకునే కాను కులపై కూడా అక్రమార్కుల కన్నుపడి పక్కదారి మళ్లీ స్తున్న సంఘటనలు కూడా తరచుగా జరుగుతున్నాయి. ఇక దేవుళ్ల హుండీలకు కూడా కన్నాలు పడుతున్నాయి. ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న తిరుమల తిరుపతి వెంకన్న కూడా అవినీతిపరుల నుంచి తప్పించుకోలేకపో తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ నిర్వాకం చూసి తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు సద్వినియోగం కావడం లేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో పాలకులు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి.



ప్రతిభావంతుడు సముద్రపు గట్టులాంటి వాడు, అలల వంటి సమస్యలకు వెనుతిరిగిపోడు.

టి.ఎడిసన్



ప్రస్తుతమున్న అవకాశాన్ని వాడుకోలేని వారు, ఎన్ని అవకాశాలిచ్చినా ఏమీ చేయలేరు.


జార్జి ఇలియెట్

# అపోహాలతోనే... మూఢ విశ్వాసాలు!

దాడిశెట్టి శ్యామ్ కుమార్

ఆధునిక సాంకేతిక యుగంలో సమాంతరంగా మానవ జీవన విధానాల్లో ఆధ్యాత్మిక చింతనతో పాటు అనాదిగా వస్తున్న అనేక విశ్వాసాల గురించి వాస్తవికతను తెలుసుకునేందుకు అధిక అవకాశం నేటిసమాజంలో గోచరిస్తూ ఉంటుంది. తరచుగా విభిన్న ఆచార వ్యవహారాలకు సంబంధించిన దేవాలయాలకు వెళ్లి కొందరు సంకల్ప పూజలు చేసినట్టుగా వార్తలు రావడం కూడా వింటుంటాం.అది నిజమేనా కాదా అనే అంశాలను పక్కన పెడితే ఈకాలంలో కూడా అనాదిగా వస్తున్న నమ్మకాలతో జనాలు దైనందిన జీవితంలో ఇలాంటి అంశాలపై ఆసక్తిని పెంచుకోవడం సహజమే.అయినా సమాజంలో ఎవరినమ్మకాలు విశ్వాసాలు వారివి.అయితే ఇటీవల తెలంగాణరాష్ట్రంలో ఏకంగా క్షుద్రపూజల అంశమే చర్చ కొనసాగుతుంది. అది కూడా మామూలు జనాల మధ్య జరిగిన అంశాలు కాకుండా క్షుద్ర పూజలు మంత్ర తంత్రాలు విషయమైప్రజానాయకులు చర్చించుకుంటున్న విధానం విస్తృతంగా సమాజంలో వినిపిస్తుంది.మానవ జీవన సరళిలో మూఢవిశ్వాసాలుగా చెప్పబడుతున్న చేతబడులు అంటే క్షుద్రపూజలు, మంత్ర తంత్రాలు లాంటిఅనేక రకాలైనటువంటి విశ్వాసాలు ఇప్పటికీ ఇంకా ఆధునిక నాగరిక జీవన విధానాలతో కలిసిపోయి ఉన్నాయంటే అతిశయోక్తి కాదేమో. ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు ప్రజలకు సహజంగా ఈ అంశాలపై ఆసక్తి బాగాఉంటుంది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో క్షుద్రపూజలు మంత్రతంత్రాలు అంటే చేతబడి లాంటి అంశాలపై విపరీతమైన విశ్వాసాలు గోచరిస్తూ ఉంటాయి.ఇలాంటి విషయాల్లోఅనేక గ్రామాల్లో కొందరు క్షుద్రపూజలు చేస్తున్నారనే అనుమానాలతో అలాంటి వ్యక్తులపై హింసాత్మకదాడులు తరచుగా జరుగుతూనే ఉన్నాయి. వాస్తవంగా క్షుద్రపూజలు చేతబడులునేటి ఆధునిక జీవనవిధానాల్లో నమ్మదగినవి కాకపోయినా మానవ జీవన పురోగతిలో ఇలాంటి అంశాలు మానవుని బలహీనమైన మనసులకు మరింత ఆందోళన కలిగిస్తుంటాయి. అయితే సమస్యలు వచ్చినప్పుడు దానికి పరిష్కారం దొరకనప్పుడు ఏదో అతీత శక్తి ఉందని దానికి కారణమైన క్షుద్రశక్తులు ఉంటాయని నమ్మేవారు కూడా ఇప్పటికిఉన్నారంటే ఆశ్చర్యం కలుగుతుంది. అందుకు ఎవరో ఒకరు ఇలాంటి క్షుద్ర పూజలతో చేతబడి చేస్తున్నారని ఇతరుల నష్టాన్ని కోరుకుంటారని అందుకే క్షుద్ర పూజలు చేయడం వలన ఏదో జరిగిపోతుంది అనేదిసామాన్య జనాల్లో ఉన్నప్పటికీ, కొందరు నాయకుల్లోకూడా ఇలాంటి చర్చకొనసాగుతూ వస్తుండడం గమనార్హం. ఏదిఏమైనప్పటికీ బలహీనమైన మనసు కలిగినవారికి క్షుద్రపూజలు మంత్రతంత్రాలు లాంటి అంశాలు ఎంతో కొంత ఆసక్తిని కలిగిస్తుంటాయి. నమ్మకమైన జీవితం ధృడవిశ్వాసం కలిగినటువంటిమనసు కలిగిన మానవులకు ఇలాంటివాటిపై ఆసక్తి తక్కువే.సమాజంలో కొంతమందిలో ఉండే లేనిపోని అపోహల వలన ఇలాంటి విభిన్నమైన అంశాలు తెరపైకివస్తుంటాయి. నిజానికి ఆధునికంగా పరిణితి చెందుతున్న సమాజంలోమానవ జీవనప్రస్థానంలో విభిన్నవైవిధ్యాలు కలిగిన మానవుల మధ్య జరుగుతున్న అనేక విషయాలపై వాస్తవిక దృష్టితో నిర్దిష్టమైన ఆధారాలతో సరైన దృక్పథం ఉండాలే కానీ మూఢ విశ్వాసాలపై చర్చ అవసరం లేదనిపిస్తుంది. ●

# ప్రశ్నించే గొంతుకగా ‘బొద్దింకల్ల ఉద్యమం



మేకిరి దామోదర్

యువతను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తును కోల్పోయినట్టే. వారి ఆశలకు దిశ చూపితే దేశ భవిష్యత్తుకు బాట వేసినట్టే!’ అనే మాట అక్షరాలా నిజమవుతున్న సమయం ఇది. దేశ జనాభాలో యువత వాటా గణనీయంగా ఉన్న మనదేశంలో వారి చేతిలో ఓటుమాత్రమే కాదు ప్రశ్నించేశక్తి, డిజిటల్ వేదికలు,సామాజిక చైతన్యం కూడా ఉన్నాయి. ఒకప్పుడు రాజకీయ పార్టీల పిలుపుతో ఉద్యమా లు జరిగేవి. ఇప్పుడు సమస్య తమ జీవితాల్ని చిన్నాభిన్నం చేయడంతో ఆవేదన చెందిన యువతే ప్రజాస్వామ్య పద్ధతిలో రాజ్యాంగ బద్ధంగా, రాజ్యాంగాన్ని చేబూని స్వయంగా ఉద్యమానికి శ్రీకారం చుడుతోంది. ప్రజాస్వామ్య పాలనలో రాజకీయాల్లో తప్పులు చేస్తే వాటి దుష్ఫలితాలు లక్షల,కోట్ల మంది అనుభవించాల్సి వస్తుంది. పాలన ప్రజల ఇష్టాయి ష్టాలపై సాగాలి కానీ అధికార రాజకీయ ఆధిపత్యం కోసం పాలన చేయకూడదు. ప్రజాపాలనలో అన్నిసామాజిక స్థాయిల్లోని ప్రజలు సమ్మిళిత అభివృద్ధి సాధించాలి. అలాకాకపోతే, అది ప్రజాస్వామ్యం అనబడదు. నిరంతరం అప్రమత్తంగా ఉంటేనే స్వేచ్ఛను కాపాడుకోగలుగుతాం. మనదేశంలో ఇటీవల పరీక్షల నిర్వహణా లోపాలు, ప్రశ్నపత్రాల లీకులు, ఫలితాల్లో జాప్యం, ఉద్యోగ నియామకాల ఆలస్యం వంటిఅంశాలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, ఉద్యోగార్థుల్లో పెరుగుతున్న అసంతృప్తి ఉద్యమానికి నిదర్శనం. 2026లో పరీక్షా సంస్కరణలను డిమాండ్ చేస్తూజరిగిన యువత ఉద్యమాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పరీక్షా వ్యవస్థను సమూలంగా సంస్కరించేందుకు ‘నందన్ నీలేకణి’ నేతృత్వంలో ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది.పరీక్షల్లో పారదర్శకత, విశ్వసనీయత, సాంకేతిక వినియోగం పెంచ డమే లక్ష్యమని,లీకుల అక్రమాలకు పాల్పడే వారిపై 2026 సవరణలు చేసిన చట్టంలో శిక్షలు కఠినతరం చేశామని ప్రధాని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ‘ఆగస్టు 15న ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి చేసే స్వాతంత్ర్య దినోత్సవ’ ప్రసంగంపై యువతతో పాటు దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల్లో, రాజకీయపార్టీల్లో ఆసక్తి నెలకొంది.ఉపాధి, ఉద్యోగ నియామకాలు, పరీక్షా సంస్కరణలు, నైపుణ్యాభివృద్ధి, దేశ సమగ్రాభివృద్ధికి తోడ్పడే అంశాలపై స్పష్టమైన కార్యాచరణ ఉంటుందా? లేక సాధారణ హామీలకే పరిమిత మవుతుం దా? అన్నదే ఇప్పుడు కీలకంగా మారుతోంది.దేశ యువతకు విద్య పూర్తయిన వెంటనే ఎదురయ్యే అతిపెద్ద ప్రశ్న తర్వాత ఏంటి?’ అన్నదే. చదువుకున్నా ఉద్యోగం దొరకడం కష్టమ వడం, ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏళ్లతరబడి ఎదురుచూడాల్సి రావడం, నోటిఫికేషన్లుపరీక్షలుఫలితాల మధ్య అంతులేని జాప్యం యువతలో అసహనాన్ని పెంచుతున్నాయి. అందులోనూ ప్రశ్నపత్రాల లీకులు జరిగితే కష్టపడి చదివిన విద్యార్థి నమ్మకం ఒక్కసారిగా కుప్పకూలుతుంది. పరీక్ష రద్దయితే డబ్బు,సమయం, శ్రమ మాత్రమేకాదు. యువత భవిష్యత్ ప్రణాళిక కూడా దెబ్బతింటుంది.అందుకే చదివితే ఉద్యోగం వస్తుందనే నమ్మకం’ కంటే ముందు న్యాయంగా



పరీక్ష రాస్తే నా ప్రతిభకు గుర్తింపు లభిస్తుందనే నమ్మకం’ కలగాలి. ఈ నేపథ్యంలో కేంద్రం పరీక్షల్లో అక్ర మాలకు అడ్డుకట్ట వేయడానికి చట్టపరమైన వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో 2026 చట్టం సవరణలో పరీక్ష పక్రియలో మోసాలకు, అక్రమాలకు లీకులకు పాల్పడితే 5-10 ఏళ్ల జైలు శిక్ష, కనీసం రూ. ఒక కోటి జరిమానా విధించే కఠిన నిబంధనను చేర్చారు. అయితే చట్టాలు చేయడం ఒక్కటే సరిపోదు.వాటి అమలు పకడ్బందీగా ఉండాలి. పరీక్షా నిర్వహణలో ప్రతి దశలో జవాబుదారీతనం, సాంకేతిక భద్రత, స్వతంత్ర పర్యవేక్షణ, వేగవంతమైన దర్యాప్తు ఉండాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు కాకుండా..సమస్య తలెత్తక ముందే నివారణ చర్యలు తీసుకోవాలి. పరీక్షల క్యాలెండర్‌ను ముందుగానే ప్రకటించడం, ఖాళీలను నిరంతరం భర్తీ చేయడం,ఫలితాలను నిర్ణీత గడువులో విడుదల చేయడం, అభ్యర్థుల ఫిర్యాదులకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయడం వంటి చర్యలు అత్యవసరం. ఇప్పటి జెన్‌జెడ్ యువత రాజకీయాలను కేవలం సభలు, ర్యాలీలు, పోస్టర్లు, ప్రసంగాల ద్వారా మాత్రమే చూడడం లేదు. సోషల్ మీడియా, డిజిటల్ వేదికల ద్వారా సమాచారం తెలుసుకుంటున్నారు. ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నిస్తున్నారు. తమ సమస్యలను దేశవ్యాప్తంగా చర్చకు తీసుకువస్తున్నారు. 2026లో విద్యార్థి ఉద్యమాలు కేవలం పరీక్షా సమస్యకే పరిమితం కాకుండా యువతలోని విస్తృత అసంతృప్తికి ప్రతిబింబంగా మారాయి. నిరుద్యోగం, పరీక్షా పారదర్శకత, విద్యా అవకాశాలు, భవిష్యత్ భద్రత వంటి అంశాలు రాజకీయ చర్చల్లోకి బలంగా వచ్చాయి. ప్రతిపక్ష పార్టీలు కూడా పేపర్ లీకులు, నిరుద్యోగం, ఉద్యోగార్థుల సమస్యలను ప్రధాన రాజకీయ అంశాలుగా ప్రయత్నిస్తున్నాయి. ఇక్కడే రాజకీయ పార్టీలకు అసలు పరీక్ష మొదలవుతుంది. యువతను కేవలం ఎన్నికల సమయంలో ఓటర్లుగా చూడకుండా, పాలనలో భాగస్వాములుగా చూడాలి. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుంచి విముక్తికాదు. ప్రతి యువకుడికి తన ప్రతిభకు తగిన అవకాశం లభించడం, ప్రతి విద్యార్థికి న్యాయమైన పరీక్షావ్యవస్థ ఉండడం, ప్రతి ఉద్యోగార్థికి పారదర్శక నియామక ప్రక్రియ అందుబాటులో ఉండడం కూడా స్వాతంత్ర్యానికి అర్థాన్ని ఇస్తాయి. అందువల్ల ఈసారి స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో యువతకు స్పష్టమైన దిశానిర్దేశం అవసరం. ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలపై పారదర్శక సమాచారం, నియామకాలకు నిర్దిష్ట క్యాలెండర్, పరీక్షా సంస్కరణలకు కాలపరిమితి, పేపర్ లీకులపై కఠినచర్యలు, నైపుణ్యాభివృద్ధికి మెరుగైన అవకాశాలు, అప్రెంటి షిప్‌ల విస్తరణ, పరిశ్రమలకు అనుగుణ మైన విద్యా విధానం రావాలి. తదితర అంశాలపై ఆచర ణాత్మక, స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి. అదే సమ యంలో దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా ఒత్తిళ్లు ఉన్నాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి వినిపించే ప్రతి మాటకు యువత, దేశ ప్రజలు చెవులు కొరుక్కుని ఎదురుచూస్తోంది. ఆ మాటల్లో ఉద్యోగానికి భరోసా, పరీక్షలకు పారదర్శకత, నియామకాలకు కాలపరిమితి, పాలనలో జవాబుదారీతనం కనిపిస్తేనే యువత, ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుంది. లేకపోతే హామీలకు అమలుకు మధ్య పెరుగుతున్న అంతరం రాజకీయ అసంతృప్తికి ఆజ్యం పోసే ప్రమాదం ఉంది.అంతేకాదు భారత రాజకీయ సమీకరణాలు కూడా మారనున్నాయి!. యువతను కేవలం ఓటు బ్యాంకుగా చూసే రాజకీయాల కాలం ముగుస్తోంది. తమ భవిష్యత్తుపై నిర్ణయం తీసుకునే తరంఆవిర్భవిస్తోంది. ఆ తరం ఆశయాలు, ఆకాంక్షలు నెరవేర్చడంపైనే రేపటి భారత దేశ రాజకీయ దిశదశను నిర్ణయిస్తాయి. ●

# ప్రజావాక్కు

## యుద్ధాలతో జిడిపి పతనం

**అమెరికా** అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఇరాన్ అణు సామర్థ్యం పూర్తిగా నిర్వీర్యమయ్యే వరకు సైనిక చర్యలు కొనసాగుతాయని ప్రకటించడం మధ్యప్రాచ్యాన్ని మరోసారి ఉద్రిక్తతల కేంద్రంగా మార్చింది. ఇది కేవలం రెండు దేశాల మధ్యయుద్ధం మాత్రమేకాదు, ప్రపంచఇంధన భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధిపై ప్రభావం చూపుతున్న అంతర్జాతీయ సంక్షోభం. ప్రపంచ చమురు రవాణాలో దాదాపు ఐదో వంతు హోర్ముజ్ జలసంధి గుండా సాగుతుంది. ఘర్షణ తీవ్రతతో బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు 65-68 డాలర్ల నుంచి 80-82 డాలర్లకు పెరిగింది. దీంతో రవాణా, విద్యుత్ ఉత్పత్తి, ఎరువులు, పెట్రోరసాయనాలు, విమానయాన రంగాల్లో వ్యయభారం పెరిగి ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు మళ్లీ అధికమవుతున్నాయి.పరిస్థితులు మరింత దిగజారితే ఈ నష్టం 3.5 ట్రిలియన్ డాలర్లకు చేరే ప్రమాదం ఉంది.

- హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## మద్యం దుకాణాలను ఎత్తివేయాలి

తమిళనాడుప్రభుత్వం ప్రార్థనాలయాలు, విద్యాసంస్థలు, బస్టాండ్ల సమీపంలో ఉన్న మద్యం దుకాణాలను తొలగించేందుకు తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయమైనది. ఇటువంటి చర్యలు విద్యార్థులకు, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడంలో దోహదపడతాయి. ఆధ్యాత్మిక కేంద్రాల పవిత్రతను, విద్యాలయాల గౌరవాన్ని కాపాడే ఈ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా పరిశీలించి అమలు చేస్తే సమాజ శ్రేయస్సుకు మరింత తోడ్పాటు అందుతుంది. సమాజంలో సానుకూల ఆలోచనలు, మంచి విలువలు,ఆరోగ్యకరమైన జీవనవిధానాన్ని ప్రోత్సహించేందుకు కూడా ఇది దోహదపడుతుంది.

- ఎన్. కృష్ణ, హైదరాబాద్

## అధికారులకు లంచాలు ఇవ్వొద్దు

ప్రభుత్వ ఆఫీసులలో మనభూమి,ఆదాయం,కులం ఇంకా ఏవైనా తదితర సర్టిఫికేట్లకు మీ సేవ నిర్వాహకులకు గానీ ప్రభుత్వ అధికారులకు గానీ ఎక్కడ కూడా అదనపు రుసుం చెల్లించరాదు.అలాంటి అధికారులు ఎవరైనా డబ్బులు అడిగితే పై అధికారులకు ఫిర్యాదు చేయండి తప్ప డబ్బులు ఇవ్వరాదు. ఒకసారి లంచం ఇవ్వడం మొదలుపెడితే అందరూ లంచగొండులు తయారవుతారు. అప్రమత్తంగా ఉండండి.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

## చట్టపరిధిలోనందరినీ రెగ్యులర్ చేయాలి

**కాంట్రాక్ట్** ఎంప్లాయిస్ రెగ్యలరైజేషన్ కొరకు గత ప్రభుత్వం యాక్ట్ 30 జి.ఓ.114 ద్వారా 2023లో చట్టం చేసి కొన్ని శాఖల ఉద్యోగులను రెగ్యులర్ చేసాక, ఎన్నికల కోడ్ రావడంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. కొత్తగా కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల తరువాత మరల రెగ్యులర్ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. కాంట్రాక్ట్ వ్యవస్థలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఇతర శాఖలకంటే కాంట్రాక్ట్ లెక్చరర్స్ ఎక్కువగా ఉన్నారు.రెగ్యులర్ ప్రక్రియలో భాగంగా వీరి సర్టిఫికేట్స్ వెరిఫికేషన్ కూడా ఆనాడే జరిగి నిధి పోర్టల్ ద్వారా కేటగిరీల విభజనతో ఇంటర్ కమీషనర్ గారికి దిగువస్థాయి అధికారులు అప్‌లోడ్ చేశారు. కేటగిరీల విభజనలో జె.డి. ఆఫీస్ సిబ్బంది అవకతవకలకు పాల్పడి ఓవరేజ్ వారివి పంపించి వోవరేజ్ కాని వారివి ఓవరేజ్‌లో ఉంచేసినట్లు ఆరోపణలున్నాయి. పైఅధికారులు పరిశీలించవలసి ఉంది.

- డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

## ఇజ్రాయెల్‌కి పెనుశాపం

**అమెరికా** మీద సౌదీ, పాకిస్థాన్, ఈజిప్ట్,టార్కీ వంటి దేశాలు నమ్మకం కోల్పోయాయా అంటేఅవుననే సమాధానమే వస్తుంది. సౌదీ రక్షణ రంగ పరిశ్రమలు ఎక్కువగా ఉన్నప్పటికీ పాకిస్తాన్ దేశంలో అణుబాంబు ఉన్నప్పటికీ టర్కీ నాటో సభ్యత్వం ఉన్నప్పటికీ తన భయం అంత నాటో సహాయం అందిస్తుందా అని ఊగిసలాటలో ఉన్నది. ఇంకా పశ్చిమఆసియా సంక్షోభం అంత ఈఅపనమ్మకం కలిగించడానికి కారణం అయింది. అయితే ఈపరిస్థితి అంతా ఇజ్రాయల్‌కి పెను శాపం అవుతుంది. వెస్ట్ బ్యాంకులో ఉన్న అసాధారణ పరిస్థితి అంత ఇజ్రాయల్ మెడకు చుట్టుకుంటున్నది.

- భారత అవినాష్, జనగామ

## గ్రామాలలో జంతుబలిని నిషేధించాలి


గ్రామాలలో వీధులలో జంతు బలిని నిషేధించాలి. వర్షాకాలంలో జంతువులను వధించడం వలన జంతువు కళేబరాలు,వ్యర్థపదార్థాలను,రక్తం, మాంసం,ఎముకలు, కసరు, వంటి పదార్థాలు మురుగు వాసనతో అంటూ రోగాలు వస్తున్నాయి. జంతువులు బలిచేసే వారు ఆర్థికంగా లాభం పడుతున్నారు. కానీ చుట్టూ ప్రక్కల ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారు. కనుక తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య, హెల్త్ డిపార్ట్మెంట్, స్థానిక గ్రామ పంచాయతీ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో జంతు బలిని నిషేధం చేయాలి.

- కె. శ్రీనివాస్, వరంగల్

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి
ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

## 'వందేమాతరం' ఆలాపనతో పార్లమెంటు
# ఉభయసభలు నిరవధిక వాయిదా



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ప్రతిపక్షాల తీవ్ర నిరసనలు, ఆందోళనల నడుమ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిశాయి. గురువారం వందేమాతర గీతాలాపన అనంతరం లోక్‌సభను స్పీకర్ నిరవధికంగా వాయిదా వేశారు. చివరి రోజు సమావేశాలకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరయ్యారు. దాదాపు 18 నుంచి 19 రోజుల పాటు సాగిన ఈ సమావేశాలు ఎలాంటి అర్థవంతమైన చర్చలు లేకుండా, ప్రతిరోజూ వాయిదాలకే పరిమితం కావడం గమనార్హం. ప్రధాని నరేంద్ర మోడీ, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సహా సభ్యులంతా సభలో ఉండగా ఆరు చరణాల జాతీయ గీతాన్ని ఆలపించారు. వందేమాతరం ఆలాపన పూర్తయ్యాక లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది. రాజ్య సభ కూడా జాతీయ గేయంతోనే సమావేశాలను ముగించింది. పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం నమోదైంది. వందేమాతరానికి చట్టబద్ధ రక్షణ కల్పించిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. వర్షాకాల సమావేశాల్లో సభ లోపల, వెలుపల అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్రస్థాయిలో నిరసనలు చోటుచేసుకున్నాయి. ప్రతిపక్షాల తీరుపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన 30 యేళ్ల పార్లమెంటరీ జీవితంలో ఇంత బాధ్యతా రాహిత్యమైన ప్రతిపక్షాన్ని ఎప్పుడూ చూడలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు దేశంలోని తీవ్రమైన సమస్యలపై చర్చించకుండా ప్లకార్డులతో నినాదాలు చేస్తూ పారిపోతున్నాయని ఆరోపించారు. నీట్ పరీక్షలు, విద్యార్థుల ఆందోళన వంటి కీలక విషయాలపై చర్చకు ప్రభుత్వం

### ఖర్గే ప్రసంగించిన వేదిక శుద్ధిచేయడంపై రాజ్యసభలో రభస

వెంటనే సిద్ధంగా ఉందని, స్వయంగా హోం మంత్రి అమిత్ షా సమాధానాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా ప్రతిపక్షం వెనకడుగు వేస్తోందని స్పష్టం చేశారు. మరోవైపు పార్లమెంట్ ప్రాంగణంలోని మకర్ ద్వార్ వద్ద ఇండియా కూటమి ఎంపీలు నిరసనలు చేపట్టారు. గతనెల 20న విద్యార్థులపై జరిగిన చర్యలతో పాటు రామమందిర విరాళాల వ్యవహారంపై హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. చివరి రోజున కూడా హోం మంత్రికి వ్యతిరేకంగా విపక్షాల ప్రచారం కొనసాగగా, ఎన్డీయే, ప్రతిపక్షాలు పోటాపోటీగా నినాదాలు చేసుకోవడంతో పార్లమెంట్ ఆవరణ ఉద్రిక్తంగా మారింది.

**ఖర్గే సభావేదిక శుద్ధిచేయడంపై రాజ్యసభలో రభస...**

ఇదిలా ఉండగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ నిర్వహించిన ప్రదేశంలో శుద్ధీకరణ పేరుతో హోమం చేయడం రాజకీయ దుమారం రేపింది. ఈఅంశం గురువారం రాజ్యసభను కుదిపేసింది. ఖర్గే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. రాజ్యసభలో ఖర్గే మాట్లాడుతూ తన సభకు లక్షలాది మంది హాజరయ్యారని చెప్పారు. తాను ఏ మతం లేదా వర్గం గురించి మాట్లాడలేదన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైనే మాట్లాడానని తెలిపారు. అయినా తన ప్రసంగం తర్వాత వేదికకు శుద్ధి చేయడం ఏంటని ప్రశ్నించారు. ఎస్‌సిఎస్టీ కేసునమోదుచేసి విచారణచేయాలని డిమాండ్‌చేసారు. ఇది ప్రజా స్వామ్య పద్ధతేనా రాజ్యాంగాన్ని ఎలా కాపాడుతున్నారని నిలదీశారు. ఈ ఘటనను ఖండించిన రాజ్యసభ ఛైర్మన్ అంటరానితనం కంటే పెద్ద పాపం మరొకటి లేదని వ్యాఖ్యానించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖర్గే దళితుడు కావడంతోనే శుద్ధి చేశారని ఉత్తరాఖండ్ కాంగ్రెస్ అధ్యక్షుడు గణేశ్ గోదియాల్ ఆరోపించారు. బిజెపి రాష్ట్ర నేత ఖజన్ దాస్ స్పందించారు. ఖర్గే సభలో చేసిన కొన్ని నినాదాలు సనాతన వర్గాల మనోభావాలను దెబ్బతీశాయని చెప్పారు. రామ్‌లీలా మైదానం మత పరమైన ప్రాధాన్యం ఉన్న ప్రాంతమని తెలిపారు. శుద్ధి కార్యక్రమంతో బిజెపికి సంబంధం లేదని ఎన్డీయే పక్షనేత కేంద్రమంత్రి జెపినడ్డా స్పష్టం చేశారు. ఘటనపై విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు. ఈ ఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. బిజెపి ఇలాంటి చర్యలను సమర్థించదని స్పష్టం చేశారు.



# ఎర్రకోట పేలుళ్లు ఆల్‌ఖైదా పనే
## ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వెల్లడి

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో 2025 నవంబర్‌లో జరిగిన పేలుడికి అల్‌ఖైదా అనుబంధ సంస్థ అల్‌ఖైదా ఇన్ ద ఇండియన్ సబ్‌కాంటినెంట్ కారణమని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అధికారికంగా పేర్కొంది. ఈనెల 10న విడుదలైన యూఎన్‌ఎస్సీ విశ్లేషణాత్మక సహాయ, ఆంక్షల పర్యవేక్షణ బృందం తన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. గత యేడాది నవంబర్ 10న రాత్రి 7 గంటల సమయంలో ఎర్రకోట సమీపంలో కదులుతున్న హ్యుందాయ్ ఐ20 కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. కారును ఉమర్‌ఎనబీ నడిపినట్లు దర్యాప్తులో గుర్తించారు. అతడే ఆత్మాహుతి దాడికి పాల్పడి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ దాడిని తొలుత పాకిస్థాన్ కేంద్రంగా ఉన్న జైష్‌ఎమొహమ్మద్ అయి ఉంటుందని అనుమానించారు. ఓ సభ్య దేశం కూడా వరుస దాడులతో పాటు రెడ్‌ఫోర్ట్ పేలుడికి జెఇఎం కారణమని పేర్కొన్నట్లు యూఎన్‌ఎస్సీ నివేదిక తెలిపింది. తాజాగా ఎక్యూఐఎస్‌కు అధికారికంగా ఆపాదించడం ఈ కేసులో కీలక పరిణామంగా మారింది. 2014లో ఏర్పాటైన ఎక్యూఐఎస్ భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో అల్‌ఖైదా కార్యకలాపాలను విస్తరించేందుకు ఏర్పడిన ప్రాంతీయ అనుబంధ సంస్థ. పెద్ద ముఠాల కంటే చిన్న చిన్న చెదురుమదురు సెల్‌లుగా పనిచేస్తూ లాజిస్టిక్స్, ఆర్థిక నెట్‌వర్క్‌లను అభివృద్ధి చేసుకుంటోందని యూఎన్ ఎస్సీ నివేదిక పేర్కొంది. అల్‌ఖైదా, ఐఎస్‌ఐఎస్ అనుబంధ సంస్థల సామర్థ్యాలపై కూడా నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. రసాయన, జీవ ఆయుధాలపై ఆసక్తి ఉన్నప్పటికీ వాటిని తయారు చేయడంలో సాంకేతిక సవాళ్లు ఇప్పటికీ ఉన్నాయని తెలిపింది.

## ఆదాయానికి మించిన
# ఆస్తుల కేసు
### సుప్రీంకోర్టును ఆశ్రయించిన రాహుల్ గాంధీ




**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసును విచారించాలని అలహాబాద్ కోర్టు సిబిఐ, ఇడిని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ కేసును ఆగస్టు 17వ తేదీన చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, వీ మోహనతో కూడిన ధర్మాసనం విచారించనున్నది. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ ఆస్తులపై సిబిఐ ఇచ్చిన వివరణ పట్ల గతంలో అలహాబాద్ హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. విచారణకు చెందిన కొత్త అఫిడవిట్‌ను దాఖలు చేయాలని జూలై 20వ తేదీన లక్నో బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఇడి విచారణ సమయంలో ఆదాయానికి మించిన ఆస్తులకేసులో ఏవైనా డాక్యుమెంట్లు సేకరించారా అనికూడా హైకోర్టు ప్రశ్నించింది. కర్ణాటక నివాసి ఎస్ విఘ్నేశ్ సిసిర్ దాఖలు చేసిన రిట్ పిటీషన్ ఆధారంగా కోర్టు ఆదేశాలు ఇచ్చింది. రాహుల్ గాంధీకి ద్వంద్వ పౌరసత్వం ఉన్నట్లు కూడా గతంలో విఘ్నేశ్ ఓ పిల్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

## సున్సరి ఘర్షణల్లో పాక్ ఐఎస్ఐ హస్తం

**సున్సరి,నేపాల్, ఆగస్టు 13:** భారత్‌కు సరిహద్దున ఉన్న నేపాల్లోని సున్సరి జిల్లాలో జూలై 26న చోటుచేసుకున్న కోమల ఘర్షణల వెనుక పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సున్సరిలోని దేవ్గంజ్ గ్రామీణ పురపాలక పరిధిలోని కప్తాన్గంజ్ ప్రాంతంలో మతపరమైన జెండాలు, ఎక్కువ సౌండ్తో డీజే ప్లే చేయడంపై రెండు వర్గాలమధ్య మొదలైన చిన్నవివాదం తీవ్ర హింసాత్మకంగా మారింది. పరిస్థితి చేయిదాటడంతో భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో ఒకరు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈహింస ఇతర ప్రాంతాలకూ వ్యాపించడంతో యంత్రాంగం కర్ఫ్యూ విధించాల్సి వచ్చింది.గతనెల31 నాటికి ఈ ఘటనల్లో కనీసం ముగ్గురు మరణించగా, 25 మందికి పైగా గాయపడినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ ఘర్షణలపై నేపాల్ నిఘా సంస్థ ఆ దేశ హోం మంత్రిత్వ శాఖకు సమర్పించిన ప్రాథమిక నివేదికలో విదేశీ మత ప్రచారకుల కార్యకలాపాలు, సరిహద్దు ప్రాంతాల్లోని అనుమానాస్పద నెట్‌వర్క్‌పై సమగ్ర విచారణ జరపాలని సిఫార్సు చేసినట్లు సమాచారం. ఈ నివేదికలో పాకిస్థాన్‌మూలాలున్న మోలానా మహమ్మద్ ఇలియాస్ ఘుమాన్, ఖాట్మండు మసీదుఇమామ్ ముఫ్తీ అబుబకర్ కాస్మీలు సున్సరిలో పర్యటించినట్లు ప్రస్తావించారు. భారత సరిహద్దులోని సున్నితమైన జిల్లాల్లో విదేశీ మత పెద్దలు పర్యటించారని ఆరోపణలు వచ్చినప్పటికీ, వారి సమక్షానికీ ఈ హింసకూ నేరుగా సంబంధం ఉందనే విషయాన్ని అధికారులు అధికారికంగా ధృవీకరించలేదు.

## అకాలిదళ్ అధినేత బాదల్‌పై దాడి



**నాందేడ్, ఆగస్టు 13:** శిరోమణి అకాలీ దళ్ అధినేత, పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై మహారాష్ట్రలోని నాందేడ్‌లో దాడి జరిగింది. గురుద్వారా మాతా సాహిబ్ దర్శనం కోసం కుటుంబ సమేతంగా వెళ్లిన సమయంలో, ఓ నిహాంగ్ సిక్కు వ్యక్తి పదునైన ఆయుధంతో ఆయనపై హఠాత్తుగా విరుచుకుపడ్డాడు. అతడు కత్తితో దాడి చేయడంతో సుఖ్‌బీర్ సింగ్ బాదల్ చేతికి గాయాలయ్యాయి. ఆయన రక్షణగా ఉన్న సెక్యూరిటీ సిబ్బందిలో ఒకరికికూడా ఈ ఘటనలో గాయాలైనట్టు తెలు స్తోంది. దాడి జరిగిన వెంటనే జడ్‌ప్లస్ కేటగిరీ భద్రతా సిబ్బంది అప్రమత్తమై నిందితుడిని అడ్డుకున్నారు. అనంతరం గాయపడిన సుఖ్‌బీర్ బాదల్‌ను వెంటనే సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందిస్తు న్నారు. దాడికి పాల్పడిన నిహాంగ్ సిక్కు వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ వేగవంతం చేశారు.

## ప్యాకేజ్ ఫుడ్‌పై హెచ్చరిక లేబుళ్లు తప్పనిసరి

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** అధిక మొత్తంలో ఉప్పు, చక్కెర, కొవ్వు ఉండే ప్యాకేజ్డ్ ఆహార పదార్థాల ప్యాకెట్లపై ముందు భాగంలో హెచ్చరిక లేబుళ్లను తప్పనిసరి చేయడంలో జరుగుతున్న జాప్యంపై సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం, ఎఫ్‌ఎస్‌ఎస్‌ఎఐపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మీరు చేయలేకపోతే, మేమే అమలు చేసేలా చూస్తాం అంటూ గట్టి హెచ్చరిక జారీ చేసింది. ఈ విషయంలో తుది నిర్ణయం తెలియజేయడానికి కేంద్రానికి రెండు వారాల గడువును మంజూరు చేసింది. జస్టిస్ జె.బి. పార్దీవాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఈ అంశంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించింది. ఇది ప్రజల, ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యానికి సంబంధించిన కీలకమైన అంశమని, కార్పొరేట్ సంస్థల ఒత్తిడికి తలొగ్గి నిర్ణయాలు తీసుకోవద్దని ధర్మాసనం స్పష్టం చేసింది.

## అధికమొత్తం యుపిఐ లావాదేవీలపై
# ఎండిఆర్ విధింపు




**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** యుపిఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్‌ను మళ్లీ అమలు చేసే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. అన్ని లావాదేవీలపై కాకుండా అధిక విలువ కలిగిన కొన్ని యుపిఐ చెల్లింపులు లేదా నిర్దిష్ట వ్యాపారులకే ఎండిఆర్ విధించే అవకాశం ఉంది. మరోవైపు ప్రభుత్వ ప్రోత్సాహకాలను దశలవారీగా తగ్గించే టియర్డ్ ఇన్సెంటివ్ విధానాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ పార్లమెంటరీ కమిటీకి తెలిపింది. యుపిఐ వ్యవస్థను దీర్ఘకాలం స్థిరంగా కొనసాగించడంతో పాటు ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గించేందుకు ఈ రెండు మార్గాలను పరిశీలిస్తున్నట్లు ఆర్థిక సేవల విభాగం వెల్లడించింది. అధిక పరిమితి దాటిన లావాదేవీలు లేదా కొన్ని వర్గాల వ్యాపారులకు ఎండిఆర్ పునరుద్ధరించే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపింది.
ప్రస్తుతం యుపిఐ లావాదేవీలపై ఎండిఆర్ లేదు. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు 2020 జనవరి నుంచి కేంద్రం ఈ ఛార్జీని రద్దు చేసింది. అంతకుముందు వ్యాపారుల యూపిఐ లావాదేవీలపై గరిష్ఠంగా 0.30శాతం ఎండీఆర్ ఉండేది. యుపిఐ లావాదేవీలకు ప్రోత్సాహకంగా కేంద్రం రూ.2వేల కోట్లు కేటాయించింది. అయితే పరిశ్రమ అంచనా ప్రకారం యుపిఐ వ్యవస్థ నిర్వహణకు రూ.20,700 కోట్ల వరకు ఖర్చవుతోంది. ప్రస్తుత ప్రభుత్వ ప్రోత్సాహకం పరిశ్రమ వాస్తవ ఖర్చులో కేవలం 11 శాతానికే సరిపోతుందని పార్లమెంటరీ కమిటీ పేర్కొంది. పరిహారం తగినంతగా లేకపోతే సైబర్ సెక్యూరిటీ, మోసాల నిరోధం, చెల్లింపు నెట్‌వర్క్ మౌలిక వసతులపై కీలక పెట్టుబడులపై ప్రభావం పడొచ్చని కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. యుపిఐ వినియోగం మరింత భారీగా పెరగనున్నట్లు కమిటీ తెలిపింది. నెలకు 150 బిలియన్ లావాదేవీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. మరో 60 కోట్ల మంది కొత్త వినియోగదారులు యుపిఐలో చేరొచ్చని అంచనా వేసింది. పార్లమెంటు ఆమోదించిన పన్నులు, ఇతర చట్టాల సవరణ బిల్లు 2026తో కొన్ని ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాలకు ఛార్జీల నుంచి చట్టపరమైన రక్షణ కొనసాగించేలా ప్రభుత్వం మార్గం ఏర్పడింది. యుపిఐపై ఎండిఆర్ విధించేందుకు ప్రభుత్వం ఇప్పటివరకు అనుమతించలేదు.

## రేవణ్ణ మొబైల్‌లో 90కిపైగా నీలిచిత్రాలు



**బెంగళూరు, ఆగస్టు 13:** అత్యాచారం కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న జెడిఎస్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు చెందిన బ్యారక్‌లో దొరికిన మొబైల్ ఫోన్‌లో భారీగా పోర్న్ కంటెంట్ ఉన్నట్లు సమాచారం. బెంగళూరులోని అగ్రహార కేంద్ర కారాగారంలో సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ (సిసిబి) నిర్వహించిన ఆకస్మిక సోదాల్లో ఈ ఫోన్ బయటపడింది. అందులో సుమారు 80 నుంచి 90 పోర్న్ వీడియోలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలను ఉటంకిస్తూ వార్తలు వెలువడ్డాయి. తక్కువ దుస్తుల్లో ఉన్న మహిళల ఫొటోలకు సంబంధించిన వార్తాపత్రిక కటింగ్స్ కూడా ఫోన్‌లో ఉన్నట్లు సమాచారం. ఈ ఫోన్‌లో ఎక్కువగా భారతీయ పోర్న్ వీడియోలు ఉన్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఫోన్‌ను అధికారులు ఫోరెన్సిక్ పరీక్షలకు పంపారు. వీడియోలు ఎప్పుడు డౌన్‌లోడ్ అయ్యాయి ఫోన్‌ను ఎవరు ఉపయోగించారు అందులో మరిన్ని ఫైళ్లు ఉన్నాయా అనే అంశాలను ఫోరెన్సిక్ నిపుణులు పరిశీలించనున్నారు. సిసిబి అధికారులు జైలులో నాలుగు నుంచి ఐదు గంటల పాటు సోదాలు నిర్వహించారు. హైప్రొఫైల్ ఖైదీల బ్యారక్‌లతో పాటు హై సెక్యూరిటీ జైలులోనూ తనిఖీలు చేశారు. రేవణ్ణ బ్యారక్‌లో మొబైల్ ఫోన్‌తోపాటు పెన్‌డ్రైవ్, ఛార్జర్ కూడా లభించినట్లు జైలు అధికారులు తెలిపారు. ఇతర నిషేధిత వస్తువు లేవీ దొరకలేదని పేర్కొన్నారు. ఫోన్ బయటపడటంతో జైలు అధికారులపై చర్యలు మొదలయ్యాయి. నిషేధిత ఫోన్ జైలులోకి ఎలా చేరింది బ్యారక్‌లోకి ఎలావెళ్లింది అనే అంశాలపై శాఖా పరమైన విచారణకు ఆదేశించారు. ఫోన్‌లోని సిమ్ వినియోగం పైనా అధికారులు దృష్టి పెట్టారు. రేవణ్ణ ఫోన్‌లోని ఎయిర్‌టెల్ సిమ్‌ను ఆంధ్రప్రదేశ్‌లో యాక్టివేట్ చేసినట్లు సమాచారం. ఇతర రాష్ట్రాల్లో యాక్టివేట్ చేసిన సిమ్‌లు జైలు సిగ్నల్ జామర్లను తప్పించుకుని పనిచేస్తున్నట్లు ఇటీవల ఫోన్ స్వాధీనం చేసుకున్న ఘటనల్లో గుర్తించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

## రూ.10.74 కోట్ల డిజిటల్ అరెస్ట్ మోసం
### సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ అరెస్ట్



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** డిజిటల్ అరెస్ట్ పేరుతో ఓ వృద్ధుడిని మోసం చేసి రూ.10 కోట్లకు పైగా కాజేసిన కేసులో కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌ను పుణే పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిని ఛత్రపతి శంభాజీనగర్‌కు చెందిన రోహన్ జాధవ్‌గా గుర్తించారు. పోలీసులు అతని బ్యాంకు ఖాతాలు, ఇతర ఆర్థిక వనరులను స్తంభింపజేయడంతో అతను కోర్టులో లొంగిపోయినట్లు అధికారులు తెలిపారు.ఈ యేడాది జనవరిలో ఈ ఘటన జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. కొందరు మోసగాళ్లు సిబిఐ అధికారులుగా నటిస్తూ వృద్ధుడిని సంప్రదించారు. ఓ కేసులో ఆయన నిందితుడిగా ఉన్నారని, డిజిటల్ అరెస్ట్ చేస్తామని బెదిరించారు. చట్టపరమైన చర్యల నుంచి తప్పించుకోవాలంటే వివిధ బ్యాంకు ఖాతాల్లోకి డబ్బు బదిలీ చేయాలని సూచించారు. దీంతో బాధితుడు మొత్తం రూ.10.74 కోట్లు పలు ఖాతాలకు బదిలీ చేశాడు. అనంతరం తాను మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించాడు.కేసు దర్యాప్తులో భాగంగా నిందితుల్లో ఒకరు ఎటిఎం నుంచి డబ్బు ఉపసంహరించుకోవడంతో పోలీసులు అతని ఆచూకీని గుర్తించారు. ఈ క్రమంలో హర్షద్ సుభాష్ ధంతోలే, సమర్థ్ సురేశ్ దేశ్‌ముఖ్, అమర్ శివాజీ అట్టార్గిలను అరెస్ట్ చేశారు.దర్యాప్తులో ధంతోలే కీలక విషయాలు వెల్లడించాడు. తాను ఎటిఎం నుంచి తీసుకున్న డబ్బును రోహన్ జాధవ్‌కు ఇచ్చినట్లు తెలిపాడు. అప్పటికే జాధవ్ పరారీలో ఉన్నాడు. విచారణలో జాధవ్ మోసపూరితంగా పొందిన రూ.10.74 కోట్లను ఏకంగా 5,436 బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసినట్లు పోలీసులు గుర్తించారు.అలాగే జాధవ్‌కు హాంకాంగ్‌లోని కొందరువ్యక్తులతో టెలిగ్రామ్‌యాప్ ద్వారా సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. వారితో తరచూ వీడియో కాల్స్‌లో మాట్లాడేవాడని పోలీసులు తెలిపారు. డిజిటల్ క్రిప్టోకరెన్సీ ద్వారా హాంకాంగ్‌లోని తన నిర్వాహకులతో ఆర్థిక లావాదేవీలు జరిపేవాడని, భారత్ నుంచి విదేశీ కరెన్సీకి డబ్బు బదిలీ చేసినందుకు భారీగా కమీషన్లు పొందేవాడని పోలీసులు పేర్కొన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గాఉన్న జాధవ్ సెలబ్రిటీ మేనేజ్‌మెంట్ రంగంలోనూ పనిచేసేవాడని అధికారులు తెలిపారు. అతనిపై రెండు కేసులు నమోదయ్యాయి.

## ప్రైరైడ్ టిప్స్ తక్షణమే తొలగించాలి
### కేంద్రం ఆదేశాలు



**న్యూఢిల్లీ,ఆ గస్టు 13:** ఉబర్, ఓలా, ర్యాపిడో లాంటి రైడ్ హెయిలింగ్ యాప్స్‌లో ప్రయాణికులు ముందస్తుగా టిప్స్ చెల్లించాల్సిన అవసరం తప్పింది. ఈ ఒరవడికి చెక్ పెడుతూ కేంద్రం తాజాగా ఆదేశాలు జారీచేసింది. ప్రీ రైడ్ టిప్స్ ఆప్షన్‌ను తక్షణం తొలగించాలని రైడ్ హెయిలింగ్ యాప్స్‌కు కేంద్రం స్పష్టంచేసింది. ప్రీ రైడ్ టిప్స్‌తో త్వరగా రైడర్ వచ్చే అవకాశం ఉందన్న భావన కలిగించి ప్రయాణికుల నుంచి అదనపు డబ్బు తీసుకోరాదని కేంద్రం ఆదేశించింది. మోటార్ వెహికిల్ అగ్రిగేటర్ మార్గదర్శకాలకు వ్యతిరేకంగా ఉన్న అడ్వాన్స్ టిప్, చూజ్ యాన్ యాడాన్, క్వికర్ రైడ్ కన్ఫర్మేషన్ వంటి ప్రీరైడ్ టిప్ ఆప్షన్స్‌ను తొలగించాలని కేంద్రం తన ఆదేశాల్లో పేర్కొన్నది. ప్రీరైడ్ టిప్ ఇస్తే డ్రైవర్ తమ అభ్యర్థనను త్వరగా ఆమోదిస్తారన్న భావన యూజర్లలో కలుగుతున్నదని పేర్కొన్నది. ఈ మార్గదర్శకాల ప్రకారం ప్యాసింజర్లు స్వచ్ఛందంగా, అదీ ప్రయాణం ముగిసిన తరువాతే టిప్ చెల్లించాలి. త్వరగా క్యాబ్ బుకింగ్ జరుగుతుందన్న భావనతో టిప్స్ ముందస్తుగా చెల్లించే పరిస్థితి ఉండకూడదు. ఇక ప్యాసింజర్ టిప్ మొత్తం డ్రైవర్‌కే బదిలీ చేయాలి. ఓలా, ఉబర్ వంటి వాహన అగ్రిగేటర్‌లు ఇందులో ఎలాంటి వాటా స్వీకరించకూడదు. గతంలో సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ కూడా ఇదే తరహా ఆదేశాలు జారీచేసింది. త్వరగా రైడ్ బుక్ అవుతుందన్న భావన కలిగించి ప్రయాణికుల నుంచి ముందస్తుగా టిప్స్ వసూలు చేయొద్దని పేర్కొంది. ఈ నేపథ్యంలో కేంద్రం ఈ తీరుకు శాశ్వతంగా ఫుల్ స్టాప్ పెట్టింది.

# సంక్షిప్త వార్తలు

### నాకు ముప్పందన్నారు.. అందుకే విమానం మారా: ట్రంప్



**వాషింగ్టన్, ఆగస్టు 13:** గత నెలలో తుర్కియే పర్యటన ముగిశాక తనకు ముప్పుందన్న హెచ్చరికల నేపథ్యంలో ఎయిర్‌ఫోర్స్ వన్ నుంచి గుట్టుచప్పుడు కాకుండా తప్పించుకుని మరో విమానంలో అమెరికా చేరుకున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ వెల్లడించారు. అయితే ఈ బెదిరింపులకు తానేమీ భయపడలేదని స్పష్టం చేశారు. ఎయిర్‌పోర్టు క్యాటరింగ్ కంటైనర్‌లో దాక్కుని వేరే విమానంలోకి మారి అమెరికాకు ప్రయాణమవడం, అటుపై ఎయిర్‌ఫోర్స్ వన్ విమానాన్ని తప్పుదోవ పట్టించే డెకాయ్‌గా పంపిన ఘటనను ట్రంప్ తేలిగ్గా తీసుకున్నారు. అలాగే ఆ సమయంలో తన అధికారిక విమానంలో ప్రయాణించిన శ్వేతసౌధం అధికారులు, భద్రత-సహాయ సిబ్బంది, విలేకరులకు ఎదురయ్యే ప్రమాదాన్ని తక్కువ చేసి చూపారు. 'నేను వేరే విమానంలో ప్రయాణించాలని వారు కోరుకున్నారు. అక్కడ ఏదో ఓ ముప్పు ఉందని ఊహించా. అయితే దాని గురించి ఆరా తీయలేదు. నాకు చాలా ముప్పులు ఎదురవుతుంటాయి' అని ట్రంప్ ఒహాయోలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని వచ్చిన తర్వాత విలేకరులకు తెలిపారు.

### యుఎస్‌లో 'ఇండియా డే' అధికారిక గుర్తింపు

**వాషింగ్టన్, ఆగస్టు 13:** భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమెరికాలోని అనేక రాష్ట్రాలు ఇండియా డే వేడుకలకు సిద్ధమవుతున్నాయి. ఆగస్టు 15ను ఇండియా డేగా ప్రకటిస్తూ ఇటీవల కాలంలో పలు రాష్ట్రాలు అధికారిక ప్రకటన విడుదల చేశాయి. తాజాగా డెలావేర్ రాష్ట్రం కూడా 'ఇండియా డే'ను అధికారికంగా ప్రకటించింది. అంతకుముందు, న్యూయార్క్, న్యూజెర్సీ, మాసాచుసెట్స్ రాష్ట్రాల ప్రభుత్వాలు ఆగస్టు 15న ఇండియా డేను అధికారికంగా జరుపుకోవాలని నిర్ణయించాయి. రాష్ట్రంలో భారతీయ సంతతి ప్రజల భాగస్వామ్యంతో డెలావేర్ తనకంటూ ప్రత్యేకతను సంతరించుకుందని రాష్ట్ర గవర్నర్ మ్యాథ్యూ మేయర్ తాజాగా తెలిపారు. విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు అనుసరించే ప్రజలు రాష్ట్రాన్ని మరింత బలోపేతం చేశారని వ్యాఖ్యానించారు. భారత సంతతి వారు తమ నైపుణ్యాలు, నాయకత్వం, సేవాతత్పరతతో రాష్ట్రాన్ని సుసంపన్నం చేశారని ప్రశంసించారు.

### పాక్‌లో 62 మంది ఉగ్రవాదులు హతం

**ఇస్లామాబాద్, ఆగస్టు 13:** పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా రాష్ట్రంలోని రెండు జిల్లాల్లో 36 గంటలపాటు నిఘా సమాచారం ఆధారంగా జరిపిన వరుస ఆపరేషన్‌లలో 60 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారని భద్రతా అధికారులు తెలిపారు. దేశ వాయువ్య ప్రాంతంలోని ఉత్తర వజీరిస్తాన్, బన్నూ జిల్లాల్లో ఈ ఆపరేషన్లు జరిగాయి. ఉత్తర వజీరిస్తాన్‌లో మంగళవారం ఉదయం నుంచి ప్రారంభించిన ఆపరేషన్లలో నలుగురు కీలక కమాండర్లతో సహా 52 మంది ఉగ్రవాదులు హతమయ్యారని, బన్నూలో జరిగిన పలు ఆపరేషన్‌లలో 10 మంది ఉగ్రవాదులు హతమవ్వగా 16 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. ఉత్తర వజీరిస్తాన్‌లో ఫిత్నా అల్-ఖవారిజ్ మిలిటెంట్లపై లక్షిత దాడికి ముందు భద్రతా దళాలు అనుమానిత ప్రాంతాలపై నిఘాను కట్టుదిట్టం చేశాయి.

### ఆర్జీకర్ వైద్యురాలి కేసులో టిఎంసి మాజీ ఎమ్మెల్యే అరెస్టు

**కోల్‌కత్తా, ఆగస్టు 13:** ఆర్జీకర్ హత్యాచార బాధితురాలి మృతదేహాన్ని అత్యవసరంగా దహనం చేసిన వ్యవహారంలో టిఎంసి మాజీ ఎమ్మెల్యే నిర్మల్ ఘోష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం ఒడిశాలో ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. సాక్ష్యాలను ధ్వంసం చేయడం, నేరపూరిత కుట్ర, ఒక వ్యక్తిని వారి ఇష్టానికి వ్యతిరేకంగా పని చేసేలా బలవంతం చేయడం వంటి ఆరోపణలపై పానిహతి మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదైనట్లు వెల్లడించారు. 2024 ఆగస్ట్ 9న కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో రాత్రి విధుల్లో ఉన్న 31 యేళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్ అనుమానాస్పదంగా మరణించింది. ఆమెపై అత్యాచారానికి పాల్పడి హత్య చేసినట్లు వచ్చిన ఆరోపణల కేసుపై సిబిఐ దర్యాప్తు చేస్తున్నది. ప్రధాన నిందితుడికి ట్రయిల్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్షవిధించింది. అయితే ఈ సంఘటన జరిగిన రెండేళ్ల తర్వాత బాధితురాలి తండ్రి తాజాగా సోమవారం ఖర్దాహా పోలీస్ స్టేషన్లో కొత్తగా ఫిర్యాదు చేశారు. తన కుమార్తె మృతదేహాన్ని హడావిడిగా దహనం చేయడంలో బలవంతం చేసిన ముగ్గురిలో టీఎంసీ మాజీ ఎమ్మెల్యే నిర్మల్ ఘోష్ కూడా ఉన్నారని ఆయన ఆరోపించారు. దీంతో పోలీసులు కొత్తగా కేసు నమోదు చేశారు.

## ఎన్యూమరేషన్ ఫారాలపై మోసపూరిత సందేశాలు వస్తే ఫిర్యాదు చేయండి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు13:** ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా (ఇసిఐ) పేరుతో ఓటర్లకు మోసపూరిత సందేశాలు వస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) దృష్టికి వచ్చింది. ఎన్నికల గుర్తింపు కార్డులు, ఎన్యూమరేషన్ (నమోదు) ఫారమ్‌లలోని వివరాలు సరిపోలడం లేదని, అందువల్ల వారి ఎన్యూమరేషన్ ఫారమ్‌లు తిరస్కరించబడ్డాయని ఆ సందేశాలు పేర్కొంటున్నాయి. ఒక నంబర్‌కు కాల్ చేయమని లేదా వాట్సాప్ ద్వారా పంపిన లింక్ ద్వారా ఫారమ్‌ను నింపి, నెట్ బ్యాంకింగ్ లేదా క్రెడిట్/డెబిట్ కార్డ్ ద్వారా రూ. 5/ చెల్లించమని వారు కోరుతున్నారు. అలాగే లాగిన్ వివరాలు, పాస్‌వర్డ్, సివివి నంబర్, ఎటిఎం పిన్ వంటి బ్యాంక్ వివరాలను కూడా అడుగుతున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి కార్యాలయం గురువారం స్పందిస్తూ ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా (ఇసిఐ లేదా తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి (సిఈఓ) కార్యాలయం ఎటువంటి సందేశాలను పంపవని స్పష్టం చేసింది. ఇసిఐ లేదా సిఈఓ పేరుతో వచ్చే ఇటువంటి మోసపూరిత సందేశాలు, కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఓటర్లకు సూచించింది. వాటికి స్పందించవద్దని ఓటర్లకు స్పష్టం చేసింది. ఒకవేళ అటువంటి సందేశాలు లేదా కాల్స్ వస్తే, వారు సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొంది.

## 31 వరకు అగ్రిసెట్ దరఖాస్తు దాఖలు గడువు పొడిగింపు

### అగ్రివర్సిటీ ఉపకులపతి అల్దాస్ జానయ్య

**హైదరాబాద్ (అత్తాపూర్), ఆగస్టు 13, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ తెలం గాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అగ్రిసెట్, అగ్రి ఇంజినీరింగ్ సెట్-2026కు దరఖాస్తులు దాఖలు చేసుకునే గడువు పొడిగించినట్లు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. ఆసక్తి, అర్హతలు కల అభ్యర్థులు ఈ నెల 31 వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు దాఖలు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. వ్యవసాయ డిప్లమా, వ్యవసాయ ఇంజినీరింగ్ డిప్లమా కోర్సులు పూర్తి చేసుకుని బిఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్, బిటెక్ (అగ్రికల్చరల్ ఇంజినీరింగ్) కోర్సులలో ప్రవేశం పొందాలని కోరుకునే వారు ఈ అగ్రిసెట్, అగ్రి ఇంజినీరింగ్ సెట్-2026 రాయాల్సి ఉంటుందని ఆయన వివరించారు. పూర్తి వివరాలు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో చూడవలసిందిగా ఆయన సూచించారు.

## కెసిఆర్ బావమరిది శ్రీనివాస్‌రావు కన్నుమూత

### సుచిత్ర నివాసానికి వెళ్లిన కెటిఆర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి

### కుటుంబసభ్యులకు పరామర్శ

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), ఆగస్టు 13, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బావమరిది శ్రీనివాస్‌రావు కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సికిందరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం తుదిశ్వాస విడి చారు. శ్రీనివాస్‌రావు మృతితో కుటుంబసభ్యులు, బంధువులు, సన్నిహితుల్లో విషాదం నెలకొంది. శ్రీనివాస్‌రావు భౌతికకాయాన్ని యశోద ఆసుపత్రి నుంచి సుచిత్రలోని ఆయన నివాసానికి కుటుంబసభ్యులు తరలించారు. మృతి వార్త తెలుసుకున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సుచిత్రలోని నివాసానికి చేరుకున్నారు.


శ్రీనివాస్‌రావు (ఫైల్)

ఆయనతోపాటు ఎమ్మెల్యే మల్లారెడ్డి, పలువురు బిఆర్ఎస్ నాయకులు అక్కడికి చేరుకుని శ్రీనివాస్‌రావు కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కెటిఆర్ కుటుంబసభ్యులను ఓదార్చి, శ్రీనివాస్‌రావు మృతిపట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి ఈ కష్ట సమయంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. శ్రీనివాస్‌రావు మృతి విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో ఉన్న కెసిఆర్ కూడా అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించినట్లు సమాచారం.

## ఆదివాసీ హక్కుల కోసం రాహుల్‌గాంధీ అలుపెరగని పోరాటం: ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** ఆదివాసీ హక్కుల కోసం రాహుల్ గాంధీ అలుపెరగని పోరాటం చేస్తున్నారని కేంద్రం లో నెక్స్ అధికారం లోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ నే ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ అన్నారు. సిఎల్‌పిలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ట్రైబల్స్ డే రోజు ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరుపుకున్నామనీ ఆదివాసుల కోసం కష్టపడిన ఆదివాసీలకి అవార్డు లు కూడా ఇచ్చామనీ తెలిపారు. బిజెపి అధికారం లోకి వచ్చిన తర్వాత ఆదివాసీలను వనవాసీలు అంటున్నారనీ కొందరు పెద్ద స్థాయిలో ఇతర పార్టీ లో ఉన్న నాయకులు కూడా ఆదివాసీలని మర్చిపోతున్నారనీ ఎంత పెద్ద స్థాయికి వెళ్లిన ఎక్కడి నుండి వచ్చాం అనే విషయం మర్చిపోవద్దు అని ఆయన అన్నారు. ఆదివాసీల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారనీబిజెపి అధికారం లోకి వచ్చిన తర్వాత ఆదివాసీల కోసం ఏమి చెయ్యలేదు అని ఆవేదన చెందారు. కొన్ని అది ఆదివాసుల జనవాసాలను తండాలను కాల్చివేసి మైనింగ్ కి అదానీ కి కట్టబెడుతుందనీ ఆరోపించారు. బిజెపి పాలకులు కొందరు ఆదివాసీలని నక్షలేట్లు అని అరెస్ట్ చేస్తున్నారనీ విమర్శించారు.ఆదివాసిలా హక్కుల కోసం కాంగ్రెస్ చారిత్రాత్మక పోరాటం చేసిందని తెలిపారు.

## ఇ-మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ కేటాయింపుల్లో పారదర్శకత

### కొండల్‌రెడ్డికి కంపెనీలో ఒక్క షేర్ కూడా లేదు: ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 13,ప్రభాతవార్త:** రావిర్యాల-మహేశ్వరం ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌లో భూకేటాయింపులపై బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని భువనగిరి ఎంపి ఛామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. గురువారం ఢిల్లీలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.2007లోనే ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ కోసం సుమారు 590 ఎకరాల భూమిని కేటాయించారని ఛామల తెలిపారు. భూకేటాయింపుల ప్రక్రియను సిసిఐఎస్‌డిఎం వంటి కన్సల్టేటివ్ కమిటీ పరిశీలిస్తుందని, ఇందులో తెలంగాణ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్,జి హెచ్ఎంసి, హెచ్ఎండిఏ తదితర విభాగాల అధికారులు ఉంటారని చెప్పారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం కమిటీ నిర్ణయం తీసుకుంటుందని, ముఖ్యమంత్రి లేదా మంత్రులకు ప్రత్యక్షంగా భూముల కేటాయింపు చేసే అధికారం లేదని స్పష్టం చేశారు.2014 నుంచి 2023 వరకు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 54 కంపెనీలకు సుమారు 345 ఎకరాల భూమి కేటాయించారని ఛామల పేర్కొన్నారు. ఎకరానికి రూ.30 లక్షల నుంచి రూ.89 లక్షల వరకు వివిధ ధరలకు కేటాయింపులు జరిగాయని తెలిపారు. టెస్సాక్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సంస్థకు భూకేటాయింపుపై బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలను కూడా చామల ఖండించారు. సంస్థ 2024 డిసెంబర్‌లో సుమారు ఐదు ఎకరాల భూమి కోసం దరఖాస్తు చేసిందని, దాదాపు ఏడాది పాటు ప్రక్రియ కొనసాగిన అనంతరం 2025 డిసెంబర్‌లో ఎకరానికి రూ.1.50 కోట్ల చొప్పున కేటాయింపు జరిగిందని తెలిపారు. 2024లో సంస్థ దరఖాస్తు చేసిన సమయంలోనూ, 2025లో భూకేటాయింపు జరిగిన సమయంలోనూ కొండల్‌రెడ్డి కంపెనీ డైరెక్టర్, మేనేజింగ్ డైరెక్టర్ లేదా సభ్యుడు కాదని స్పష్టం చేశారు. 2026 మార్చిలోనే ఆయన సంస్థ అడ్వైజరీ బోర్డులో గౌరవ సలహాదారుగా చేరారని తెలిపారు. అడ్వైజరీ బోర్డు పదవి కంపెనీ యాజమాన్యాన్ని సూచించదని, దానికి రోజువారీ వ్యాపార కార్యకలాపాలు లేదా ఆర్థిక లావాదేవీలతో సంబంధం ఉండదని ఛామల అన్నారు. కొండల్‌రెడ్డికి కంపెనీలో ఒక్క షేర్ లేదని, ఆయన కుటుంబసభ్యులకు కూడా కంపెనీలో వాటాలు లేవన్నారు.

## విద్వేషాలను నిరోధించేలా చట్టం రూపకల్పన

### హేట్ స్పీచ్ సెలెక్ట్ కమిటీలో చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,ఆగస్టు 13,ప్రభాతవార్త:** భావప్రకటన స్వేచ్ఛకు ఎంతో ప్రాధాన్యత ఉందని, అదే సమయంలో ఒకరి స్వేచ్ఛ మరొకరి గౌరవానికి, భద్రతకు, సామాజిక సామరస్యానికి భంగం కలిగించకుండా ఉండేలా చూడటం కూడా మనందరి బాధ్యత అని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ హేట్ స్పీచ్ సెలెక్ట్ కమిటీ సమావేశం చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో గురువారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో రెండవ సమావేశం జరిగింది. సమావేశంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, కోవా లక్ష్మీ, మాణిక్ రావు, అబ్దుల్ బలాలతోపాటు శాసన సభ కార్యదర్శి తిరుపతి, హోంశాఖ, లా సెక్రటరీ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కులం, మతం, ప్రాంతం, భాష, వర్గం లేదా ఇతర సామాజిక అంశాల ఆధారంగా ద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రసంగాలు సమాజంలో ఉద్రిక్తతలకు దారితీయవచ్చని, అలాంటి ప్రసంగాల వల్ల శాంతిభద్రతలకు మాత్రమే కాకుండా సామాజిక ఐక్యతకు కూడా నష్టం కలిగే అవకాశం ఉంటుందన్నారు.
ఈ నేపథ్యంలో హేట్ స్పీచ్‌ను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సమగ్రంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. చట్టపరమైన అంశాలతోపాటు ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనలు, వాటి అమలులో ఎదురవుతున్న సమస్యలు, పోలీసు ఇతర అధికార యంత్రాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంలో ప్రజల భావప్రకటన హక్కును గౌరవిస్తూనే, ద్వేషాన్ని ప్రోత్సహించే, ప్రజల మధ్య విద్వేషాలను పెంచే చర్యలను నిరోధించే విధంగా సమతుల్యమైన విధానాన్ని రూపొం దించాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా విస్తృతమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో హేట్ స్పీచ్ వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. హేట్ స్పీచ్‌పై ఫిర్యాదులు వచ్చినప్పుడు వాటిని పరిశీలించే విధానం, ఆధారాల సేకరణ, బాధ్యతను నిర్ధారించడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడం వంటి అంశాల్లో స్పష్టమైన మార్గదర్శకాలు చూడాలని, ఈ కమిటీ రాజకీయాలకతీతంగా, అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాల్సి ఉంటుందన్నారు.
ఎవరైనా ఏ పార్టీకి చెందిన వారైనా, ఏ వర్గానికి చెందిన వారైనా చట్టం ముం దు సమానమే అన్న సూత్రాన్ని కాపాడాలన్నారు. ఎవరి భావప్రకటన స్వేచ్ఛ ను అడ్డుకోవడం ప్రభుత్వ ఉద్దేశం కాదని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, సమాజంలో శాంతి, సామరస్యం, పరస్పర గౌరవాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు.

## ఎమ్మెల్సీలకు ప్రోటోకాల్ పాటించకపోతే చర్యలు

### ప్రివిలేజ్, అస్యూరెన్స్, ప్రతుల వితరణ కమిటీలను ప్రారంభించిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు13:**తెలంగాణ శాసన మండలి ప్రివిలేజిస్ (విశేషాధికార) కమిటీ, ప్రభుత్వ హామీల కమిటీ, సభలో ప్రతుల వితరణ కమిటీల ప్రారంభోత్సవ సమావేశం గురువారం తెలంగాణ శాసన మండలి కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, దండే విఠ్ఠల్, చల్లా వెంకట్రామిరెడ్డి, కోటిరెడ్డి, నవీన్ కుమార్, నెల్లికంటి సత్యం , శంకర్ నాయక్, భాను ప్రసాద రావు, తాతా మధు, రవీందర్ రావు, శాసన మండలి సెక్రెటరీ డా. వి. నరసింహా చార్యులు, శాసన సభ సెక్రెటరీ ఆర్. తిరుపతి, తదితరులు పాల్గొన్నారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ కమిటీలు శాసన సభలకు వెన్నెముక వంటివని ఆయన తెలిపారు. తెలంగాణ శాసన సభ కమిటీలల్లో చురుకుగా పని చేస్తే మేధస్సు, అనుభవం పెరుగుతుందని ఆయన చెప్పారు. కమిటీలో సభ్యులుగా ఉండటం బాధ్యతగా భావించాలని, అలసత్వం వహించవద్దని ఆయన వివరించారు. గతంలో తాను మూడు పర్యాయాలు పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు వివిధ పార్లమెంట్ కమిటీలల్లో సభ్యునిగా పని చేశానని, ఆ అనుభవం ఎంతో మేలు చేసిందని వివరించారు. కమిటీ ఛైర్మన్‌లు, సభ్యులు స్టడీ టూర్‌లు నిర్వహించి, మెరుగైన సేవలను చట్టసభలకు అందించాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. ప్రోటోకాల్ విషయంలో ఎమ్మెల్సీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, లేకుంటే ప్రివిలేజ్ కమిటీ ద్వారా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ శాసన మండలిలో కమిటీలు నియమించుకోవడం శుభపరిణామం అన్నారు. సభ మర్యాదలను, గౌరవాన్ని కాపాడే విధంగా కమిటీలు పని చేయాలని తెలిపారు. కమిటి సభ్యులందరిని కలుపుకుని వెళుతూ తన కర్తవ్యాన్ని నిర్వహిస్తానని స్పష్టం చేశారు.

## భూసేకరణలో అవకతవకలు జరిగితే ఆధారాలతో నిరూపించాలి

### బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల విమర్శలకు మంత్రి వాకిటి శ్రీహరి కౌంటర్



**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణలో అక్రమాలు జరుగుతున్నాయంటూ మాజీ ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను మంత్రి వాకిటి శ్రీహరి తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ గురువారం విలేఖరులతో మాట్లాడుతూ ఆధారాలు లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఆరోపణలు చేయడం సరికాదని, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునేందుకు రాజకీయ దుష్ప్రచారం చేయొద్దని ఆయన స్పష్టం చేశారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసేకరణలో నకిలీ పాసు పుస్తకాలు, బోగస్ పట్టాలు సృష్టించి అక్రమంగా పరిహారం చెల్లిస్తున్నారని ఆరోపిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు అందుకు సంబంధించిన ఆధారాలను బయటపెట్టాలని మంత్రి డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారమే భూసేకరణ, పరిహారం ప్రక్రియను నిర్వహిస్తోందన్నారు.నిజంగా ఎక్కడైనా అక్రమం జరిగితే సంబంధిత అధికారులపై, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం వెనుకాడదని స్పష్టం చేశారు. లోకాయుక్తకు ఫిర్యాదు చేసిన విషయాన్ని రాజకీయ ప్రచారంగా కాకుండా చట్టపరమైన ప్రక్రియగా ఎదుర్కొంటామని అన్నారు. ఎత్తిపోతల పథకం వల్ల భూములు కోల్పోయే రైతులు, నిర్వాసితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం పరిహారం అందుతుందని, అనర్హులకు ఒక్క రూపాయి కూడా దక్కకుండా వ్యవస్థను పర్యవేక్షిస్తామని చెప్పారు.నిర్వాసితుల జాబితాలో మార్పులు జరిగాయని ఆరోపణలు చేస్తున్న వారు ఆ మార్పులకు సంబంధించిన అధికారిక రికార్డులను ప్రజల ముందు ఉంచాలని కోరారు.ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యులపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం ద్వారా సమస్యకు పరిష్కారం లభించదని, వాస్తవాలు ఉంటే విచారణ సంస్థల ముందు ఉంచాలని సూచించారు. ప్రభుత్వం చట్టబద్ధమైన విచారణలకు ఎప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం అసాధ్యమని, పైపుల ద్వారా నీటిని తరలించడం కష్టమని మాజీ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలను మంత్రి కొట్టిపారేశారు. ప్రాజెక్టుల సాంకేతిక సాధ్యా సాధ్యాలను రాజకీయ నాయకుల అంచనాలతో కాకుండా నిపుణుల సాంకేతిక నివేదికలు, డిజైన్లు, అనుమతులు నిర్ణయిస్తాయని చెప్పారు.ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతులు, సాంకేతిక అంశాలపై సందేహాలు ఉంటే సంబంధిత శాఖల వద్ద వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ప్రజలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులను రాజకీయ కారణాలతో అడ్డుకోవడం సమంజసం కాదన్నారు.భూసేకరణలో అర్హులైన రైతులకు న్యాయం చేయడం, ప్రాజెక్టును నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సులువు. కానీ ఆరోపణలకు ఆధారాలు చూపడం బాధ్యత. అవినీతి జరిగిందని నిరూపిస్తే చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అభివృద్ధిని అడ్డుకునే రాజకీ యాలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారు'అని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

## 'స్మార్ట్' కార్డులు కాదు.. నిత్యావసర సరుకులివ్వండి

### సిఎం రేవంత్‌కు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ లేఖ

**హైదరాబాద్,ఆగస్టు 13,ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15 నుండి రాష్ట్రంలోని కోటి 5 లక్షల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తామని ప్రకటించిన నేపథ్యంలో స్మార్ట్ రేషన్ కార్డులతోపాటు 14 రకాల నిత్యవసర సరుకులను పంపిణీ చేయాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. ఈ మేరకు జాన్‌వెస్లీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గురువారం లేఖ రాశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని కోటి 5 లక్షల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజే స్తామన్న ప్రకటనను సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ స్వాగతిస్తోందన్నారు. ఈ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందేలా ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరారు. ప్రస్తుతం కార్డుపై ఒక వ్యక్తికి 6 కేజీల బియ్యం మాత్రమే అందుతున్నాయని.. పెరిగిన ధరలకు అనుగుణంగా పేద కుటుంబాల ఆదాయాలు పెరగకపోవడంతో, వారు పౌష్టికాహారానికి దూరమవుతున్నారన్నారు. తద్వారా రక్తహీనత, పిల్లల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, పేదలకు పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉనదని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే రేషన్ కార్డుదారులకు న్యూట్రీషియన్లతో సంప్రదించి, బియ్యంతో పాటు కందిపప్పు, శనగపప్పు, పెసరపప్పు, మంచినూనె, గోధుమలు/గోధుమ పిండి, కోడిగుడ్లు, మిల్లెట్స్, చక్కెర, చింత పండు, పసుపు, కారంపొడి, ఉప్పు, కొబ్బరినూనె వంటి నిత్యావసర సరుకులైన 14 రకాల వస్తువులను రేషన్‌కార్డు ద్వారా పంపిణీ చేయాలని లేఖలో కోరారు. రాబోయే ఆగస్టు 15 నుండి ఈ నిర్ణయాన్ని అమలు చేస్తూ, నిత్యావసర సరుకులు అందేలా తగినచర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో జాన్‌వెస్లీ కోరారు.

## ఆయుష్ డాక్టర్ల సమస్యలు పరిష్కరించండి

### ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 13, ప్రభాతవార్త:** తెలంగాణ ఆయుష్ హౌస్ సర్జన్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్స్ డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ఆయుష్ హౌస్ సర్జన్స్ అండ్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో హామీలు గుప్పించి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక హామీలను అమలు చేయటంలో పూర్తిగి విఫలమయిందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి విదేశీ కలలు, ఫ్యూచర్‌సిటీ కలలు మానేసి, 24 గంటలూ సామాన్య ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆయుష్ వైద్యుల న్యాయమైన సమస్యలపై జేఏసీ నేతలతో చర్చించి, పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, లేనిపక్షం ఈ ఉద్యమాన్ని ప్రత్యక్ష ఉద్యమంగా మలిచి, ప్రభుత్వ మెడలు వంచి, న్యాయమైన కోరికలు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఆయుష్ వైద్యులు చేస్తున్న ఈ పోరాటానికి తమ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. జేఏసీ నేతలు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉననన స్టైఫండ్ పెంపు సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆయుష్ వైద్య విద్యార్థుల పట్ల కొనసాగుతున్న అసమానత, వివక్షతలను


ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

వీడనాడాలని, ఆయుష్ వైద్య విద్యార్థులకు న్యాయం జరిగేవరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఆయుష్ జేఏసీ అధ్యక్షులు డాక్టర్ బి.రాజేష్ కళ్యాణ్, ఉపాధ్యక్షులు డాక్టర్ నితిన్, డాక్టర్ నవనీత్, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ రాకేష్, డాక్టర్ బలీగ్, డాక్టర్ దర్శిని, డాక్టర్ ముషీర్, డాక్టర్ మహ్మద్, డాక్టర్ ఇబ్రహీం, ప్రధా న కార్యదర్శి డాక్టర్ అఖిల్‌కుమార్, డాక్టర్ మసీ హా, డాక్టర్ ప్రైజ్ ఏంజెల్‌లు మాట్లాడుతూ నిరవ ధిక సమ్మె పదవరోజుకి చేరినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేదని, ఆయుష్‌కు సమానత్వం వచ్చే వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం కేవలం హామీలు ఇస్తే ఉద్య మాన్ని విరమించబోమని, తక్షణమే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ ఎమ్మెల్సీ సత్యం, తీన్మార్ మల్లన్న, అంజిరెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ రాకేష్‌రెడ్డి, మాజీ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు, హైకోర్టు అడ్వకేట్ అనుపమ, డాక్టర్ మాధవ్‌రెడ్డి, బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్ తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు.

## తెలంగాణ నీళ్లు ఎపికి తాకట్టు పెట్టిందే కెసిఆర్

### ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 13,ప్రభాతవార్త:** రాజకీయ స్వలాభం పొందాలని ఎంపి సీట్లకోసం తెలంగాణ నీటిని ఆంధ్రప్రదేశ్‌కు కెసిఆర్ తాకట్టు పెట్టారని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం సిఎల్‌పిలో విలేఖరులతో మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీశైలం నాగార్జున సాగర్ రిజర్వాయర్ల నుంచి అదనపు నీటిని ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తుంటే బిఆర్ ఎస్ నేతలు అప్పుడు ఎందుకు గొంతువిప్పకుండా మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. కెసిఆర్ తెలంగాణకు శాశ్వతంగా చేశారని దుయ్యబట్టారు. కెసిఆర్ ఢిల్లీలో గద్దె ఎక్కడానికి చేసిన ప్రయత్నాలు అన్ని ఇన్ని కావనీ, రాయలసీమను రతనాల సీమ చేస్తాననే విషయాన్ని బిఆర్ఎస్ నేత జగదీశ్వర్‌రెడ్డి మరిచిపోయి మాట్లాడుతున్నారా అని అడిగారు. జగదీశ్వర్‌రెడ్డి రైతులను మభ్యపెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని ప్రయత్నం చేస్తున్నారని శ్రీనివాస్ ఆరోపించారు. బిఆర్ఎస్ నేతలు ఎన్ని కుట్రలు చేసిన, ప్రజలు గమనిస్తున్నారని మాజీ మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు, జగదీశ్వర్‌రెడ్డి రోజుకో కొత్త డ్రామాకు తెరదీస్తున్నారని అపహాస్యం చేశారు.

## ఆస్పత్రి నుంచి జూనియర్ ఎన్‌టిఆర్ డిశ్చార్జ

### రెండు నెలలు విశ్రాంతి అవసరం

### వైద్యుల సూచన.. హెల్త్ బులెటిన్ విడుదల

**హైదరాబాద్ (బేగంపేట), ఆగస్టు 13, ప్రభాతవార్త:** భుజం నొప్పితో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చేరిన ప్రముఖ నటుడు జూనియర్ ఎన్‌టిఆర్ శస్త్ర చికిత్స అనంతరం గురువారం ఆస్పతి నుంచి డిశ్చార్జి అయ్యారు. ఇటీవల ఆయన భుజానికి శస్త్రచికిత్స విజయవంతంగా చేసినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు ఆయన చికిత్స వివరాలపై ఆస్పత్రి హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. డా. ఆర్.ఎ.పూర్ణచంద్ర తేజస్వీ, డా.నితిన్ బెజంకి నేతృ త్వంలోని వైద్య బృందం ఈ శస్త్ర చికిత్సను విజయవంతం గా నిర్వహించింది. ప్రస్తుతం ఎన్‌టిఆర్ ఆరోగ్యపరిస్థితి పూర్తిగా నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం ఆయనకు నిపుణులైన వైద్యుల పర్య వేక్షణలో చికిత్స అందించినట్లు పేర్కొన్నారు. ఆయన పూర్తి స్థాయిలో కోలుకునేందుకు ఇకపై క్రమబద్ధమైన పునరావాస (రిహాబిలిటేషన్) కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు ఆస్పత్రి వర్గాలు స్పష్టం చేసాయి.


భుజానికి శస్త్ర చికిత్సపూర్తయిన అనంతరం ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అవుతున్న జూనియర్ ఎన్‌టిఆర్

## నిద్రమత్తులో ఆటోమెటిక్ కారు నడిపి బీభత్సం

### మహిళకు గాయాలు.. పోలీసుల అదుపులో డ్రైవర్

**హైదరాబాద్ (గన్‌ఫౌండ్రి), ఆగస్టు 13, ప్రభాతవార్త:** సినిమా ప్రొడ్యూసర్ కారు డ్రైవర్ నిద్ర మబ్బులో ఆటోమెటిక్ కారును నడిపి నగరం నడ్డిబొడ్డుయైన అబిడ్స్‌ప్రాంతంలో బీభత్సం సృష్టించి ఓ మహిళా గాయాలకు గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఈసంఘటన అబిడ్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్.ఐ తిరుమల్‌యాదవ్ కథనం ప్రకారం.. బోడుప్పల్ ప్రాంతానికి చెందిన మహానంద్(34) సినిమా ప్రొడ్యూసర్ బొమ్మకు మురళి వద్ద కారుడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అబిడ్స్ ప్రాంతంలో కారులో నిద్రపోయాడు. అయితే నిద్రమత్తులో ఆటోమెటిక్ అని మర్చిపోయి కారును స్టార్ట్ చేశారు. దీంతో ఆటోమెటిక్ కారు వేగం పెంచడంతో అబిడ్స్ రహదారి రద్దీ ప్రాంతం కావడంతో రోడ్డుపై నడుచుకుంటు వస్తున్న పాదాచారులు,వాహనదారులు భయంతో పక్కకు తప్పుకున్నారు.గన్‌ఫౌండ్రి ఎస్.బి.ఐ బ్యాంకులో ఔట్‌సోర్సింగ్‌గా విధులను ముగించుకుని వస్తున్న సునీతను ఢీ కొట్టడంతో తీవ్రగాయాలకు గురై కాలుకు ఫ్రాక్చర్ అయిందన్నారు. దీంతో రహదారిపై పాదాచారులు,వాహనాదారులు కారు డ్రైవర్‌ను అడ్డుకుని ముందుగా ప్రమాదానికి గురైన మహిళాకు ఆసుపత్రిలో వైద్యం చేయించాలన్నారు.కారు ప్రమాదంలో గాయాలకు గురైన సునీతను చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు.ప్రమాదానికి కారకుడైన డ్రైవర్ మహానందను పోలీసులు ప్రశ్నించగా సినిమాప్రొడ్యూసర్ బొమ్మకు మురళీదని పోలీసులకు చెప్పారు.ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాదితురాలికి వైద్య ఖర్చులు పెట్టుకోవాలని బాధిత మహిళా కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.కారు తనదేనని సినిమాప్రొడ్యూసర్ మురళి ఒప్పుకున్నాడు. ఈ ఘటనపై అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ పరుశురాం ఆద్వర్యంలో ఎస్.ఐ తిరుమల్ యాదవ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పోక్సో కేసులో నిందితునికి 20 యేళ్ల కఠిన కారాగార శిక్ష

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఆగస్టు 13, ప్రభాతవార్త:** పోక్సో కేసులో ఓ నిందితునికి 20 సంవత్సరాల కఠిన జైలు శిక్ష విధించారు. మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 సంవత్సరంలో మనోజ్ (23) అనే యువకుడు 16 సంవత్సరాల మైనర్ బాలికను ప్రేమ, పెళ్ళి పేరుతో నమ్మించి పలు మార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. తన స్వస్థలమైన నాగర్‌కర్నూల్‌కు మాయమాటలు చెప్పి తీసుకెళ్లి లైంగిక దాడి చేశాడు. దీంతో మనోజ్‌పై మీర్‌పేట్ పిఎస్‌లో డిసెంబర్ నెలలో కేసు నమోదైంది. ఈ మేరకు నింది తుడిని పోక్సో కేసులో అరెస్టు చేశారు. అయితే కేసు పూర్వాపరాలు విచారించిన ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు జడ్జి ఎంకె పద్మావతి మనోజ్‌ను దోషిగా నిర్ధారించారు. ఈ నేపథ్యంలో నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 5 వేల రూపాయాల జరిమానాతో పాటు రూ.లక్షను బాధిత బాలికకు ఇవ్వాలని తీర్పునిచ్చారు.


మనోజ్

## చోరీచేసి.. అదే ఇంట్లో నిద్రపోయిన దొంగ

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఆగస్టు 13, ప్రభాతవార్త:** చోరీకి పాల్పడిన ఇంట్లోనే ఓ ప్రబుద్ధుడు నిద్రలోకి జారుకొని పట్టుబడ్డాడు. అందరూ పడుకున్న సమయాన ఇంట్లోకి ప్రవేశించిన సదరు యువకుడు చోరీ వస్తువులను జేబులోనే పెట్టుకొని మద్యం మత్తు ఆవహించడంతో అక్కడే నిద్రలోకి వెళ్లాడు. తీరా ఉదయం అయ్యేసరికి ఇంట్లోని వారు లేచి పడుకొని ఉన్న దొంగను గమనించి అవాక్కయ్యారు. అతని జేబులో ఉన్న తమ ఫోన్లను, ఆర్టిఫిషియల్ అభరణాలను చూసి దొంగతనం చేశాడని నిర్ధారించుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే దొంగతనానికి వచ్చింది పక్కింట్లో నివాసం ఉంటున్న యువకుడే. ఈ సంఘటన హైదరాబాద్ సమీపంలోని పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. షాహిన్‌నగర్ శ్రీశైలం రహదారి సమీపంలోని వాది-ఎ-ముస్తఫా కాలనీలో నివసించే వ్యాపారి మహ్మద్ అజీజుద్దీన్ ఇంట్లోకి పక్కనే నివాసం ఉండే వెల్డర్ పనిచేసే మహ్మద్ షోయబ్ అలియాస్ ఫురఖాన్ అలియాస్ ముల్లా (18) మద్యం మత్తులో తలుపులు తెరిచి ప్రవేశించాడు. ఆ తర్వాత ఇంట్లోని రెండు సెల్‌ఫోన్లను, కొన్ని వన్‌గ్రామ్ ఆభరణాలను తీసుకొని జేబులో పెట్టుకున్నాడు. అంతలోనే మద్యం మత్తులోనే అదే ఇంట్లో నిద్రలోకి జారుకున్నాడు. ఉదయం అయిన తర్వాత ఇంట్లో పడుకున్న స్థితిలో ఉన్న షోయబ్‌ను అతని జేబులో ఉన్న వస్తువులను గమనించిన ఆజీజుద్దీన్, కుటుంబసభ్యులు చోరీకి పాల్పడినట్లు వారు నిర్ధారించుకొని పహాడీషరీఫ్ పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు ఆజీజుద్దీన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసును నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మూడు జిల్లా కాంగ్రెస్ కమిటీల ఎంపికకు పిసిసి పరిశీలకుల నియామకం

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** సంగారెడ్డి, రంగారెడ్డి, రామ గుండం కార్పొరేషన్ జిల్లా కాంగ్రెస్ కమిటీలను నియామకం చేయడానికి టిపిసిసి పరిశీలకులను నియమించడానికి ఎఐసిసి అనుమతి ఇచ్చిందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ తెలిపారు. సంగారెడ్డికి పరిశీలకులుగా దుద్దిళ్ళ శ్రీనివాసబాబు, నేరెళ్ళశారద, ఎండి రియాజ్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. రంగారెడ్డి పరిశీలకులుగా పటేల్ రమేష్‌రెడ్డి, ఇవి శ్రీనివాస్, ఎమ్మెల్యే రగామయి లను నియమించినట్లు మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. రామగుండంకు ఎంఎఫయిమ్, బోధ్యరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్ యాదవ్ లను పరిశీలకులుగా నియమించారు.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై ఫిలిప్పీన్స్ విధానాల అధ్యయనం

### 17 నుంచి 21 వరకు ఎమ్మెల్యేల బృందం పర్యటన

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీకి చెందిన 11 మంది సభ్యుల ప్రతినిధి బృందం ఈ నెల 17 నుంచి 21 వరకు ఫిలిప్పీన్స్‌లో అధ్యయన పర్యటన చేపట్టనుంది. ఈ విషయాన్ని కమిటీ ఛైర్మన్, అంబాసిడర్ డా. బి.ఎం. వినోద్ కుమార్, వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రతినిధి బృందంలో వేముల వాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి లతో పాటు కమిటీ సభ్యులు పాల్గొంటారు. గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న వలస కార్మికుల సంక్షేమం, రక్షణ కోసం ఫిలిప్పీన్స్ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు, సంక్షేమ కార్యక్రమాలు, సంస్థాగత వ్యవస్థలు, ఉత్తమ పద్ధతులను ప్రత్యక్షంగా అధ్యయనం చేయడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశమని వారు తెలిపారు. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలా లోని ఇండియన్ ఎంబసీ, వివిధ వలస కార్మిక సంఘాలు, ప్రభుత్వ సంస్థలను సందర్శిస్తారు. తెలంగాణ గల్ఫ్ ఎన్నారై పాలసీ రూపకల్పన, "గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు" ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఈ పర్యటన చేపట్టినట్లు వారు తెలిపారు.

## 17న కెఆర్ఎంబి సమావేశం

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం ఈ నెల 17 జరుగునుంది. గురువారం ఉదయం 11గంటలకు కెఆర్ఎంబి మెంబర్ సెక్రటరీ కాంబోజి సతీష్ చాంబర్‌లో ఇరు రాష్ట్రాల ఇఎన్‌సిలతో జరిపేందుకు షెడ్యుల్ విడుదల చేశారు. ఐతే ఇరు రాష్ట్రాల ఇఎన్‌సిలు తమకు వీలుకాదని తెలపడంతో బోర్డు సమావేశంను 17కు వాయిదా వేశామని మెంబర్‌సెక్రటరీ కాంబోజి సతీష్ తెలిపారు. గ

## నేటి కేబినెట్ సమావేశంలో సిపిఎస్‌పై చర్చించాలి

### మంత్రి వివేక్ వెంకటస్వామికి సిపిఎస్ ఎంప్లాయీస్ యూనియన్ నేతల విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** నేడు(శుక్రవారం) జరగనున్న కేబినెట్ సమావేశంలో సీపీఎస్‌పై చర్చించాలని తెలంగాణ సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల శ్రీకాంత్, హైదరాబాద్ జిల్లా కోశాధికారి శ్యామ్ సుందర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం గురువారం ఎనర్జీ, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సీపీఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను, సీపీఎస్ రద్దు ఆవశ్యకతను యూనియన్ నేతలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. గత 22 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సొమ్ము దాదాపు రూ. 20,000 కోట్లు షేర్ మార్కెట్‌లో ఉన్నాయని, కానీ ఇప్పటి వరకు రిటైర్ అయిన ఏ ఒక్క ఉద్యోగికి కూడా పాత పెన్షన్ విధానంలో (ఓపీఎస్) ఉన్న విధంగా కనీస పెన్షన్ రూ. 9,500 కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 5000లకు పైగా రిటైర్మెంట్ అయిన వారుఉన్నారని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం ఉండదని మంత్రికి వివరించారు. పైగా ఆ పెన్షన్ నిధి రూ.20 వేల కోట్లలో ప్రభుత్వ వాటా ప్రజా అవసరాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించుకునే వెసులుబాటు ప్రభుత్వానికి ఉంటుందని వారు స్పష్టం చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి నేడు జరిగే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో సీపీఎస్ విధానంపై తప్పకుండా చర్చిస్తామని హామీ ఇచ్చినట్టు యూనియన్ నేతలు తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి కూడా ప్రత్యేకంగా తీసుకెళ్తానని, ఉద్యోగులకు న్యాయం జరిగే దిశగా తనవంతు కృషి చేస్తానని మంత్రి భరోసా ఇచ్చారని యూనియన్ నేతలు తెలిపారు.

## విద్యుత్ నాణ్యత, వసూళ్లపై ప్రత్యేక దృష్టి

### దక్షిణ తెలంగాణ విద్యుత్ సంస్థ సిఎండి పాటిల్

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** తమ సంస్థ పరిధిలోని యోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడం ప్రధాన లక్ష్యమని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి జితేష్ వి పాటిల్ తెలిపారు. హైదరాబాద్‌లో గరువారం వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ విని ప్రతి సర్కిల్‌లో పనితీరు మెరుగుపరచడంతో పాటు, ఆదాయ వసూళ్లు, భద్రతా ప్రమాణాల అమలు, ఫీడర్ అంతరాయాల తగ్గింపు, పెండింగ్ పనుల పూర్తి విషయంలో అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి సర్కిల్‌లో పనితీరు కనీసం 80 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, లక్ష్యాలకు వెనుకబడిన వాటికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి రోజువారీ పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. బకాయిల వసూళ్లలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని స్పష్టం చేశారు. ప్రత్యేక డ్రైవ్‌ల ద్వారా లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని పేర్కొన్నారు. మిడ్‌జిల్ మోడల్ సబ్‌స్టేషన్ తరహాలో అన్ని సర్కిళ్లలో కనీసం ఒక సబ్‌స్టేషన్‌ను అభివృద్ధి చేయాలన్నారు. పరిశుభ్రత, భద్రత, హరితవనం, ఆధునికీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని వెల్లడించారు. సబ్‌స్టేషన్లలో సీసీ కెమెరాలు, రిమోట్ ఆపరేషన్, ఆటో రీక్లోజర్ వంటి ఆధునిక సాంకేతిక సదుపాయాలను విస్తరించాలన్నారు. ప్రతి సర్కిల్‌లో యాక్సిడెంట్ ఫ్రీ యాక్షన్ ప్లాన్ రూపొందించి అమలు చేయాలని చెప్పారు. ఫీడర్ అంతరాయాలపై శాశ్వత పరిష్కారాలు అమలు చేయాలన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక, వాణిజ్య కనెక్షన్లకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. సౌర విద్యుత్ ఉత్పత్తి జరిగే సమయాల్లో అత్యవసర పరిస్థితులు మినహా విద్యుత్ అంతరాయాలు కలగకుండా ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించాలని స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో కీలక ఖనిజ నిల్వలు

### అత్యంత విలువైన మూలకాలు
### అరుదైన టైటానియం, వెనేడియం
### గాలియం, అల్యూమినస్ వనరులు
### అందుబాటులో 298.38 మిలియన్ టన్నులు
### ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ ఏర్పాటు
### వేలం వేసేందుకు కేంద్రం ప్రణాళికలు

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** తెలంగాణలో కీలకమైన, వ్యూహాత్మకమైన ముఖ్యమైన ఖనిజ వనరులు ఉన్నాయని కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ ధృవీకరించింది. వీటిలో అత్యంత విలువైన టైటానియం, వెనేడియం, గాలియం, అల్యూమినస్ లాటరైట్, అరుదైన భూ మూలకాలు (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్) ఉన్నాయి. భవిష్యత్తులో మరిన్ని వేలం వేయడానికి కేంద్రం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు గనుల మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. రాష్ట్రంలోని గోవిందూర్, పర్వతాపూర్ ఖనిజ బ్లాకులలో ఇటీవల జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఎస్ఐ) నిర్వహించిన పరిశోధనలో టైటానియం, వెనేడియం, అల్యూమినస్ లాటరైట్‌ను కనుగొన్నట్లు ఒక నివేదికను రూపొందించింది. ఈ రెండు బ్లాకులు సంగారెడ్డి జిల్లాలో ఉన్నాయి. అయితే వీటిని కేంద్రప్రభుత్వం ఇప్పటికే వేలం వేసినట్లు తెలియవచ్చింది. ఇక గోవిందూర్ బ్లాక్‌లో సుమారు 37.88 మిలియన్ టన్నుల వెనేడియం ఖనిజం, 40.21 మిలియన్ టన్నుల టైటానియం ఖనిజం, 67.03 మిలియన్ టన్నుల అల్యూమినస్ లాటరైట్ ఉన్నాయి.

పర్వతాపూర్ బ్లాక్‌లో సుమారు 15.26 మిలియన్ టన్నుల వెనేడియం ఖనిజం, 51 మిలియన్ టన్నుల టైటానియం ఖనిజం, 87 మిలియన్ టన్నుల అల్యూమినస్ లాటరైట్ ఉన్నట్లు తెలిపింది. దీనికి అదనంగా, కొత్తగూడెం జిల్లాలోని పాత గంగారంలో 8.15 మిలియన్ టన్నుల ఒండ్రుమట్టి ఉన్నట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అంచనా వేసింది. ఈ ఒండ్రుమట్టిలో సగటున 746 పార్ట్స్ పర్ మిలియన్ (పిపిఎం) గ్రేడ్ అరుదైన రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉన్నాయి. అంతేకాకుండా, అల్యూమినస్ లాటరైట్, వెనేడియం, స్కాండియం, గాలియం కలిగిన కీలక ఖనిజ బ్లాక్‌లకు సంబంధించిన మూడు భూగర్భ నివేదికలను (జీఆర్‌లు) కాంపోజిట్ లైసెన్సులుగా వేలం వేయడానికి పరిశీలించమని కేంద్ర ప్రభుత్వానికి గనుల మంత్రిత్వ శాఖ అధికారులు పంపించినట్లు సమాచారం. ఇక వికారాబాద్ జిల్లాలోని బస్వాపూర్ టైటానియం, వెనేడియం, గాలియం, అల్యూమినస్ లాటరైట్ బ్లాక్‌లను కీలక ఖనిజ బ్లాక్‌కు సంబంధించి 8వ రౌండ్‌లో వేలం కోసం ఇప్పటికే జాబితాలో చేర్చినట్లు వెల్లడైంది. ఈలోగా, తెలంగాణలో ఖనిజ బ్లాక్‌ల పనులను వేగవంతంగా ప్రారంభించడానికి, అలాగే కీలక ఖనిజాలను శుద్ధి చేసి వాటికి విలువను జోడించే పరిశ్రమలకు మద్దతు ఇవ్వడానికి మంత్రిత్వ శాఖ అనేక చర్యలు తీసుకుంది. ఈ చర్యలలో భాగంగా, కాలపరిమితులను నిర్దేశించడానికి, జాప్యాలకు బాధ్యులను చేయడానికి ఖనిజ (వేలం) నిబంధనలను మార్చడం, పురోగతిని పర్యవేక్షి ంచడానికి ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ యూనిట్ (పిఎంయు)ను ఏర్పాటు చేయడం, మరియు మొత్తం ఖనిజ బ్లాక్ ప్రక్రియను ఆన్‌లైన్లో ట్రాక్ చేయడానికి యూనిఫైడ్ మైనింగ్ పోర్టల్‌ను సృష్టించడం వంటి వాటిని అందుబాటులోకి తీసుకొస్తోంది. వీటికి అదనంగా, వేలంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడానికి ప్రీఆక్షన్ కమిటీలు, రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ ప్రక్రియ అంతటిని జాతీయ కీలక ఖనిజాల మిషన్ ఇప్పటికే ఆమోదించింది. ఈ ప్రయత్నాల వల్ల తెలంగాణ కీలక ఖనిజాల రంగంలో మరింత బలోపేతం కావడంతో పాటు, రాష్ట్రం లో ఖనిజాలను శుద్ధిచేసి, వాటికి విలువను జోడించే పరిశ్రమలకు సంబంధించి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించగలదని బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## జనానికి జవాబుదారులు అధికారులు

### అంకితభావంతో సమస్యలను పరిష్కరించాలి
### మండల స్థాయిలో నోడల్ అధికారులుగా ఎంపిడిఒలకు శిక్షణ
### రాష్ట్రస్థాయి ప్రజావాణి ఇన్‌చార్జి చిన్నారెడ్డి




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 13:** ప్రజలకు జవాబుదారులం అనే విషయాన్ని అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించవద్దని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి అధికారి అంకితభావం, బాధ్యతతో విధులు నిర్వహించాలని రాష్ట్ర స్థాయి ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అన్నారు. గురువారం మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్ లో నిర్వహించిన మండల నోడల్ అధికారులైన ఎంపీడీవోల (560 మంది) శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం గ్రామాల నుంచి వచ్చే ప్రజలతో ఓపికగా మాట్లాడి వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని క్షేత్రస్థాయిలోనే పరిష్కరించే గురుతర బాధ్యత మండల నోడల్ అధికారి, వివిధ శాఖల మండల అధికారులపై ఉందని పేర్కొన్నారు.

ప్రజలే దేవుళ్లని వారికి సేవలు అందించడం అధికారుల కనీస బాధ్యత అని చిన్నారెడ్డి గుర్తు చేశారు. ఎంపీడీవోలకు మండల ప్రజావాణి నోడల్ అధికారిగా ఎంతో నమ్మకంగా నియమించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విశ్వాసాన్ని వారు నిలుపుకోవాలని, ప్రజావాణి ద్వారా సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని చిన్నారెడ్డి పిలుపునిచ్చారు.

ప్రజావాణి పేదవారి సమస్యల పరిష్కార వేదికగా మారాలని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న సీఎం ప్రజావాణి 75శాతం సక్సెస్ రేటును సాధించిందని, ఇదే స్థాయిలో సమస్యలకు పరిష్కరిస్తూ జిల్లా, మండల స్థాయి ప్రజావాణి అదుకారులు కృషి చేయాలని సూచించారు. ఈనెల 17 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా తొలిసారిగా ప్రారంభం కానున్న మండల స్థాయి ప్రజావాణి కార్యమాలకు అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేసుకుని సిద్ధంగా ఉండాలని సూచించారు. సీఎం ప్రజావాణి మాదిరిగానే మండల స్థాయిలోనూ శాఖల వారీగా డెస్క్‌లు, ప్రజల దరఖాస్తులు రాసేందుకు హెల్ప్ డెస్క్‌లు, వైద్య సేవలు, తాగు నీరు ఏర్పాట్లు చేసుకోవాలని, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రజలు మాస్టర్స్ అని, అధికారులు సేవకులు అన్న విషయాన్ని గుర్తు పెట్టుకుని ప్రజావాణి బాధ్యులు ప్రజల సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. అధికారులు పబ్లిక్ సర్వేంట్స్ అన్న ప్రాథమిక సూత్రాన్ని విస్మరించవద్దని అన్నారు. మండల, జిల్లా నోడల్ అదుకారులు ఆఫీస్‌లో ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యలను పరిష్కరించడం కర్తవ్యంగా భావించాలని సూచించారు.

ృముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రజావాణి వ్యవహారాల పర్యవేక్షకులు, సీఎం ఓఎస్‌డీ వేముల శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నో సమస్యలతో ప్రజావాణికి వచ్చే ప్రజలకు సాంత్వన కల్పించాలని రాష్ట్రంలోని ఎంపీడీవోలకు సూచించారు. మండల నోడల్ అధికారి, మిగతా శాఖల అధికారులు ప్రజల విశ్వాసాన్ని చురగొనాలని పేర్కొన్నారు. = పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కమిషనర్ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ప్రజల సమస్యలను ఓపికగా వింటే సగం సమస్య పరిష్కారం అయినట్లేనని, సమస్యల పరిష్కారం కోసం గట్టి చర్యలు చేపట్టాలని సూచించారు.

## అభ్యాసన స్థాయిలు ఆశించిన స్థాయిలో లేవు

### డిఇఒ నెలకు 12 స్కూళ్లు, ఎంఇఒ 16 స్కూళ్లు తనిఖీలు నిర్వహించాలి
### ఎఫ్ఎల్ఎన్‌పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
### విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణా

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విద్యార్థులకి సంబంధించిన ఎఫ్ఎల్ఎన్ పురోగతి ప్రోత్సాహకరంగా ఉన్నప్పటికీ, మన లక్ష్యంతో పోలిస్తే అభ్యాసన స్థాయిలు ఇంకా ఆశించిన స్థాయిలో లేవని, అభ్యాసన స్థాయిల మెరుగుదలకు అందరూ కృషి చేయాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అధికారులను ఆదేశించారు. గురువారం ఉస్మానియా యూనివర్సిటీలో డీఈవోలు, ఎంఈవోలకు ఎఫ్ఎల్ఎన్‌పై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో యోగితా రాణా ప్రసంగించారు. ప్రతి ఎంఈవో కార్యక్రమ కార్యకలాపాలపైనే కాకుండా, తరగతి వారీగా ఉండాల్సిన ఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాలు లక్ష్యాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి వచ్చే ఆదేశాలను కేవలం క్షేత్ర స్థాయికి బదిలీ చేయడం కాకుండా ఎఫ్ఎల్ఎన్‌పై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎఫ్ఎల్ఎన్ నిర్లక్ష్యం చేసిన తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీఈవోలు, ఎంఈవోలు తప్పకుండా ప్రతి నెలా పాఠశాలలను సందర్శించాలన్నారు. డీఈవో ప్రతి నెలా 12 స్కూల్స్‌ను, ఎంఈవోలు 16 స్కూల్స్‌ను తనిఖీలు చేయాలన్నారు. పాఠశాల సందర్శనలో భాగంగా ఆరోజు బోధిస్తున్న ఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాన్ని అర్థం చేసుకుని బోధన, అభ్యసన ప్రక్రియలను పరిశీలించాలన్నారు. విద్యార్థుల వర్క్‌బుక్‌లను సైతం పరిశీలించాలని కార్యదర్శి ఎంఈవోలు, డీఈవోలను ఆదేశించారు. వెనుకబడిన పిల్లలకు సంబంధించి ఎటువంటి నిర్దిష్ట చర్యలు తీసుకున్నారో ఆలోచించాలన్నారు.

## అడ్వొకేట్ హత్య కేసులో నిందితుడికి బెయిల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 13:** అడ్వకేట్‌ను కారుతో ఢీకొట్టి హత్య చేసిన కేసులో అరెస్టు అయిన మహబూబ్‌ఆలం ఖాన్‌కు నాంపల్లి కోర్టు గురువారం బెయిల్ మంజూరు చేసింది. ఇద్దరు లక్ష చొప్పున ష్యూరిటీ ఇవ్వాలని ఆదేశించింది. వక్ఫ్ అడ్వకేట్ ఖజా మోయిజుద్దీన్‌ను తండ్రి, కుమారుడు మహబూబ్‌ఆలం ఖాన్, ముజాహిద్ ఆలం ఖాన్ సుపారి ఇచ్చి మే 23వ తేదీన ఉదయం అడ్వకేట్‌ను కారుతో ఢీకొట్టి హత్య చేయించిన విషయం తెలిసిందే. దర్యాప్తు చేసిన పోలీసులు సుపారీ ముఠాను అరెస్టు చేశారు. ప్రధాన సూత్రధారులైన తండ్రి, కుమారుడిని పోలీసులు అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇటీవలే పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించారు. ఈ క్రమంలోనే తన ఆరోగ్యం బాగాలేకపోవడంతో నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పరిశీలించిన నాంపల్లి కోర్టు మహబూబ్ ఆలం ఖాన్‌కు బెయిల్ మంజూరు చేస్తు ఆదేశాలు జారీ చేసింది.

## వ్యవసాయ నివేదికలు గప్‌చుప్


### కనిపించని ఖరీఫ్ సాగు లెక్కలు

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రస్తుత ఖరీఫ్ సాగు వివరాలను వ్యవసాయ శాఖ రహస్యంగా ఉంచుతోంది. రాష్ట్రంలో వారంలో జరిగిన అన్ని పంటల సాగు విస్తీర్ణం, గత ఏడాది ఇదే సమయానికి నమోదైన వివరాలతో పాటు, పంటలు, జిల్లాల వారీగా గత ఏడాది, ఈ సీజనులో సాగైన గణాంకాల నివేదికలను వ్యవసాయ శాఖ పోర్టల్‌లో పొందు పరచాల్సి ఉండగా, ఈ నెల నుండి మొక్కుబడిగా వివరాలు పెడుతుండటం విమర్శలపాలవుతోంది. పర్సంటేజీలకే పరిమితమైన వివరాలు తప్ప సాగుకు సంబంధించిన వాస్తవ గణాంకాలను ఎక్కడా అందుబాటులో ఉంచడం లేదు. ఈ నెల తొలి వారాంతపు నివేదికలో వర్షపాతం, పంటల సాగు శాతం వివరాలు కూడా గత నెల 29వ తేదీలో ఉన్న వివరాలనే పొందుపరచడం వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా వ్యవసాయ శాఖ నివేదికల్లో ఖరీఫ్ సీజనుకు సంబంధించిన సాగు లెక్కలను అందుబాటులో ఉంచకుండా చోద్యం చూస్తోంది. ఈ నెలలో వారాంతపు నివేదికలో కేవలం వర్షపాతం, సాగు శాతం మాత్రమే అది కూడా గత నెలకు సంబంధించిన వివరాలనే మళ్లీ పొందు పరచి, నివేదికలోని మిగిలిన పేజీల్లో గణాంకాలు లేకుండా ఖాళీగా వదలి వేయడం వెనుక వ్యవసాయ శాఖ అంతర్యం ఏమిటనేది ప్రశ్నార్థకంగా తయార యింది. రాష్ట్ర వ్యాప్తంగా సాగైన పంటలు, వాటి విస్తీర్ణం, సాధారణ విస్తీర్ణంలో సాగైన శాతం, అదే సమయానికి గత ఏడాది వివరాలను సాధారణంగా వారాంతపు నివేదికలో పొందుపరు స్తుంటారు. అలాగే ఏ జిల్లాలో ఏ పంట ఎంత మేరకు విస్తీర్ణంలో సాగైంది అనేది అన్ని పంటలు విస్తీర్ణంతో సహా ఏ జిల్లాల్లో ఏ పంట ఎన్ని ఎకరాల్లో వేశారు, వాటి శాతం తదితర వివరాలను ఈ నెల వారాంతపు నివేదికలో మిస్ చేశారు. మరీ విచిత్రం పాత వర్షపాతం వివరాలనే మళ్లీ ఈ వారంలో నమోదు అయినట్లు నివేదికలో పొందుపరచడం విశేషం. ?వర్షాభావం, కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఖరీఫ్ సాగు గణాంకాల నివేదికలు ప్రభుత్వానికి సమర్పించడంతో పాటు, వ్యవసాయ శాఖ వెబ్‌సైట్‌లో పొందుపరచడం అత్యవసరం అనే విషయాన్ని విస్మరించడం సర్వత్రా విమర్శల పాలవుతోంది. దీనిపై వ్యవసాయ శాఖ అధికారుల వివరణ కోసం ప్రయత్నించగా ఎవరూ స్పందించకపోవడం విశేషం.

## రాఫెల్ భయంతోనే ఎఫ్16 జెట్‌లన్నీ దాచిపెట్టాం

### పాక్ రిటైర్డ్ ఎయిర్ కమోడోర్ ఖలీద్ చిష్టి

**కరాచి, ఆగస్టు 13:** ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాను తన స్థానమేంటో చూపించింది భారత్. భారత సైన్యం చేసిన దాడులకు పాక్ వద్ద సమాధానమే లేకుండా పోయింది. పాక్ ఎయిర్‌ఫోర్స్ నుంచి ఇటీవల పదవీ విమరణ పొందిన ఎయిర్ కమోడోర్ ఖలిద్ చిష్టి సంచలన విషయాన్ని బయటపెట్టారు. భారత దాడుల సమయంలో పాకిస్తాన్ తన మొత్తం ఎఫ్16 యుద్ధ విమానాలను దాడి పెట్టిందని చెప్పారు. భయం కారణంగానే ఇలా చేశామని వెల్లడించారు. భారత రఫేల్ జెట్లకు అమర్చిన మీటియార్ క్షిపణులు అధిక పరిధి, దానికున్న సామర్థం వల్లే పాకిస్తాన్ ఎఫ్16లను నేలపైనే ఉంచినట్లు తెలిపారు. ఎఫ్16లోని ఆమ్‌రామ్ క్షిపణి సుమారు 70 నుండి 100 కిలోమీటర్ల పరిధిని కలిగి ఉంటుంది, రఫేల్లోని మెటియోర్ క్షిపణి 120 నుండి 200 కిలోమీటర్ల పరిధిని చేరుకోగలదు. ఈ తేడా వల్ల యుద్ధం ప్రారంభం కాకముందే తమను భారత్ లక్ష్యంగా చేసుకుంటుందని పాకిస్తానీ పైలట్లు భావించారు. దీని ద్వారా ఆధునిక యుద్ధం కేవలం ఫైటర్ జెట్లు, పైలట్ నైపుణ్యాలపై మాత్రమే కాకుండా యుద్ధ విమానాలకు అమర్చిన క్షిపణులు కూడా కీలక పాత్ర పోషిస్తాయని వెల్లడైంది. మీటియార్ వర్సెస్ ఆమ్‌రామ్ మీటియార్ క్షిపణిని యూరోపియన్ కంపెనీ ఎంబిడిఎ అభివృద్ధి చేసింది. దీని అత్యంత ముఖ్యమైన లక్షణం దాని రామ్జెట్ ఇంజిన్. సాధారణ క్షిపణులు ఘనఇంధన రాకెట్ మోటార్ ద్వారా శక్తిని పొందుతాయి. ఘన ఇంధన రాకెట్ మోటార్ ప్రయోగించిన వెంటనే దానిలోని ఇంధనం మండిపోతుంది. రామ్ జెట్ ఇంజన్ దాని ప్రయాణం మొత్తం థ్రస్ట్ కొనసాగిస్తుంది. ఎక్కువ దూరం ప్రయాణిస్తుంది. అధిక వేగాన్ని కలిగి ఉంటుంది. ఈ కారణం వల్లే మీటియార్ క్షిపణుల నుంచి విమానాలు అంత ఈజీగా తప్పించుకోలేవు. విమానాలు ఎన్ని విన్యాసాలు చేసినా, క్షిపణులు వాటిని వేటాడుతూనే ఉంటాయి.




## పిడిలు లేకుండా ఆటలెలా సాగుతాయి?

### ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీల్లో పిడిల కొరత
### జూనియర్ కాలేజీల్లో 322, డిగ్రీ కాలేజీల్లో 111 పోస్టులు ఖాళీ

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** విద్యార్థు లకు చదువుతో పాటు ఆటులు కూడా ముఖ్యమే. పాఠశాలతో పాటు కాలేజీల్లోనూ విద్యార్థులకు బోధనతోపాటు ఆటలు, క్రీడలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించాలి. ప్రత్యేకంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతోపాటు ఆటలను నేర్పించాలి. కానీ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలతోపాటు డిగ్రీ కాలేజీ విద్యార్థులకు ఆటలు లేకుండా కేవలం చదువుల తోనే వెళ్లదీస్తున్నారు. క్రీడలను ప్రోత్సహిస్తామని, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారు. ఈమధ్య కాలంలో వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరచి అంతర్జాతీయ స్థాయిలో పతకాలను సాధించిన వారిని సత్కరించి, క్రీడలకు ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. సౌత్ కొరియా మన కంటే చిన్న దేశం కాని ఒలంపిక్స్‌లో వందల మెడల్స్ సాధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రస్తావించిన సంగతి తెలిసిందే. తెలంగాణలోను క్రీడలను ప్రోత్సహిస్తామని, స్పోర్ట్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. రాష్ట్రం నుంచి ఒలంపిక్ క్రీడాకారులను తయారుచేస్తామని, అంతర్జాతీయ వేదికలపై పతకాలు సాధించేలా యువతను తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలో 436 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు వాటిల్లో 332 మంది ఫిజికల్ డైరెక్టర్లు (పీడీ) పనిచేయాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం 10 మంది మాత్రమే ఉన్నారు. జూనియర్ కాలేజీల్లో 322 పీడీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో కొత్తగా మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కాలేజీలతో కలిపితే ప్రస్తుతం 152 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలున్నాయి. వాటిల్లో 132 పీడీ పోస్టులున్నాయి. వాటిల్లో కేవలం 21 మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఇంకా 111 పీడీ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. జూనియర్, డిగ్రీ కాలేజీల్లో కలిపి మంజూరైన పీడీ పోస్టుల్లో 433 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

## విద్యారంగంలో ప్రైవేటీకరణ నిరోధానికి పోరాటాలు మరింత తీవ్రతరం

### ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు పుట్టా లక్ష్మణ్

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** దేశంలో విద్యారంగంలో ప్రైవేటీకరణను నిరోధించడానికి రాబోయే రోజుల్లో పోరాటాలను మరింత తీవ్రతరం చేస్తామని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) జాతీయ ఉపాధ్యక్షుడు పుట్టా లక్ష్మణ్ తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకిలో సంఘం 90వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయని తెలిపారు. 90వ వార్షికోత్సవ ముగింపు వేడుకలలో భాగంగా జరిగిన జాతీయ కౌన్సిల్ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షునిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా పుట్టా లక్ష్మణ్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న చారిత్రాత్మక సంఘమైన ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సంఘం జాతీయ సమితికి, నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ప్రభుత్వ విద్యను పరిరక్షించడానికి, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు సాధించడానికి విద్యారంగంలో ప్రైవేటీకరణను నిరోధించడానికి రాబోయే రోజుల్లో పోరాటాలను మరింత తీవ్రతరం చేస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, రాజ్యాంగ బద్ధమైన హక్కుల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.

## పంచాయతీలకు విద్యుత్ షాక్

### వసూలు కాని కరెంట్ బకాయిలు
### నోటీసులు జారీ చేస్తున్న విద్యుత్ శాఖ

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** గ్రామాల్లో వెలుగులు నింపాల్సిన నిధులు మళ్లిపోతుండటంతో విద్యుత్ బకాయిల చీకట్లోకి వెళ్లేలా ఉన్నాయి. కేంద్రం నిధులు ఇస్తున్నా వాటి నుండి విద్యుత్ శాఖకు కోట్లాది రూపాయల మేర పెండింగ్ బకాయిలు చెల్లించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో కరెంట్ బకాయిల వసూళ్ల చేయడం విద్యుత్ శాఖకు పెద్ద తలనొప్పిగా తయారయింది. తమ ఖర్చులను భరించలేక, అధిక శాతం గ్రామ పంచాయతీలు విద్యుత్ బిల్లులు చెల్లించడం మానేశాయి. ఫలితంగా బకాయిలు పేరుకుపోయాయి. బకాయి ఉన్న బకాయిలను చెల్లించాలని పంచాయితీలపై వత్తిడి తెచ్చేందుకు విద్యుత్ శాఖ నోటీసులు జారీ చేస్తోంది. ఇక నిధుల కొరత కారణంగా కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లోని గ్రామ పంచాయతీలు బకాయిపడిన విద్యుత్ బిల్లులను చెల్లించడానికి ఇబ్బందులు పడుతున్నాయి. కొన్ని గ్రామ పంచాయతీలు బకాయిల్లో కొంత భాగం చెల్లించగా, మరికొన్ని విద్యుత్ బిల్లుల మాఫీని కోరుతున్నాయి. కాగా రాష్ట్రంలోని కరీంనగర్‌లో బకాయిలు రూ.11.26 కోట్లకు, జగిత్యాలలో రూ.62.40 కోట్లకు కరెంట్ బిల్లులు పెరిగాయి. తమ బకాయి బిల్లులలో కనీసం 15 శాతాన్ని చెల్లించాలని కోరుతూ విద్యుత్ శాఖ ఇటీవల గ్రామ పంచాయతీలకు నోటీసులు జారీ చేసింది. కరీంనగర్ జిల్లాలోని గ్రామ పంచాయితీలకు విద్యుత్ శాఖ నోటీసులతో అవి తమ సొంత నిధుల నుండి తాత్కాలికంగా రూ.5.71 కోట్లు చెల్లించాయి. నల్లగొండ జిల్లాలోని 868 గ్రామ పంచాయతీలు, వాటి ఆవాసాల పరిధిలో సుమారు రూ.162 కోట్లు కరెంటు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆసిఫాబాద్ జిల్లాలోని 335 గ్రామ పంచాయతీల్లో స్ట్రీట్ లైట్లు, వాటర్ వర్క్స్, సంబంధించిన విద్యుత్‌బిల్లుల బకాయిలు సుమారు రూ.2,93,34 చేరినట్లు తెలుస్తోంది.

పెద్దపల్లి జిల్లాలోని 385 గ్రామ పంచాయతీలు జూన్ 2026 వరకు విద్యుత్ శాఖకు రూ.62,40,36,827 బకాయిపడ్డాయి. నిధుల కొరత కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పంచాయతీలకు ఈ బకాయిల సమస్య తలెత్తిందని సర్పంచులు అంటున్నారు. బిల్లులు చెల్లించాలని విద్యుత్ అధికారులు వారిపై ఒత్తిడి తెస్తున్నారు. ఇది పంచాయతీల్లో తీవ్ర ఆందోళనను రేకెత్తించింది. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు అన్ని జిల్లాల్లోనూ మెజార్టీ పంచాయిలు కరెంటు బిల్లుల బకాయిలు పడినట్లు విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. గ్రామ పంచాయతీలు జనాభా ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులను అందుకుంటాయి. చిన్న పంచాయతీలు రూ.80 వేల నుండి రూ.1 లక్ష వరకు పొందుతుండగా, పెద్ద పంచాయతీలు రూ.2 లక్షల నుండి రూ.10 లక్షల వరకు పొందుతాయి. 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం ఇటీవల ఒక విధానాన్ని జారీ చేసింది. నిబంధనల ప్రకారం పంచాయతీలకు కేంద్ర నిధుల కేటాయింపులు అందుతున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి దానికి సరిపడా నిధులు మంజూరు కాలేదని పంచాయతీ ప్రతినిధులు చెబుతున్నారు.

# పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుపై అధ్యయనం

### విద్యుత్ సంస్థలపై రుణ భారం తగ్గించేలా నిరంతర చర్యలు

### విద్యుత్ శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు

### డిజిటల్ ట్విన్, అసెట్ హెల్త్ ఇండెక్స్‌పై ముఖ్యమంత్రి ప్రశంసలు



గురువారం విద్యుత్ శాఖపై అధికారులతో సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, తక్కువ ధరకు విద్యుత్ అందుబాటులోకి వచ్చేలా సమగ్ర ప్రణాళికలను తయారుచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో విద్యుత్ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... రాష్ట్రంలోని 130 రిజర్వాయర్ల వద్ద పంప్డ్ స్టోరేజ్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఉన్న అవకాశాలు, సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేయాలన్నారు. పోలవరం వద్ద పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటుపై వచ్చిన ప్రతిపాదన ప్రస్తావనకు వచ్చిన సందర్భంలో ముఖ్యమంత్రి ఈ సూచన చేశారు. ఈ మేరకు అధ్యయనం చేయడంతోపాటు... ఎకనమిక్ ఫీజిబిలిటీపై స్టడీ చేయాలన్నారు. ఇక ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఉన్నందున్న వివిధ రిజర్వాయర్లు.. ప్రాజెక్టుల్లో విద్యుత్ ఉత్పత్తి కష్టసాధ్యం కావచ్చనే అంశాన్ని ప్రస్తావిస్తూ... విద్యుత్ ఉత్పత్తికి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పారిశ్రామికీకరణ వేగం పుంజుకోవడంతో పాటు... ప్రతి ఆరేళ్లకూ విద్యుత్ వినియోగం రెట్టింపు అవుతుందని... దానికి అనుగుణంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అదే సమయంలో విద్యుత్ పంపిణీ నష్టాలను మరింత తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించారు.

**సోలార్ విద్యుత్‌పై మరింత దృష్టి:** సౌర విద్యుత్ ఉత్పత్తిని వీలైనంత మేర పెంచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పీఎం సూర్యఘర్ కింద 6 లక్షల సోలార్ కనెక్షన్లను సెప్టెంబరు నాటికి ఇన్‌స్టాల్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాన్ సూర్య ఘర్ కింద మరో 3 లక్షల కనెక్షన్లను త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. వీటితో పాటు మరో 10 లక్షల కనెక్షన్ల కోసం కేంద్రానికి దరఖాస్తు చేయాలని చెప్పారు. ఇక కుసుమ్ పథకం కింద లక్ష్యాన్ని పూర్తిచేస్తూనే, అదనంగా 2,000 మెగావాట్ల సామర్థ్యం కోసం కేంద్రాన్ని కోరాలని సీఎం సూచించారు. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ వంటి వనరులను సమన్వయం చేసుకుని తక్కువ ధరకు, నిరంతర విద్యుత్ అందించే వ్యవస్థను రూపొందించాలని సూచించారు. దీంతో పాటు విద్యుత్ కొనుగోలు ధరను ఈ ఏడాది యూనిట్‌కు రూ.4.60కు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సీఎం తెలిపారు. 2029 నాటికి యూనిట్ విద్యుత్ కొనుగోలు ధరను రూ.4కు తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తక్కువ ధర విద్యుత్ కొనుగోలుతోపాటు పవర్ స్వాపింగ్, కుసుమ్, సూర్యఘర్, పునరుత్పాదక విద్యుత్, స్టోరేజ్ వంటి వివిధ మోడళ్లను ఇంటిగ్రేట్ చేయాలన్నారు.

**విద్యుత్ సంస్థలకు రేటింగ్... కార్పొరేట్లతో పోటీ..** రాష్ట్రంలోని ఆరు విద్యుత్ సంస్థలకు పనితీరు ఆధారంగా రేటింగ్ విధానం తీసుకురావాలని సీఎం సూచించారు. ప్రతి సంస్థ సమర్థంగా పనిచేసేలా లక్ష్యాలు నిర్దేశించి, కార్పొరేట్ సంస్థలకు ధీటుగా విద్యుత్ సంస్థలను తీర్చిదిద్దాలని ఆదేశించారు. సంస్థల పనితీరు, ఆర్థిక సామర్థ్యం, నిర్వహణ సామర్థ్యాలను నిరంతరం సమీక్షించాలని చెప్పారు. విద్యుత్ కొనుగోళ్లలో ఆప్టిమైజేషన్ ద్వారా రూ.234 కోట్లు, ప్రాంప్ట్ పేమెంట్ రిబేట్ కింద రూ.100 కోట్లను ఆదా చేసినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సీఎం స్పందిస్తూ... విద్యుత్ సంస్థలపై రుణ భారాన్ని తగ్గించాలన్నారు. విద్యుత్ సంస్థల రుణాలపై నిరంతర సంప్రదింపులతో వడ్డీరేట్లను వీలైనంత మేర తగ్గించాలని ఆదేశించారు. సంస్థల పనితీరు మెరుగుపడుతున్న విషయాన్ని ఆర్థిక సంస్థల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ మేరకు ఆర్థిక సంస్థలతో సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆస్తుల కల్పన, మూలధన పెట్టుబడుల కోసం మాత్రమే ఇకపై విద్యుత్ సంస్థలు అప్పులు తీసుకోవాలి తప్ప... ఇతర అవసరాలకు అప్పులు చేసే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. టారిఫ్ పెంచకుండా... కొనుగోలు వ్యయం, వడ్డీ భారం, పంపిణీ నష్టాలను తగ్గించడం ద్వారా సంస్థల ఆర్థిక స్థితిని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్ సంస్థల్లో డిజిటల్ ట్విన్ వ్యవస్థ, అసెట్ హెల్త్ ఇండెక్స్ విధానాలను అమలు చేస్తున్న అధికారులను సీఎం చంద్రబాబు అభినందించారు. విద్యుత్ వ్యవస్థలోని ఆస్తుల పరిస్థితిని డిజిటల్‌గా పర్యవేక్షించడం, ట్రాన్స్ ఫార్మర్లు తదితర పరికరాల కండీషన్ ను ముందుగానే అంచనా వేసి మరమ్మతులు, మార్పులకు చర్యలు తీసుకోవడం ద్వారా వ్యయాన్ని తగ్గించడంతోపాటు నాణ్యమైన విద్యుత్ ను వినియోగదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవి, విద్యుత్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




ప్రయాణికుడికి బోర్డింగ్‌పాస్ అందిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, విజయవాడ యంపి కేశినేని చిన్ని

## గన్నవరం-వారణాసి విమానసర్వీసు ప్రారంభం

**గన్నవరం(కృష్ణా) , ఆగస్టు 13, ప్రభాతవార్త:** రాష్ట్రరాజధానికి అనుసంధానంగా ఉన్న ఏకైక విమానాశ్రయం గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం ఇక్కడి నుండి కొత్తగా వారణాసి, కోల్‌కత్తా విమానసర్వీసు గురువారం నుండి ప్రారంభమైంది.ఇండిగోసంస్థ ఈసర్వీసును నడుపుతుంది. వారంలో మూడురోజులపాటు నడిచే ఈసర్వీసు మధ్యాహ్నం 2.10గంటలకు కోల్‌కత్తాలో బయలు దేరి 3.55గంటలకు వారణాసి చేరుకుంటుంది. అక్కడినుండి బయలుదేరి సాయంత్రం 5.50గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సాయంత్రం 6.20కి గన్నవరం నుండి బయలుదేరి రాత్రి 8.15గంటలకు వారణాసి, 10.15గంటలకు కోల్‌కత్తా చేరుకునేలా షెడ్యూల్ రూపొందించారు. మొదటి రోజు గన్నవరం నుండి 130మంది ప్రయాణికులతో విమానం వారణాసికి బయలుదేరి వెళ్ళింది. నూతన సర్వీసు ప్రారంభోత్సవం సందర్భంగా గన్నవరం విమానాశ్రయంలో జరిగిన కార్యక్రమంలో విజయవాడ యంపి కేశినేని చిన్ని, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌లు పాల్గొని జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలి ప్రయాణికుడికి బోర్డింగ్‌పాస్‌ను అందజేశారు. ఈసందర్భంగా యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ శబరిమల యాత్రీకుల కోసం గన్నవరం నుండి కొచ్చిన్‌కు విమానసర్వీసులు ఏర్పాటు చేయాలని ఇండిగో సంస్థను కోరారు. ఈఏడాది గన్నవరం విమానాశ్రయంలో నూతన టెర్మినల్ భవనాన్ని ప్రారంభిస్తామన్నారు. ఇక్కడి నుండి మరిన్ని నగరాలకు విమానసర్వీసులు ప్రారంభించేలా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడిని కోరినట్లు తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లా నుండి ఎంతోమంది విదేశాల్లో ఉంటున్నారని, ఇక్కడి నుండి విదేశాలకు సర్వీసులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈదిశగా ప్రయత్నాలుచేస్తున్నట్లు తెలిపారు. గన్నవరం విమానాశ్రయం అభివృద్ధికి కేంద్రరాష్ట్రప్ర భుత్వాలు కృషిచేస్తున్నాయని యంపి కేశినేని చిన్ని తెలిపారు.దేశంలోని ప్రధాన నగరాలకు సర్వీసులు ప్రారంభించేలా కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. విమానాల రాకపోకలు పెరిగితే ఈప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో విమానాశ్రయం అధికారులు, ఇండిగో ప్రతినిధులు పాల్గొన్నారు.

## అనంతబాబు పిటిషన్ పై విచారణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,ఆగస్టు13, ప్రభాతవార్త:** డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై కోర్టులో విచారణ జరిగింది. శాసనమండలి సమావేశాలు జరుగనున్నందున సమావేశానికి హాజరయ్యేందుకు తనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని అనంతబాబు తరుపున పిటిషన్ వేశారు.ఈ బెయిల్ పై విచారించిన ప్రత్యేక కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునేద్ అహ్మద్ మోలానా ఇరుపక్షాల వాదనలు విన్నారు. ఈనెల 17వ తేదీ నుంచి శాసనమండలి సమావేశాలు జరుగుతున్నందున సమావేశానికి హాజరయ్యేందుకు తనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్ పై వాదనలు జరిగాయి.ఈ బెయిల్ పై విచారించిన న్యాయం మూర్తి ఈనెల 17వ తేదీన తీర్పు ఇవ్వనున్నారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ళ సుబ్బారావు తెలిపారు. హత్య కేసులో సాక్షులను ప్రభావితం చేశారనే కేసులో ముగ్గుర సాక్షులను న్యాయమూర్తి విచారించారు. అనంత బాబుకు బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉన్నందున బెయిల్ మంజూరు చేయవద్దని కోర్టులో తమ వాదనలు వినిపించామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు.

# వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం

### 'డయల్ యువర్ సిఎండి'కు విశేష స్పందన

### ఆరు నెలల్లో 1,087 ఫిర్యాదులు.. 1,046 పరిష్కారం

### ఫిర్యాదుల ఆధారంగా రూ.7.47 కోట్ల విలువైన 305 పనులు: సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి



**విశాఖపట్నం, ఆగస్టు 13 ప్రభాతవార్త:** వినియోగదారుల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ఎపిఇపిడిసిఎల్ ప్రారంభించిన 'డయల్ యువర్ ఎపిఇపిడిసిఎల్ సిఎండి' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని సంస్థ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. "సమస్యలు విని, స్పందించి, పరిష్కరించాలి" అనే విధానానికి అనుగుణంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు పాడేరు, తూర్పు గోదావరి, కాకినాడ, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి వినియోగదారుల సమస్యలను కేవలం స్వీకరించడమే కాకుండా, వాటి పరిష్కారం జరిగే వరకు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ సమర్థవంతమైన సేవలను అందించడమే ఎపిఇపిడిసిఎల్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎపిఇపిడిసిఎల్ ప్రతి వినియోగదారుడి ఫిర్యాదుపై సత్వర స్పందన, నిర్ణీత గడువులో పరిష్కారం అందించేందుకు కట్టుబడి ఉందని సిఎండి తెలిపారు. వోల్టేజ్, విద్యుత్ సరఫరా, కొత్త సర్వీసు కనెక్షన్లు, విద్యుత్ స్తంభాలు, లైన్లు, డిటిఆర్‌లకు సంబంధించిన సమస్యలు, పాలసీ స్థాయిలో జోక్యం లేదా మౌలిక సదుపాయాల సహకారం అవసరమయ్యే అంశాలను సాధారణంగా 15 రోజుల్లోపు పరిష్కరిస్తున్నామని తెలిపారు. మీటరింగ్, బిల్లింగ్‌కు సంబంధించిన ఫిర్యాదులను సగటున 2-3 రోజుల్లో, ప్రమాద ఘటనలు, ఉద్యోగులు, వినియోగదారులకు సంబంధించిన వైద్య క్లెయిమ్‌లతో సహా పరిహారానికి సంబంధించిన అంశాలను సాధారణంగా 7-15 రోజుల్లో పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఇతర వివిధ రకాల ఫిర్యాదులను కూడా ప్రాధాన్యతతో స్వీకరించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తున్నామని తెలిపారు.

**1912తో పాటు సిఎండికి నేరుగా ఫిర్యాదు చేసే అవకాశం:** వినియోగదారుల రోజువారీ సమస్యల పరిష్కారానికి 1912 వినియోగదారుల కాల్ సెంటర్ 24 గంటలూ ప్రత్యేక వ్యవస్థగా పనిచేస్తోందని సిఎండి తెలిపారు. దీనికి అదనంగా 'డయల్ యువర్ ఎపిఇపిడిసిఎల్ సిఎండి' కార్యక్రమం ద్వారా 86884 00499 నంబర్‌కు ఫోన్ చేసి వినియోగదారులు తమ సమస్యలను సంస్థ అత్యున్నత స్థాయికి నేరుగా తెలియజేసే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. 1912 వ్యవస్థతో పాటు సిఎండి స్థాయిలో నేరుగా సమస్యలను తెలుసుకునే ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారుల సమస్యలపై సంస్థ మరింత బాధ్యతాయుతంగా, వేగంగా స్పందించేందుకు వీలవుతోందని తెలిపారు.

2026 ఫిబ్రవరి 9న ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా గత ఆరు నెలల్లో 1,087 ఫిర్యాదులు అందగా, వాటిలో 1,046 ఫిర్యాదులను పరిష్కరించినట్లు సిఎండి వెల్లడించారు. మిగిలిన ఫిర్యాదులను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ,

## ఓటరు నమోదుకు విద్యాసంస్థల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలి

**విజయవాడ, ఆగస్టు 13, ప్రభాతవార్త :** అర్హులైన యువతకు ఓటుహక్కు కల్పించేందుకు విద్యాసంస్థల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. వెలగపూడి సచివాలయం నుండి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో పోలింగ్ కేంద్రాలు, ఓటరు నమోదు, ఫారం-6,7,8లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా యాదవ్ మాట్లాడుతూ 18ఏళ్ళు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకునేందుకు కళాశాలలు, విద్యాసంస్థల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు. మహిళలు, వృద్దులు, వికలాంగులు, కొండప్రాంతాల ప్రజలను దూరప్రాంతంలో ఉన్న కార్యాలయాలకు పిలిపించకుండా ఈఆర్వో, ఏఈఆర్వో స్థాయిలో సమస్యలను పరిష్కరించాలన్నారు. ఓటర్లపేర్లు, తల్లిదండ్రుల పేర్లలో అక్షరదోషాల సవరణకు ఈసీఐ నిబంధనలు, సు ప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణ నిర్వహించాలని సూచించారు. ఈసిఐ నెట్ యూజర్‌నేమ్, పాస్‌వర్డ్, ఓటిపిల భద్రతపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని యాదవ్ అధికారులను ఆదేశించారు.

## ఢిల్లీ స్కూళ్లలో ఇకపై ఇండ్లీ సాంబార్ వడ్డన

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** విద్యార్థులకు ఢిల్లీ ప్రభుత్వం పోషకవిలువలున్న ఉపాహారం అందిస్తోంది.పీఎం పోషణ్ అభియాన్ మెనూలో భాగంగా ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల్లో ఇడ్లీసాంబార్ వడ్డించనున్నారు. ఆగస్టు 24 నాటికి ఇడ్లీసాంబార్‌ను తప్పనిసరిగా అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఏజెన్సీలను ప్రభుత్వం ఆదేశించింది. పీఎం పోషణ్ సవరించిన మెనూ ప్రకారం రాగి హల్వా స్థానంలో గోధుమ పిండి, శనగ మసాలా, అలాగే వెజిటబుల్ దలియా స్థానంలో జొన్నలు, సజ్జలను చేర్చారు. దీనితో పాటు రాబోయే రెండు వారాల్లో విద్యార్థులకు ఇడ్లీసాంబార్‌ను అందించనున్నారు. ఆగస్టు 24 నాటికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని విద్యా శాఖ పాఠశాలలను, అమలు చేసే ఏజెన్సీలను ఆదేశించింది. సవరించిన మెనూలోని చాలా అంశాలు తక్షణమే అమల్లోకి వస్తున్నప్పటికీ, ఇడ్లీసాంబార్ అమలును వెంటనే చేపట్టాల్సిన అవసరం లేదని ప్రభుత్వం తెలిపింది. ఇడ్లీ తయారీకి ప్రత్యేక పరికరాలు, పదార్థాలు, రవాణా సదుపాయాలు, శిక్షణ పొందిన సిబ్బంది తదితర అవసరాల రీత్యా దీని అమలుకు రెండు వారాల గడువు ఇచ్చారు. అయితే వారంలో ఆరు రోజులు మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## ముందు మీరు భారత్‌కు రండి..తర్వాత పిటిషన్ విచారిస్తాం

### విజయ్ మాల్యాకు బాంబే హైకోర్టు చురకలు

**ముంబయి, ఆగస్టు 13:** పరారీలో ఉన్న ప్రముఖ వ్యాపారవేత్త విజయ్ మాల్యా దాఖలు చేసిన పిటిషన్లపై బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తాను భారత్‌కు ఎప్పుడు తిరిగి వస్తారో స్పష్టం చేస్తూ అఫిడవిట్ దాఖలు చేస్తే తప్ప పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుల చట్టం చట్టబద్ధతను సవాలు చేస్తూ ఆయన వేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టబోమని ధర్మాసనం తెగేసి చెప్పింది. దేశం దాటి విదేశాల్లో తలదాచుకుంటూ, భారతీయ న్యాయస్థానాల పరిధికి లొంగకుండా క్రిమినల్ బాధ్యతల నుంచి తప్పించుకోలేరని కోర్టు వ్యాఖ్యానించింది. విజయ్ మాల్యా వేసిన రెండు వేర్వేరు పిటిషన్లను ఒకేసారి విచారించలేమని, విదేశాల్లో ఉంటూ రాజ్యాంగబద్ధతను సవాలు చేసే పిటిషన్‌ను కొనసాగించలేరని ధర్మాసనం స్పష్టం చేసింది. భారత్‌కు తిరిగి వస్తే సమస్యకు పరిష్కారం చూపుతామని సూచిస్తూ, ఆయన ఎప్పుడు తిరిగి వస్తారో సమయపాలనతో కూడిన వివరణ ఇవ్వాలని ఆదేశించింది. మరోవైపు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తరఫున వాదనలు వినిపించిన సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పరారీలో ఉన్న నేరస్థులు విచారణకు సహకరించకుండా కోర్టులను ఆశ్రయించకుండా పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుల చట్టం చట్టంలోని సెక్షన్ 14 అడ్డుకుంటుందని తెలిపారు. బ్రిటన్‌లో మాల్యా అప్పగింత ప్రక్రియ ఆఖరి దశకు చేరుకుందని, ఇలాంటి పిటిషన్లతో ఆ ప్రక్రియకు ఆటంకం కలగకూడదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో, పిటిషన్ వెనక్కి తీసుకుంటారా లేదా భారత్‌కు తిరిగొచ్చే తేదీని ఖరారు చేస్తారా అని ప్రశ్నిస్తూ హైకోర్టు విచారణను వాయిదా వేసింది.

## హాఫీజ్ సయీద్‌కు గులాంను : పాక్ మాజీ మంత్రి

**ఇస్లామాబాద్, ఆగస్టు 13:** పాకిస్థాన్ మాజీ మంత్రి షేక్ రషీద్ అహ్మద్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర దుమారం రేపుతున్నాయి. ముంబయి ఉగ్రదాడుల సూత్రధారి, లష్కరే తోయిబా (ఎల్ఈటీ) వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌కు తాను గులాంను అని ఆయన బహిరంగంగా ప్రకటించారు. లష్కరే తోయిబా కీలక నేతలతో వేదికను పంచుకుంటూనే, భారత్‌ను ఉద్దేశించి ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒక బహిరంగ సభలో ప్రసంగించిన షేక్ రషీద్, "నేను హాఫీజ్ సాహెబ్‌కు బానిసను" అని వ్యాఖ్యానించారు. తన మొబైల్ ఫోన్‌లో హాఫీజ్ సయీద్ ఫోన్ నంబర్ ఉన్నందునే అమెరికా తనపై నిషేధం విధించిందని ఆయన పేర్కొన్నారు. లష్కరే తోయిబా సీనియర్ కమాండర్ ఖలీద్ మసూద్ సంధు, సలహా కమిటీ సభ్యుడు కారీ మహ్మద్ యాకూబ్ షేక్‌లతో కలిసి ఆయన వేదికపై కనిపించడం గమనార్హం. ఇదే సభలో భారత్‌ను ఉద్దేశించి రషీద్ విద్వేషపూరిత వ్యాఖ్యలు చేశారు. భారత్ గనుక పాకిస్థాన్ వైపు కన్నెత్తి చూస్తే సర్వనాశనమవుతుంది. ఆ తర్వాత భారత్‌లో ఏ పక్షీ కూయదు, ఏ గుడిలోనూ గంట మోగదంటూ రెచ్చగొట్టేలా హెచ్చరించారు. పాకిస్థాన్‌తో పాటు హాఫీజ్ సయీద్‌కు తాను పూర్తి మద్దతు ఇస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.

## లడక్‌లో భూప్రకంపనలు.. రిక్టర్‌స్కేలుపై 5.5గా నమోదు

**లేహ్, ఆగస్టు 13:** లడఖ్ లోని లేహ్ ప్రాంతంలో గురువారం ఉదయం భూప్రకంపనలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.5గా నమోదైనట్లు జాతీయ భూకంప విజ్ఞాన కేంద్రం వెల్లడించింది. ఈ భూకంపం కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని అధికారులు ధ్రువీకరించడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఈరోజు ఉదయం సుమారు 6 గంటల సమయంలో లేహ్‌లో భూమి కంపించింది. భూ ఉపరితలానికి దాదాపు 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం కేంద్రీకృతమై ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు.

## తల్లి,సోదరుడిని హత్యచేసిన భారతీయుడి అరెస్టు

**మాసాచుసెట్స్,ఆగస్టు 13:** అమెరికాలో 17 ఏళ్ల భారతీయ సంతతి వ్యక్తి తన తల్లి, సోదరుడిని హత్య చేశాడు. మసాచుసెట్స్ శివారుప్రాంతంలో జరిగిన ఈ కేసులో నిందితుడిని అర్జున్ అరవింద్‌గా గుర్తించారు. అతనిపై పలు నేరాభియోగాలు నమోదు చేశారు. 14 ఏళ్ల సోదరుడు సిద్దార్థ అరవింద్, 45 ఏళ్ల సుధా వెంకటేశన్ హత్యకు గురయ్యారు. ఇంట్లోని ఇద్దర్నీ చంపేసి అర్జున్ తన తల్లి కారుతో పరారీ అయ్యాడు. ఏ ఆయుధంతో అతను తన ఫ్యామిలీని చంపేశాడన్న విషయాన్ని ఇంకా మెడికల్ ఆఫీసర్లు ధ్రువీకరించలేదు. ఆక్టాన్‌లో ఉన్న మార్థా లేన్ ఇంటిలో ఈ మర్డర్ జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. బోస్టన్‌కు సుమారు 48 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రాంతం ఉన్నది. ఈనెల 11వ తేదీన ఆక్టన్ పోలీసులకు అర్జున్ తండ్రి నుంచి ఫోన్ వెళ్లింది. ఇంట్లో ఉన్న కుటుంబీకులు రెస్పాండ్ కావడం లేదని అతను ఫిర్యాదు చేశాడు. వారి ఇంటికి ఓ ట్యూటర్ వెళ్లగా, ఇంట్లో ఎవరూ కాంటాక్టు కాలేదు. దీంతో ఆ ట్యూటర్ అర్జున్ తండ్రికి ఫోన్ చేశాడు. అయితే నిందితుడి తండ్రి ఇంటికి ఫోన్ చేసే ప్రయత్నం చేశాడు. కానీ ఫోన్‌కు స్పందించకపోవడంతో అతను పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సిద్ధార్ధ్ అనే వ్యక్తి ఫస్ట్ ఫ్లోర్‌లో, సుధా అనే వ్యక్తి బేస్మెంట్‌లో శవాలై కనిపించారు. హత్యకు పాల్పడిన అర్జున్ తన తల్లి కారుతో పరారీ అయినట్లు గుర్తించారు. వేలాండ్‌లోని ఓ పార్కింగ్ ప్రదేశంలో అర్జున్ కారులో ఉన్నట్లు పోలీసులు పసికట్టారు.అతన్ని కస్టడీలోకితీసుకున్నారు. ఇటీవల అర్జున్ ప్రవర్తన సరిగా లేదని గుర్తించారు.ఇంటర్నెట్, చాట్‌జీపీటీలో ఫ్యామిలీహత్యకు చెందినఅంశాలను అతను సెర్చ్ చేసినట్లు తెలిసింది.

### ఎన్‌హెచ్ఏఐ కొత్త నిబంధనలు..

## 10 నిమిషాల్లో చేరుకోకపోతే అంబులెన్స్‌కు రూ.10 వేల జరిమానా

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** జాతీయ రహదారులపై ప్రమాదాలు జరిగినప్పుడు సత్వర వైద్య సహాయం అందేలా జాతీయ రహదారులశాఖ అంబులెన్స్‌లు, క్రేన్లు, పెట్రోలింగ్ వాహనాల పనితీరుపై నిబంధనలను మరింత కఠినతరం చేసింది. ప్రమాద సమాచారం అందిన 10 నిమిషాల్లో ఘటనాస్థలికి చేరుకోని అంబులెన్స్‌కు రూ.10వేలు జరిమానా విధించనున్నారు. అలాగే ప్రమాద బాధితుడిని అత్యంత కీలకమైన గోల్డెన్ అవర్‌లోగా ఆసుపత్రికి తరలించడంలో విఫలమైనా అదే మొత్తంలో జరిమానా ఉంటుంది.ఎన్‌హెచ్ఏఐ పరిధిలోని దాదాపు 50వేల కిలోమీటర్ల జాతీయ రహదారులపై సుమారు 3,000 అంబులెన్స్‌లు, 1,000 చొప్పున పెట్రోలింగ్ వాహనాలు, క్రేన్లు పనిచేస్తున్నాయి. ఈ వాహనాలన్నింటికీ జీపీఎస్‌తో పాటు ఎన్‌హెచ్ఏఐకేర్ యాప్‌ను నిర్వహించే ప్రత్యేక మొబైల్ పరికరాలను అమర్చారు. ప్రమాద ప్రాంతానికి సంబంధించిన సమాచారాన్ని ఈ యాప్ ద్వారా స్పందించే వాహనాలకు చేరవేయడంతో పాటు, అత్యవసర సమయంలో చేపట్టిన చర్యలు, ఇతర వివరాలను కూడా నమోదు చేస్తారు.

## 600 మంది నిరసనకారులపై రాంచి పోలీసుల ఎఫ్ఐఆర్

### 100 మందిపేర్లతోపాటు 500 మంది అజ్ఞాత అభ్యర్థులని నమోదు

రాంచి, ఆగస్టు 13: జార్ఖండ్ రాజధాని రాంచీలో ఉద్యోగార్థుల నిరసనలు, విద్యార్థుల ఆగ్రహ జ్వాలలు మరింత ఉధృతంఅవుతున్నాయి. రిక్రూట్‌మెంట్ పరీక్షల నిర్వహణలో అక్రమాలు జరిగాయంటూ జెపిఎస్‌సిజెపిఎస్ ది రిఫార్మ్ మంచ్ ఆధ్వర్యంలో రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియంలో చేపట్టిన నిరసన ప్రదర్శన గురువారానికి ఏకంగా 20వ రోజుకు చేరుకుంది. తమ డిమాండ్లు తీరేవరకు పోరాటాన్ని విరమించేదే లేదని స్పష్టం చేయడంతో అక్కడి వాతావరణం ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలోనే గురువారం అసెంబ్లీ దిగ్బంధనానికి యత్నించిన ప్రదర్శనకారులు, మార్చ్ నిర్వహిస్తున్న విద్యా ర్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో పాటు, వాటర్ కెనన్లు, భాష్పవాయు గోళాలను ప్రయోగించి విచక్షణారహితంగా చెదరగొట్టారు. శాంతిభద్రతల ఉల్లంఘన పేరుతో ఏకంగా 600 మంది నిరసనకారులపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వీరిలో 100 మంది పేర్లను నేరుగా చేర్చగా, మరో 500 మంది అజ్ఞాత విద్యార్థులు, ఇతర నిరసనకారులను నిందితులుగా చేర్చడం సంచలనం సృష్టిస్తోంది. ఈ పోలీస్ చర్యలతో జార్ఖండ్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.విద్యార్థులపై దౌర్జన్యాన్ని నిరసిస్తూ బీజేపీ రాష్ట్రవ్యాప్త బంద్ పాటించడమే కాకుండా, సీఎం హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఉద్యమాన్ని తొక్కేసేందుకు ప్రయత్నిస్తోందని తీవ్ర స్థాయిలో మండిపడింది. రిక్రూట్‌మెంట్ కుంభకోణంపై వారం రోజుల్లోగా సీబీఐ విచారణకు ఆదేశించకపోతే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని మాజీ ముఖ్యమంత్రి రఘుబర్ దాస్ ప్రభుత్వం తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 2024 ఎక్సైజ్ కానిస్టేబుల్ శారీరక పరీక్షల సమయంలో ప్రాణాలు కోల్పోయిన 19 మంది అభ్యర్థుల కుటుంబాలకు రూ. 1 కోటి చొప్పున పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు ఈ వ్యవహారంలో ప్రభుత్వం వేసిన ఎస్ఐటీ కమిటీలో పదే పదే సభ్యులను మారుస్తుండటంతో దాని విశ్వసనీయతపై ఏబీవీపీ తీవ్ర సందేహాలు వ్యక్తం చేస్తూ, దేశవ్యాప్తంగా 1,200కి పైగా విశ్వవిద్యాలయాల్లో ఆందోళనలు చేపడతామని ప్రకటించింది.

## విజయవాడలో నేడు కంపెనీ స్పెసిఫిక్ డ్రైవ్

**విజయవాడ, ఆగస్టు 13, ప్రభాతవార్త :** రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అగష్టు 14వతేదీ శుక్రవారం విజయవాడలో కంపెనీ స్పెసిఫక్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి నైపుణ్య అధికారి సి.మధుభూషణరావు, జిల్లానైపుణ్యాధికారి ఎస్.శ్రీనివాసరావులు తెలిపారు. విజయవాడ గాయత్రీ నగర్‌లోని ఆధ్యాస్టోర్, పాత ఎస్‌బీఐ బ్రాంచ్, జుడియో స్పోర్ట్స్ ఎదురుగా ఉదయం 9గంటల నుండి డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 18సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు వయస్సు గల యువతీయువకులు ఈడ్రైవ్‌కు హాజరుకావాలని కోరారు. అభ్యర్దులకు కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేస్తారని, అసక్తికల అభ్యర్దులు హాజరుకావాలని సూచించారు.

## హార్‌ఘర్ తిరంగా ర్యాలీకి విశేషస్పందన

**విజయవాడ, ఆగస్టు 13, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విజయవాడలో నిర్వహించిన హార్‌ఘర్ తిరంగా ర్యాలీకి ప్రజల నుండి విశేషస్పందన లభించింది. విజయవాడ బందరురోడ్‌లోని కలెక్టరేట్ వద్ద జిల్లాకలెక్టర్ లక్ష్మీశా ర్యాలీని ప్రారంభించగా, ఇక్కడి నుండి ప్రారంభమైన ర్యాలీ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వరకు సాగింది, ఈ ర్యాలీలో జాతీయజెండాలు చేతపట్టిన విద్యార్థినీవిద్యార్దులు, యువత, క్రీడాకారులు, అధికారులు, పోలీస్‌లు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుంచి త్రయాహ్నిక వరుణ యాగాలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 13, ప్రభాతవార్త :** సమృద్ధిగా వర్షాలు కురిసి సకల లోకకల్యాణార్థం ఇంద్రకీలాద్రిపై ఆగస్టు 14 నుండి 16 వరకు త్రయాహ్నిక "వరుణ యాగములు, వరుణ జపములు నిర్వహిస్తున్నట్లు ఇఓ వికె శీనా నాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ ఉత్తర్వుల ప్రకారం దుర్గాఘాట్ మరియు పాత యాగశాల వేదికలుగా 3 రోజుల పాటు విశేష హోమాలు, జపాలు, ఘటాభిషేకాలను రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను నివారించి, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, నదులు, చెరువులు, జలాశయాలు నిండి రైతాంగం సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో ప్రత్యేక వైదిక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.


మొదటి రోజు ది.14.08.2026 (శుక్రవారం) ఉదయం 06:15 నుండి 08:30 వరకు (దుర్గాఘాట్ వద్ద) విఘ్నేశ్వర పూజ, వరుణ అనువాక సహిత కారక పారాయణలు, ఉదయం 09:00 నుండి (పాత యాగశాల వద్ద) విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, మండపారాధన, ప్రధాన దేవతలు, వరుణ, ఋష్య శృంగ, నవగ్రహ, అష్ట దిక్పాలకులకు పురుష సూక్త విధానాన పూర్వక పూజలు, సాయంత్రం 04:00 నుండి 06:00 వరకు గణపతి, ఇంద్ర, వరుణ, ఋష్య శృంగ, మండప దేవతా ఆవాహనలు మరియు మండప పూజ, రెండవ రోజు 15వ తేదీన శనివారం ఉదయం 6:30 నుండి 8:30 వరకు దుర్గాఘాట్ వద్ద వరుణ అనువాక కార్యక్రమము, మండప పూజ, ఉదయం 9గంటల నుండి 11 వరకు పాత యాగశాల వద్ద రుద్రహోమం, సాయంత్రం వివిధ హోమములు, మండప దేవతా హోమములు, విశేష పూజలు, మూడవ రోజు 16వ తేదీన ఆదివారం ఉదయం 6:30 గంటలకు దుర్గాఘాట్ నుండి పవిత్ర కృష్ణానదీ జల గ్రహణము, ఉదయం 7 గంటలకు శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో మహాన్యాస పారాయణము. ఉదయం 7:30 గంటలకు శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో "ఘటాభిషేకం" ప్రారంభం, శత అనువాహక, కారక పారాయణాలు, మండప దేవతా హోమములు, జయాదులు, ఉదయం 10:30 గంటలకు పాత యాగశాల వద్ద "మహా పూర్ణాహుతి" తో ఉత్సవ సమాప్తి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సకాల వర్షాలు, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ దేవాదాయ శాఖ నుండి ఈ కార్యక్రమం చేపడుతున్నామని ఈవో వివరించారు.

**ఇంద్రకీలాద్రిపై కొత్త భద్రతా సంస్కరణలు**

ఇంద్రకీలాద్రికి విచ్చేసే భక్తుల భద్రతను మరింత మెరుగుపరచడానికి, అలాగే సులభతర దర్శనం కల్పించేందుకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో సీనా నాయక్ గారు పలు కీలక పరిపాలన మరియు భద్రతా సంస్కరణలను ప్రకటించారు. స్కానింగ్ పాయింట్ వద్ద కొత్త గేట్ మరియు మొబైల్ ఫోన్ల నిషేధంకొత్త స్కానింగ్ పాయింట్, భక్తులను తనిఖీ చేయడానికి ప్రధాన స్కానింగ్ పాయింట్ వద్ద సరికొత్త భద్రతా గేటును ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలోకి మొబైల్ ఫోన్లను తీసుకురావడాన్ని పూర్తిగా నిషేధించారు. కొత్త సెక్యూరిటీ చెక్ పాయింట్ వద్ద హోంగార్డులు మరియు అజైల్ సెక్యూరిటీ సిబ్బంది భద్రతను మరింత కఠినతరం చేయాలని ఈవో ఆదేశించారు. భక్తులందరూ క్యూ లైన్లలోకి ప్రవేశించే ముందే తమ మొబైల్ ఫోన్లను ఆలయం కేటాయించిన కౌంటర్లలో తప్పనిసరిగా డిపాజిట్ చేయాలన్నారు.


# పరిమళంతో జ్ఞాపకశక్తి మెరుగు

**అమ్మకేస్తే జాగ్రత్తగా దాస్తుందని, పిల్లలు వస్తువులను మనకిస్తారు. తీరా వాళ్లడిగినప్పుడే చిక్కంతా. జాగ్రత్తగా దాచిపెట్టామని మాత్రమే గుర్తుంటుంది. అయితే.. ఎంతకూ జ్ఞాపకం రాదు.**



పని ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు వంటివి ఎదురైనప్పుడు జ్ఞాపకశక్తి దూరమవుతుంటుంది. అలాగే మెనోపాజ్ సమయంలోనూ ఇది తగ్గుతుంటుంది. దీన్ని తిరిగి తీసుకురావడంలో పరిమళద్రవ్యాలు సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడులో మరుగున పడే జ్ఞాపకాలను తిరిగి పరిమళద్రవ్యాల వాసనలతో బయటకి తేవొచ్చని పిట్స్ బర్గ్ యూనివర్సిటీ ఆఫ్ మెడిసిన్ పరిశోధకుల బృందం తాజాగా ఓ అధ్యయనంలో తేల్చింది. జ్ఞాపకం తెచ్చుకోవడం కోసం తీవ్రంగా ఆలోచించేటప్పుడు మెదడు వెంటనే స్పందించదు. అయితే తీవ్ర ఒత్తిడివల్ల మెదడులోని అక్కడి భాగం నియంత్రణకు గురవుతుంది. ఈ సమస్య ఉన్న కొందరికి కాఫీ గింజలు, లవంగ మొగ్గలు, నారింజ ఎసెన్షియల్ ఆయిల్ వంటివాటితో చేసిన కొన్నిరకాల పరిమళద్రవ్యాల వాసనలను చూపించారు. దాంతో దూరమైన వారి జ్ఞాపకాలు క్రమేపీ తిరిగి రావడం మొదలయ్యాయి. చిన్న చిన్న విషయాలను కూడా ఒత్తిడి మర్చిపోయేలా చేస్తోంది. అందుకే ఉదయం ఇంటిపని మొదలు పెట్టేటప్పుడు లేదా రాత్రి నిద్రపోయే ముందు గదిని సహజసిద్ధమైన పరిమళాలతో నింపితే చాలు. జ్ఞాపకశక్తిని కాపాడుకోవచ్చు. మరిగించిన ముప్పావుకప్పు నీటిలో నాలుగు టేబుల్‌స్పూన్ల తులసి ఆకులు వేసి రెండు నిమిషాలు మరగనిచ్చి చల్లార్చాలి. దీన్ని వడకట్టి స్ప్రే సీసాలో నింపాలి. ఇందులో ముప్పావు కప్పు డిస్టిల్ వాటర్, అయిదు చుక్కల నిమ్మ ఎసెన్షియల్ ఆయిల్ వేసిబాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ఇల్లంతా స్ప్రే చేస్తే చాలు. అలాగే చిన్న గిన్నె లేదా మట్టికుండలో గుప్పెడు నారింజపండు ముక్కలు ఎడెనిమిది లవంగాలు, చిన్నచిన్నగా కట్ చేసిన అయిదారు దాల్చినచెక్క ముక్కలను వేయాలి. ఇవి మునిగేలా నీటిని పోసి బాగామరిగిస్తే చాలు. ఇల్లంతా సువాసనతో నిండుతుంది. కుండీలో విరిసిన గులాబీలు నాలుగింటిని వాజ్‌లో ఉంచి భోజనబల్ల లేదా టీపాయిపై సర్దాలి. గులాబీల పరిమళం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తూనే ఉల్లాసంగానూ ఉంచుతుంది.

# చిన్న చిట్కా పెద్ద మార్పు !



**వంట చేసే క్రమంలో వెలువడే కొన్ని వాయువులు పర్యావరణాన్ని కలుషితం చేయడంతో పాటు మన ఆరోగ్యానికీ ముప్పు తెచ్చిపెడతాయి. ఇలా జరగకుండా ఉండాలంటే వంట చేసే క్రమంలో చిన్న చిన్న జాగ్రత్తలు, చిట్కాలు తెలుసుకుందాం..**

వంట చేసే క్రమంలో కొంతమంది పాత్రలపై మూత పెట్టరు. మరికొందమంది సగం వరకే పెట్టి వదిలేస్తారు. మూత పెట్టకుండా వండుకోవడం వల్ల 20 శాతం అదనంగా ఇంధనం వాడాల్సి వస్తుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి కాబట్టి ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవడం మంచిది. ఆహారాన్ని మాటిమాటికీ వేడి చేయడం ఆరోగ్యకరం కాదు. పైగా దీని వల్ల కూడా గ్యాస్ వృథా అవుతుంది. తద్వారా పర్యావరణానికి నష్టమే. ఓపిక లేక, సమయం సరిపోక.. కొంతమంది కాయ గూరలను పెద్ద పెద్ద ముక్కలుగా తరుగుతారు. పెద్ద అయితే ముక్కలు ఉడకడానికి ఎక్కువ సమయం పడుతుంది.. గ్యాస్ కూడా వృథా! అదే చిన్న ముక్కలుగా కట్ చేస్తే.. త్వరగా ఉడికి పోతాయి.. కాలుష్యమూ తగ్గుతుంది.. అంతేకాదు.. కూర రుచి గానూ ఉంటుంది. కిచెన్‌లో పోగయ్యే తడి చెత్త కూడా వాతావరణం కాలుష్య కారకమే! అయితే ఈ వృథాతో పాటు కుళ్లిపోయిన కాయగూరలు/పండ్లు, వాడిన కాఫీ/టీ పొడి పిప్పి, కోడిగుడ్డు పెంకులు, టీ బ్యాగ్స్.. వంటివన్నీ కలిపి కంపోస్ట్ ఎరువుగా మార్చితే.. ఇటు దీన్ని ఇంట్లో పెంచుకునే మొక్కలకు ఎరువుగానూ ఉపయోగపడు తుంది. ఎవరి కిచెన్‌లో చూసినా ప్లాస్టిక్ డబ్బాలు, ప్లాస్టిక్ కవర్లే దర్శనమిస్తుంటాయి. నిత్యావసరాలు, కాయగూరలు తీసుకురావ డానికి చాలామంది ప్లాస్టిక్ సంచులే ఉపయోగిస్తారు. వీటికి బదులుగా క్లాత్ బ్యాగ్స్ ఉపయోగించడం, నిత్యావసరాలను గాజు/ స్టీల్/సిలికాన్‌తో తయారుచేసిన డబ్బాల్లో భద్రపరచు కోవడం.. వంటివీ కిచెన్‌లో కాలుష్యాన్ని తగ్గించుకునేం దుకు చక్కటి ప్రత్యామ్నాయ మార్గాలు.

# శ్రావణ మాసం

హిందూ సంప్రదాయంలో శ్రావణ మాసం విశిష్టమైనదిగా భావిస్తారు. చాంద్రమానం ప్రకారం.. తెలుగు మాసాల్లో ఐదో మాసం శ్రావణ మాసం. పౌర్ణమి తిది రోజు చంద్రుడు శ్రవణ నక్షత్రంలో ఉంటాడు కాబట్టి ఈ మాసానికి శ్రావణ మాసం అని పేరు వచ్చింది. అలాగే.. స్థితికారుడైన శ్రీ మహావిష్ణువు యొక్క జన్మ నక్షత్రం కూడా శ్రావణ నక్షత్రం కాబట్టి శ్రావణ మాసం అని కూడా వచ్చిందని చెబుతారు. ఈ మాసంలో చేసే పూజలు ఎంతో విశిష్టమైనవిగా హిందు ఆచారాన్ని పాటించే వారి నమ్మకం. దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణ మాసం లక్ష్మీ దేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘసుమంగళీ ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దల ఉవాచ. తిథులతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణ మాసం మాత్రమే. అందుకే దీన్ని అత్యంత శుభప్రదమైన మాసంగా భావిస్తారు. ఈ శ్రావణ మాసంలో శివ కేశవులను నిష్ఠతో, అత్యంత భక్తి శ్రద్దలతో పూజిస్తారు. శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈమాసంలో ప్రతి రోజూ విశిష్టతతో కూడుకున్నదే. ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని నమ్మకం.

# ఆధారం ఇస్తేనే ఆరోగ్యంగా..

**ఎండా, వానా, చలీ.. వంటివాటి నుంచి మనం రక్షణ ఏర్పాటు చేసుకున్నట్లే మొక్కల విషయం లోనూ జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే అవి ఆరోగ్యంగా ఉంటాయి.**



వర్షం, బలమైన గాలుల వల్ల పొడవుగా ఉన్నవీ, కాయలూ, పండ్లతో ఉన్న మొక్కలు రకాలూ ఇట్టే విరిగిపోతుంటాయి. అలాకాకుండా ఉండాలంటే మొక్కలను గ్రిల్‌కో,పెద్ద చెట్టుకో తాడుతో కట్టేయాలి. వర్షాకాలంలో కుండీల్లో అదనపు నీరు నిలిచి మొక్కలు కుళ్లిపోయే ప్రమాదం ఉంది. వీలైతే వాటిని రూఫ్ కిందకో, పెద్ద చెట్టు నీడకో తెచ్చి పెట్టడం మేలు. ఆ అవకాశం లేకపోతే మొదలు చుట్టూ ప్లాస్టిక్ షీట్ కప్పేయండి. తరచూ వర్షాల్లో తడవడంవల్ల ఆకులూ, పూలూ వాడిపోవడం, కుళ్లిపోవడం జరగొచ్చు. అలాంటివాటిని ఎప్పటికప్పుడు తీసేయాలి. లేదంటే ఈ సమస్య మిగిలిన భాగాలకూ వ్యాపించొచ్చు. ఇలాంటప్పుడు బేకింగ్ సోడా, కార్న్‌పౌడర్, దాల్చినచెక్క పొడి వంటివి చల్లుకుంటే సరి. తెగుళ్లను నియంత్రించొచ్చు.

# అలసట లేకుండా పని చేయాలంటే..



**ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరి సలపని పనులు.. క్షణం తీరి కుండదు.. ఒత్తిడి, అలసట.. ఈ విధంగా అలసట రాకుండా ఉండాలంటే శరీరంలో తగినంత శక్తి ఉండాలి. మరి ఆ శక్తి రావాలంటే ఏం చేయాలి?**

ప్రొటీన్లు మెండుగా ఉండే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల శరీర కండర వ్యవస్థ దృఢమవుతుంది. దీంతో ఎలాంటి అలసట లేకుండా సునాయాసంగా పనులు చేసుకోవడం సాధ్యమవుతుంది. అలాగే ప్రొటీన్లు గుండె బలంగా ఉండేందుకు, రోగ నిరోధకశక్తిని పెంపొందిం చేందుకూ దోహదం చేస్తాయి.

అవసరమైన మేరకు ప్రొటీన్లు లభించే ఆహారం తీసు కుంటే తక్కువ క్యాలరీలతోనే కడుపు నిండిన భావన కూడా కలుగుతుంది.

**నట్స్...** ప్రొటీన్లతో నిండిన బాదం పప్పు, పిస్తా, అక్రోట్ వంటి గింజలను ప్రతిరోజూ పరిమి తంగా తీసుకోవడం మంచిది. అవి గుండెకు మేలు చేస్తాయి. సలాడ్లు కూరగాయలతో కూడా వీటిని కలుపుకొని తినొచ్చు. అయితే నట్స్‌లో క్యాలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవాలి.

**పాలు, పాట పదార్థాలు ...** ...కండరాల నిర్మాణానికి తోడ్పడే ప్రొటీన్లు పాల పదార్థాల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటు తగ్గటానికి తోడ్పడతాయి. ఈ క్రమంలో తక్కువ కొవ్వు ఉండే పాల పదార్థాలను తీసుకోవాలి.

**సోయాబీన్స్..** సోయాబీన్స్‌లో ప్రొటీన్ల మోతాదు ఎక్కువ. వీటిని సోయా పాలు, సోయా పేస్ట్, టోఫూ రూపంలోనూ తీసుకోవచ్చు. మామూలు పాలలో మాదిరిగానే సోయా పాలలోనూ ప్రొటీన్ ఉంటుంది. అయితే ఇవి కొంతమంది పడకపోవచ్చు. అలాంటి తీసువకునే విషయంలో వైద్యులను సంప్రదించాలి. అలాగే బఠానీలు, రాజ్మా, బీన్స్, చిక్కుళ్లు, ఇతర కూరగాయల్లోనూ ప్రొటీన్ ఉంటుంది. చేపల్లో ప్రొటీన్లతో పాటు గుండెకు మేలు చేసే ఒమేగా కొవ్వు ఆమ్లాలూ ఎక్కువగానే ఉంటాయి. ఇతర మాంసాహార పదార్థాల్లో కూడా ప్రొటీన్లు దండిగా ఉంటాయి. అయితే వీటిల్లో కొవ్వు కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మితంగానే తినాలి. ఈ క్రమంలో చర్మం తీసేసిన చికెన్ తీసుకోవడం మంచిది. అలాగే కోడి గుడ్డులో కూడా ప్రొటీన్ ఉంటుంది.కానీ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు, గుండెజబ్బు, మధుమేహం వంటి సమస్యలు ఉన్నవారు డాక్టర్ల సలహా మేరకే ఎన్ని గుడ్లను తినొచ్చో నిర్ణయించుకోవాలి.

# పోషకాల 'పుట్ట'



**ఒక్కో సారి** మనసు దిగులుగా ఉంటుంది. భావోద్వేగాలూ పెల్లు బుకుతూ ఉంటాయి. కానీ, ఇలా తరచూ జరుగుతూ ఉంటే మాత్రం మీ డైట్‌లో కొన్నిరోజులు మ్రాష్రూమ్‌ని చేర్చుకుని చూడండి. ఇందులోని పొటా షియం ఆ భావనని పోగొట్టి కొన్ని రోజులు మష్రూమ్‌ని చేర్చుకుని చూడండి. ఇందులోని పొటాషియం ఆ భావనని పోగొట్టి మిమ్మల్ని చురుగ్గా మారుస్తుందని చెబుతోంది పెన్ యూనివర్సిటీ పరిశోధన. ఇది కాదు..గతంలో ఓ అధ్యయనం పుట్టగొడుగుల్లో లభించే ఎర్గోథియోనీన్ అనే యాంటీ కాన్సడెంట్‌కి..రొమ్ము క్యాన్సర్ కణాలతో పోరాడి అకాల మృత్యు ముప్పుని తగ్గించే శక్తి ఉందనీ వెల్లడించింది. ఇంతేనా మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలనూ వీటిని తినడం వల్ల అందుకోవచ్చు. సాధారణంగా వర్షాకాలంలో మష్రూమ్స్ ఎక్కువగా దొరుకుతాయి. ఇవి రుచిలోనూ, పోషకాల్లోనూ నాన్‌వెజ్‌కిపోటీనివ్వ గలుగుతాయి. అందుకే, వీటికి సూపర్‌ఫుడ్ అనే పేరూ ఉంది. అయితే, ప్రపంచ వ్యాప్తంగా పుట్ట గొడుగుల్లో రెండు వేల రకాలు ఉంటే, మన దేశంలో 283 జాతులున్నాయి. వాటిల్లో వైట్ బటన్ మాష్రూమ్, ఆయిస్టర్ మష్రూమ్, చైనీస్ మష్రూమ్, మిల్కీ మష్రూమ్ వంటివాటినే మనం ఎక్కువగా పెంచుతాం. తింటుంటాం. వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో కెమికల్స్..యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్‌గా పనిచేస్తాయి. ఇందులోని పోషకాలు కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఎముకల్ని దృఢంగా మార్చే డి విటమిన్, ఆహారాన్ని శక్తిగా మార్చి శరీరానికి అందించే బి12 వంటి కీలకమైన పోషకాల్నీ అందిస్తాయి. కండరాల పనితీరుని, వ్యాధినిరోధకశక్తినీ పెంపొందించే ప్రొటీన్ కూడా పుట్టగొడుగుల నుంచి తగినంతగా అందుతుంది. ఆరోగ్యానికి రక్షణనూ కల్పిస్తుంది.

# 'అగధ' చూసి ఆనందంగా ఉంది: కామాక్షి భాస్కర్ల



**'అగధ'లోని వస్త్రాధారణ గురించి చెప్పండి?**
అగధలో ప్రతీది కూడా రాజు విజన్ అని చెప్పుకోవచ్చు. ప్రతీది డిఫరెంట్‌గా ఉండాలని ముందే ఆయన అనుకు న్నారు. అలాంటి చీరకట్టులో నాకు కాస్త ఇబ్బంది అనిపించింది.

**'అగధ'లోని యాక్షన్ సీక్వెన్స్ గురించి చెప్పండి?**
అగధలోని యాక్షన్ సీక్వెన్స్ కోసం మేం ముందుగానే వర్క్ షాప్స్ చేశాం. రిహార్సల్స్ చేశాం.

**అగధ జర్నీలో మీరు ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి?..**
మహాదేవి పాత్ర కోసం మారేందుకు నాకు టైం పట్టింది. కామాక్షి గా నన్ను నేను పక్కనపెట్టి, నా ప్రిన్సిపల్స్ పక్కన పెట్టి ఆ పాత్ర కోసం మారడానికి ఇబ్బంది అనిపించింది.

**ఎం.ఎస్. రాజు నుంచి ఫోన్ రావడం ఎలా అనిపించింది?..**
నాకు ఎం.ఎస్. రాజు గారి సినిమాలు అంటే చాలా ఇష్టం. ఆయన తీసిన వాటిల్లో మనసంతా నువ్వే నాకు ఆల్ టైం ఫేవరేట్. ఆయన'అగధ్ధ కోసం ఫోన్ చేయడంతో చాలా సంతోషంగా అనిపించింది.

**పొలిమేర' అగధ' వంటి చిత్రాలు మీకు వస్తుండటం ప్లస్ పాయింట్ అనుకుంటున్నారా? మైనస్ అనుకుంటున్నారా?**
జానర్స్ రిపీట్ అవుతున్నా పాత్రలు మాత్రం కొత్తగానే ఉంటున్నాయి. ఓ సినిమాని కామాక్షి భుజానికి ఎత్తుకుని ముందుకు తీసుకు వెళ్లగలదు అనే నమ్మకాన్ని ఏర్పర్చాలి.

**గ్లామర్ పాత్రలను ఎందుకు ఎంచుకోవడం లేదు?..**
ఎప్పుడూ ఒకే రకమైన పాత్రలు చేయడం నాకు నచ్చదు. పైగా మన ఇంట్లోని మహిళలను రిప్రజెంట్ చేసే కారెక్టర్స్‌ని పోషించాలని అనుకుంటున్నాను.

**అగధలోని హారర్, థ్రిల్లింగ్ మూమెంట్స్ గురించి చెప్పండి?..**
అగధలో మరీ ఎక్కువ హారర్ మూమెంట్స్ ఉండవు. చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుంది.

**ఇతర ఆర్టిస్టుల గురించి చెప్పండి?..**
మా సెట్‌లో అందరూ అద్భుతమైన ఆర్టిస్టులే. అందరికీ చాలా అనుభవం ఉంది.

**టెక్నికల్ టీం గురించి చెప్పండి?..**
నాని చమిడిశెట్టి గారి కెమెరా వర్క్ అద్భుతంగా వచ్చింది. నాని చమిడిశెట్టి ఈ మూవీలో ఎన్నో ప్రయోగాలు చేశారు. రాజు విజన్‌కి ఆయన ప్రాణం పోశారు. డీఐ అద్భుతంగా అనిపించింది.

**డాక్టర్ వృత్తిని పక్కన పెట్టారా?..**
అవునండి..

# తెర

# 'ఇరుముడి' ట్రైలర్ లాంచ్



మాస్ మహారాజా రవి తేజ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇరుముడి చిత్రం ఆగస్టు 21న థియేటర్లలో విడుదల కానున్న నేపథ్యం లో అంచనాలను పెరుగు తున్నాయి. శివ నిర్వాణ దర్శకత్వంలో, మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం గ్లింప్స్ పాటలతో ఇప్పటికే చాలా ఆసక్తిని రేకెత్తించింది. ఇప్పుడు చిత్ర నిర్మాతలు తెలుగు, తమిళ భాషలలో విడుదల చేసిన థియేట్రికల్ ట్రైలర్‌తో ఉత్సాహాన్ని మరో మెట్టు పైకి తీసుకెళ్లారు. భీమవరంలో గ్రాండ్‌గా జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో మాస్ మహారాజా రవితేజ మాట్లాడుతూ:"హలో భీమవరం. నాకు భీమవరంతో మంచి అనుబంధం ఉంది. నా జీవితంలో దాదాపు ఎనిమిది నెలల పాటు కేవలం సినిమాలు చూడటానికే భీమవరంలో ఉన్నాను. మా తాతయ్య, నానమ్మ డీఎన్‌ఆర్ కాలేజ్ దగ్గర ఉండేవారు. భీమవరానికి చాలా మంచి వైబ్ ఉంటుంది. మాది భీమవరం అని ఎవరైనా సరే గర్వంగా చెప్పుకుం టారు. ఇక్కడి ఫుడ్ గురించి ప్రత్యేకంగా చెప్పా ల్సిన అవసరం లేదు. నెక్స్ట్ సంక్రాంతికి కోడిపందాల్లో కలుద్దాం. మీతో పాటు ట్రైలర్ నేను కూడా ఈరోజే చూశాను. మీ అందరికీ ట్రైలర్ నచ్చడం చాలా హ్యాపీగా ఉంది. డైరెక్టర్ శివ నిర్వాణ మాట్లాడుతూ: వభీమవరంలో ఈ వేడుక జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. అందరికీ ఈ ట్రైలర్ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. ట్రైలర్‌లో ఉన్నదానికి పదింతలు సినిమాలో ఉంటుంది. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ: రవితేజ నా కజిన్. స్టార్ అవ్వాలని సంకల్పంతో ఎవరి సహాయం లేకుండా తన కష్టంతో పైకి వచ్చిన రియల్ హీరో మా రవితేజ. మా జిల్లా వ్యక్తి మాస్ మహారాజా అవ్వడం, తను ఈ వేడుకకు రావడం, నేను ఇక్కడ ఎమ్మెల్యేగా ఉండడం నిజంగా చాలా మెమొరబుల్ మూమెంట్. నాకు చాలా గర్వంగా అనిపిస్తోంది.

# 'రోమాంచకం' టైటిల్ సాంగ్ రిలీజ్



సెప్టెంబర్ 3న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్న మూవీ బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ నిర్మిస్తున్న సినిమా 'రోమాంచకం'. సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తు న్నారు. నూతన దర్శకుడు వేణు గోపాల్ రెడ్డి రూపొందిస్తున్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 3న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. మరోవైపు ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ సక్సెస్ ఫుల్ గా కొనసాగుతున్నాయి. ఇప్పటికే 'రోమాంచకం' సినిమా నుంచి రిలీజ్ చేసిన 'రాధా రమణ సాంగ్‌కు మ్యూజిక్ లవర్స్ నుంచి హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి టైటిల్ సాంగ్ ను రిలీజ్ చేశారు మేకర్స్. రోమాంచకం' సినిమా టైటిల్ సాంగ్ ను మ్యూజిక్ డైరెక్టర్ వాసుకీ వైభవ్ మంచి బీట్, మెలోడీ కలిపి కంపోజ్ చేసి ఎనర్జిటిక్ గా పాడారు. ప్రముఖ గీత రచయిత చంద్రబోస్ తను అలవోకగా రాయగల మెచ్యూర్డ్ లిరిక్స్ అందించారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే ఈ లోకం ఎంతో కొత్తగా, మారిపోయో ఈ దినం, లోకంలో ఉంది కేవలం నువ్వు నేను ఇద్దరం, గడియారం లేని సమయాలు, కొలమానం లేని సరదాలు, అంతా మనకు సొంతాలు, విసుగంటూ రాని విషయాలు, విషయాలే లేని వివరాలు, ఎంతో ఎంతో మధురాలు, ఇలా ఇలా మొదటిసారి మొదల య్యిందే, రోమాంచకం, రోమాంచకం, రోమాంచకం, రోమాంచకం... అంటూ ఫస్ట్‌లవ్‌లోని ఎగ్జైట్ మెంట్, ప్రేమికులు మాత్రమే ఫీలయ్యే క్యూట్ మూవ్ మెంట్స్‌ను చూపిస్తూ ఈ పాటను బ్యూటిఫుల్ గా చిత్రీకరించారు.'రోమాంచకం' సినిమా ప్రేమ, హాస్యం, ఉత్కంఠ కలగలిపిన ఇంట్రెస్టింగ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించేందుకు సెప్టెంబర్ 3న తెరపైకి రాబోతోంది.



# 'హుషార్ పిట్టలు' ప్రి రిలీజ్

అన్ష్, వాసవి గణేషన్ జంటగా రూపొందిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రం 'హుషార్ పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మించిన ఈ చిత్రానికి బిక్షు దర్శకుడు. ఈ సినిమాని ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిలింస్ సంస్థలు ఆగస్ట్ 15న భారీ ఎత్తున విడుదల చేస్తున్నాయి.నిర్మాత వెంకట్ యాదవ్ మాట్లాడుతూ.. .. 'హుషార్ పిట్టలు'నుంచి వచ్చిన ప్రతీ కంటెంట్ అందరికీ నచ్చింది. ఆల్రెడీ ప్రీమియర్లకు మంచి రెస్పాన్స్ వస్తోంది. రిలీజ్ టైంలో నాకు సురేష్‌బాబు, శిరీష్, బెక్కెం వేణు గోపాల్ సహాయం చేస్తున్నారు. మేమంతా కష్టపడి సినిమాని తీశాం. మేం ఒంటరిగా పోరాడు తున్నాం. మా ఈ పోరాటంలో మీడియా మాకు సపోర్ట్ చేయాలని కోరుకుంటు న్నాను. ..అన్ష్ మాట్లాడుతూ.. .. హుషార్ పిట్టలు సినిమాతో హిట్టు కొట్ట బోతోన్నా అని తొడగొట్టి చెబుతున్నా. చిన్నప్పటి నుంచి స్టేజ్ మీద నాటకాలు వేస్తుండేవాడిని. కృష్ణా నగర్‌లో జరిగిన ఓ ఆడిషన్‌కి వెళ్తే.. అక్కడ కాఫీ కప్పులు తీయించారు. కానీ నా అభిమాన హీరో చిరంజీవి ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు కదిలాను. హీరోయిన్ వాసవి గణేశన్ మాట్లా డుతూ ' ఈ సినిమా ప్రివ్యూ చూసి అందరూ ఎంజాయ్ చేస్తు న్నారు..మా అమ్మమ్మ ఏజ్ ఉన్న వాళ్ళు కూడా ఈ సినిమా చూస్తున్నారు..

# 'పళ్ళ బురుసు'తో ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు: ఉదయ్ చౌహాన్



**మీ నేపథ్యం గురించి చెప్పండి? పళ్ళ బురుసు ఎలా మొదలైంది?**
మాది మహబూబ్‌నగర్ జిల్లా. అమ్మానాన్న ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులు. నాకు చిన్నప్పటి నుంచే సినిమాలంటే చాలా ఇష్టం. ఇంట్లో డాక్టర్ చదవని చెప్పారు. కానీ సినిమాలపై పాషన్‌తో మాస్ కమ్యూనికేషన్‌లో జాయిన్ అయ్యాను.

**ఈ కథకు మీ స్వస్థలం నుంచి ఎలాంటి స్ఫూర్తి వచ్చింది?**
నేను మహబూబ్‌నగర్‌లోనే పుట్టాను. ఊర్లో జరిగే సంఘటనలు, అక్కడి పాత్రలను చాలా జాగ్రత్తగా పరిశీలించేవాడిని.

**సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్‌లను ఈ పాత్రలకు ఎంపిక చేయడానికి కారణం?**
సుధాకర్ రెడ్డి బలగం సినిమాలో నటించారు. అయితే అందులో ఆయన కనిపించేది చాలా తక్కువ సమయం. మురళీధర్‌కి కూడా డిజే టిల్లు తర్వాత మంచి గుర్తింపు వచ్చింది. బలంగంలో సుధాకర్‌ని, మురళీధర్‌ని మామా అల్లుళ్లుగా చూశాం. ఇందులో దానికి పూర్తి భిన్నంగా, నా కథకు సరిపోయేలా తండ్రి, కొడుకు పాత్రల్లో కనిపిస్తారు. వారి కెమిస్ట్రీ తెరపై చాలా అద్భుతంగా ఉంటుంది.

**సినిమా షూటింగ్ ఎక్కడ జరిగింది?**
సిద్దిపేట లచ్చపేట ప్రాంతాల్లో షూటింగ్ చేశాం. కథకు సరి పోయే లొకేషన్స్, సీన్స్ అక్కడ చాలా సహజంగా దొరికాయి.

**ఈ కథకు ఏదైనా సంఘటన స్ఫూర్తిగా నిలిచిందా?**
ఊర్లో చాలా విషయాలు చూశాను. చిన్న చిన్న విషయాల గురించి చాలా పెద్ద గొడవలు జరుగుతాయి. కాసేపు గొడవపడతారు, ఆ తర్వాత మళ్లీ కలిసిపోతారు.

**నాగార్జున సినిమా చూశారా?**
నాగార్జున సినిమా చూసి చాలా హార్ట్ టచింగ్‌గా ఉందని అన్నారు. సినిమా డైలాగ్స్ చాలా బాగున్నాయని చెప్పారు.

**మీ ప్రీప్రొడక్షన్ వర్క్ ఎలా ఉంటుంది?**
నేను ప్రీప్రొడక్షన్‌ను చాలా బాగా చేసుకుంటాను. షూటింగ్‌కు వెళ్లే ముందే స్క్రిప్ట్, ఆర్ట్ వర్క్, లొకేషన్స్ అన్నీ పక్కాగా చూసుకుంటాను. ఒక సన్నివేశానికి ఏం అవసరమో ముందే క్లారిటీగా ఉండేలా ప్లాన్ చేసుకుంటాను.

**పళ్ళ బురుసు కోసం కేసు పెట్టడం ఏంటి? దానికంటే లాయర్ ఖర్చులే ఎక్కువ కదా అనే లాజిక్ ఉంది కదా?**
మీరు అన్నది కరెక్టే. నిజానికి ఇలాంటి క్యూరియాసిటీ రావాలనే నేను అలా రాశాను. ఆ కేసు వెనుక చాలా ఆసక్తికరమైన విషయాలు ఉంటాయి. అవన్నీ సినిమాలో చూసినప్పుడు ఎంజాయ్ చేస్తారు.

**పవన్ సిహెచ్ సంగీతం గురించి?**
పవన్ చాలా టాలెంటెడ్. లవ్ స్టోరీ పాటలు విన్న తర్వాత ఆయన పొటెన్షియల్ నాకు మరింత అర్థమైంది. ఈ కథ ఆయనకు చెప్పాను. కథ వినగానే చేస్తానని చెప్పారు.

# 'సిగ్మా' ఓలమ్మో వగలాడి సాంగ్ విడుదల



, లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ నిర్మిస్తున్న 'సిగ్మా' సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. దర్శకుడిగా జేసన్ సంజయ్ అరంగేట్రం చేస్తున్న ఈ చిత్రంలో సందీప్ కిషన్ హీరోగా నటిస్తు న్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సింగిల్ సిగ్మా స్టయిల్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజా గా మేకర్స్ ఓలమ్మో వగలాడి సాంగ్ రిలీజ్ చేశారు. తమన్ ఎనర్జిటిక్ నెంబర్‌ని కంపోజ్ చేశారు. యువన్ శంకర్ రాజా, సంజనా దివాకర్ కల్మంజే కలిసి ఆలపించిన ఈ పాట విన్నవెంటనే కనెక్ట్ అవుతుంది. కృష్ణ చైతన్య సాహిత్యం క్యాచిగా వుంది. ఈ పాటలో సందీప్ కిషన్, ఫారియా అబ్దుల్లా మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకునేలా ఉంది. ఇద్దరి మధ్య ఉన్న ఎనర్జీ, స్క్రీన్ ప్రెజెన్స్ పాటకు మరింత ఆకర్షణను తీసుకొచ్చాయి. మెలోడీతో పాటు ఎనర్జిటిక్ బీట్‌తో సాగుతున్న ఈ పాట సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో రాజు సుందరం, సంపత్ రాజ్, శివ్ పండిట్, అన్బు థాసన్, యోగ్ జాపీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈ చిత్రానికి థమన్ ఎస్ సంగీతం అందిస్తుండగా, కృష్ణన్ వసంత్ సినిమాటోగ్రఫీ, ప్రవీణ్ కె.ఎల్ ఎడిటింగ్, హరిహరసుథన్ విజువల్ ఎఫెక్ట్స్ సూపర్వైజం "గా పనిచేస్తున్నారు. నాకు కావేరి పాత్ర ఇచ్చిన దర్శకుడు శివ నిర్వాణకి ధన్యవాదాలునిశాంత్ మాట్లాడుతూ: మా కాలేజ్ తరపున హీరో రవితేజకి, డైరెక్టర్‌కి, టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్.

## ఈస్ట్ బెంగాల్ విజయం

### అల్ అరబీ 4-1 తేడాతో ఓటమి



**న్యూఢిల్లీ:** ఏఎఫ్‌సి ఛాంపియన్స్ లీగ్ టూ గ్రూప్ దశకు అర్హత సాధించేందుకు, ఈస్ట్ బెంగాల్ కువైట్‌కు చెందిన అల్ అరబీ ఎస్‌సిని 4-1 తేడాతో ఓడించింది. 76వ నిమిషంలో అనాయో ఇవూలా పెనాల్టీని గోల్‌గా మలిచి అతిథి జట్టును ఆధిక్యంలోకి తీసుకురావడంతో, ఐఎస్ఎల్ ఛాంపియన్లు టోర్నమెంట్ నుండి నిష్క్రమించే దిశగా పయనిస్తున్నట్లు కనిపించారు. అయితే, 90వ నిమిషంలో జయ్ గుప్తా హెడర్‌తో చేసిన గోల్ అదనపు సమయానికి దారితీయగా, ఆ తర్వాత ఈస్ట్ బెంగాల్ పూర్తి నియంత్రణ సాధించింది. 108వ నిమిషంలో కెప్టెన్ మహమ్మద్ రషీద్ అద్భుతమైన హాఫ్‌వాలీతో ఆతిథ్య జట్టును ఆధిక్యంలోకి తీసుకువెళ్లగా, ఆట ముగియడానికి ఏడు నిమిషాల ముందు ప్రత్యామ్నాయ ఆటగాడు డేవిడ్ లాల్‌హ్లాన్‌సంగా మూడవ గోల్ చేశాడు. స్టాపేజ్ టైమ్‌లో రోహిత్ దాను ఈ ఘన విజయాన్ని పూర్తి చేశాడు. ప్రభ్‌సుఖన్ సింగ్ గిల్ కూడా కీలకమైన సేవ్‌లు చేసి ఆతిథ్య జట్టును పోటీలో నిలబెట్టాడు. 50వ నిమిషంలో జెసిన్ తోనిక్కర అందించిన పాస్‌ను అందుకున్న బిపిన్ సింగ్ బంతిని లక్ష్యం నుండి దూరంగా కొట్టడంతో ఈస్ట్ బెంగాల్ ఒక గొప్ప అవకాశాన్ని కోల్పోయింది. గుప్తా చివరి నిమిషంలో చేసిన గోల్ ఆట స్వరూపాన్ని మార్చేసి గెలుపొందింది. ఈ విజయంతో ఈస్ట్ బెంగాల్ ఏఎఫ్‌సి ఛాంపియన్స్ లీగ్ టూ యొక్క వెస్ట్ రీజియన్ గ్రూప్ దశకు చేరుకుంది, అక్కడ 16 జట్లు హోమ్‌అండ్‌అవే రౌండ్‌రాబిన్ ఫార్మాట్‌లో పోటీపడతాయి.

## కెనడియన్ ఓపెన్ ఫైనల్‌కు స్వియాటెక్



**న్యూఢిల్లీ:** కెనడియన్ ఓపెన్‌లో జరిగిన యూఎస్ ఓపెన్ ట్యూన్‌అప్ ఈవెంట్‌లో ఇగా స్వియాటెక్ ఫైనల్‌కు చేరుకుంది. నిర్ణయాత్మక సెట్‌లో స్వియాటెక్ ఒక బ్రేక్ వెనుకబడినప్పటికీ పుంజుకుని ఉక్రెయిన్‌కు చెందిన ఎలినా స్విటోలినాను 6-3, 1-6, 6-3 తేడాతో ఓడించి, ఈ సీజన్‌లో తొలిసారిగా టొరంటోలో ఫైనల్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. 2022లో ఫ్లషింగ్ మెడోస్‌లో తన ఆరు గ్రాండ్ స్లామ్ టైటిల్స్‌లో ఒకదాన్ని గెలుచుకున్న స్వియాటెక్, ఈ యూఎస్ ఓపెన్ వెంట్‌లో వర్షం కారణంగా ఆలస్యమైన మొదటి సెట్‌ను కైవసం చేసుకుంది. ఆ తర్వాత స్విటోలినా ఆటను తన వైపుకు తిప్పుకుని, ఏకపక్షంగా సాగిన రెండో సెట్‌లో పోలిష్ క్రీడాకారిణి సర్వీస్‌ను రెండుసార్లు బ్రేక్ చేసింది. నిర్ణయాత్మక సెట్‌లో స్విటోలినా బ్రేక్ సాధించి 3-2 ఆధిక్యం సంపాదించినప్పటికీ, మాజీ ప్రపంచ నంబర్ వన్ స్వియాటెక్ చివరి నాలుగు గేమ్‌లను వరుసగా గెలుచుకుని విజయాన్ని కైవసం చేసుకుంది. మరో సెమీఫైనల్‌లో కజకిస్తాన్‌కు చెందిన ఎలెనా రైబాకినా, నాలుగో సీడ్ క్రీడాకారిణి కోకో గాఫ్‌ను 5-7, 6-2, 6-2 తేడాతో ఓడించింది. క్వార్టర్ ఫైనల్‌లో ఒక సెట్ వెనుకబడినప్పటికీ పుంజుకుని నవోమి ఒసాకాను ఓడించి, రెండో సీడ్ క్రీడాకారిణి మరో పునరాగమన విజయాన్ని పూర్తి చేసింది.



## వన్డేలోనూ అఫ్ఘాన్ విజయం

### 42 పరుగుల తేడాతో ఐర్లాండ్ ఓటమి

**న్యూఢిల్లీ:** ఐర్లాండ్ గడ్డపై అఫ్ఘానిస్తాన్ జైత్రయాత్ర నిర్విఘ్నంగా కొనసాగించింది. బెల్‌ఫాస్ట్ వేదికగా జరిగిన నాలుగో వన్డేలో ఆతిథ్య ఐర్లాండ్‌ను 42 పరుగుల తేడాతో అఫ్గాన్ ఓడించింది. ఈ విజయంలో అఫ్ఘానిస్తాన్ ఓపెనర్లు సెదీఖుల్లా అటల్, ఇబ్రహీం జద్రాన్‌లు భారీ సెంచరీలతో చెలరేగి కీలక పాత్ర పోషించారు. అటల్ ఏవలం 120 బంతుల్లో 17 ఫోర్లు, 4 సిక్సర్లతో 143 పరుగులు సాధించగా, జద్రాన్ 118 బంతుల్లో 107 పరుగులు చేశాడు. ఫలితంగా తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గానిస్తాన్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 343 పరుగుల భారీ స్కోర్ సాధించింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఐరీష్ జట్టు 48 ఓవర్లలో 301 పరుగులకు ఆలౌట్ అయింది. అఫ్గాన్ పేసర్ యామిన్ అహ్మద్‌జాయ్ 4, రషీద్ ఖాన్ తలా 3 వికెట్లు సాధించారు. ఇక ఈ మ్యాచ్‌లో అద్భుత సెంచరీతో సత్తాచాటిన సెదీఖుల్లా అటల్ ఓ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. పుట్టిన రోజున వన్డేల్లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ సాధించిన ప్లేయర్‌గా అటల్ వరల్డ్ రికార్డు సృష్టించాడు.



# 23 యేళ్ల తర్వాత తొలి టెస్ట్

### ఆస్ట్రేలియాను గడగడలాడించిన బంగ్లాదేశ్





**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటనను బంగ్లాదేశ్ ఘనంగా ప్రారంభించింది. 23 ఏళ్ల తర్వాత ఆసీస్ గడ్డపై తొలి టెస్ట్ ఆడుతున్న బంగ్లాదేశ్, ఫస్ట్ టెస్ట్ తొలి రోజు ఆతిథ్య జట్టును గడగడలాడించింది. రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా గురువారం డార్విన్ వేదికగా ప్రారంభమైన తొలి టెస్టులో టాస్ గెలిచిన బ్యాటింగ్ దిగిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 198 పరుగులకే కుప్పకూలింది. బంగ్లాదేశ్ పేసర్ హాసన్ మహ్మూద్(6/55) ఆరు వికెట్లతో ఆసీస్ పతనాన్ని శాసించగా, టస్కిన్ అహ్మద్(2/55), ఎబాడన్ హొస్సేన్(2/39) రెండేసి వికెట్లు పడగొట్టారు. ఆసీస్ బ్యాటర్లలో స్టీవ్ స్మిత్(109 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 71) హాఫ్ సెంచరీతో రాణించి ఇజ్జత్ కాపాడాడు. ట్రావిస్ హెడ్(22), జాక్ వెదరాల్డ్(23), మార్నస్ లబుషేన్(1), కామెరూన్ గ్రీన్(13), అలెక్స్ క్యారీ(19), బ్యూ వెబ్‌స్టర్(12), పాట్ కమిన్స్(9), మిచెల్ స్టార్క్(1), నాథన్ లయన్(7) తీవ్రంగా నిరాశపర్చారు. ఓవైపు వరుసగా వికెట్లు పడినా స్టీవ్ స్మిత్ ఒంటరి పోరాటం చేశాడు. టెస్టుల్లో బంగ్లాదేశ్‌పై ఆసీస్‌కు ఇదే అత్యల్ప స్కోర్. ఈ మ్యాచ్‌లో పూర్తి స్థాయి జట్టుతో బరిలోకి దిగిన ఆసీస్ ఆశించిన రీతిలో రాణించలేకపోయింది. ఇప్పటి వరకు బంగ్లాదేశ్‌తో ఆసీస్ 7 టెస్టులు ఆడగా, ఇదే అత్యల్ప స్కోర్. 9 ఏళ్ల క్రితం 2017లో మిర్‌పూర్‌లో బంగ్లాదేశ్‌పై ఆసీస్ ఓడిన టెస్ట్‌లో 217 పరుగులకే ఆలౌటైంది. ఇప్పటి వరకు ఇదే అత్యల్పం కాగా.. తాజా ఇన్నింగ్స్ దాన్ని బ్రేక్ చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 24 ఓవర్లలో వికెట్ నష్టానికి 96 పరుగులు చేసింది. క్రీజులో తంజిద్ హాసన్(32 బ్యాటింగ్), మోమినుల్ హాక్(35 బ్యాటింగ్) ఉన్నారు. ఓపెనర్ షాదమన్ ఇస్లామ్(20)ను మిచెల్ స్టార్క్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ప్రస్తుతం బంగ్లాదేశ్ 102 పరుగుల వెనుకంజలో ఉంది. మొత్తంగా తొలి రోజు ఆటలో మూడు సెషన్లలో బంగ్లాదేశ్ ఆధిపత్యం చెలాయించింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో చాలా మంది ఎడ్జ్‌లతో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగారు.




## కీమర్ చేతిలో ప్రజ్ఞానంద ఓటమి!

**న్యూఢిల్లీ:** సింక్వీల్డ్ కప్ 2026లో భారత్ గ్రాండ్ మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద కొనసాగిస్తున్న అజేయ ప్రస్థానానికి జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్ చేతిలో మూడో రౌండ్‌లో ఓటమితో తెరపడింది. 21 ఏళ్ల యువకుడు నల్ల పావులతో ఆడి సూపర్ చెస్ క్లాసిక్ రొమేనియా ఛాంపియన్ చేతిలో ఓడిపోయి, లీడర్‌బోర్డ్‌లో సంయుక్తంగా నాలుగో స్థానానికి (1.5) పడిపోయాడు.

### స్విస్ గ్రాండ్ మాస్టర్‌ను ఓడించిన దివ్య



అమెరికాకు చెందిన వెస్లీ సో తన స్వదేశీయుడైన ఫాబియానో కరువానాను ఓడించి 2.5 పాయింట్లతో ఏకైక అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఫ్రెంచ్ జీఎం మాక్సిమ్ వాచియర్‌లాగ్రావ్ మరియు అమెరికాకు చెందిన లెవాన్ అరోనియన్, జవోఖిర్ సిందరోవ్ మరియు జోర్డెన్ వాన్ ఫోరెస్ట్‌లతో డ్రాలు పంచుకుని, మూడు రౌండ్ల తర్వాత 2 పాయింట్లతో సంయుక్తంగా రెండో స్థానానికి చేరుకున్నారు. ప్రజ్ఞానంద, కరువానా, కీమర్ మరియు సామ్ సెవియన్‌లతో కలిసి నాల్గవ స్థానాన్ని పంచుకున్నారు. మరోపక్క కెయిర్న్స్ కప్‌లో వరుసగా మూడో ఓటమిని చవిచూసిన స్విస్ గ్రాండ్ మాస్టర్ అలెగ్జాండ్రా కోస్టెనియుక్‌ను ఓడించిన భారత క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్ మూడో స్థానానికి ఎగబాకింది. దివ్య ఇప్పుడు 2 పాయింట్లతో పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. 2.5 పాయింట్లతో సంయుక్త అగ్రగాములుగా ఉన్న చైనాకు చెందిన టాన్ జోంగ్యీ, అమెరికాకు చెందిన ఆలిస్ లీల కంటే ఆమె వెనుక ఉంది.



## టాటా సన్స్ తదుపరి చైర్మన్ ఎంపికకు కమిటీ ఏర్పాటు

**ముంబయి,ఆగస్టు 13:** టాటా సన్స్ తదుపరి చైర్మన్‌ను ఎంపిక చేసేందుకు సెలెక్షన్ కమిటీ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించాలని సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ గురువారం తీర్మానం చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి ప్రారంభమయ్యే మూడో విడత పదవీకాలానికి తిరిగి నియమించుకోవడానికి ప్రస్తుత చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ ఆసక్తి చూపకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉప్పు నుంచి సాఫ్ట్‌వేర్ వరకు విభిన్న రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లో సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ రెండు ప్రధాన వాటాదారుల్లో ఒకటి. మరో కీలక ట్రస్ట్ అయిన సర్ రతన్ టాటా ట్రస్ట్ ప్రస్తుతం బోర్డు కూర్పుపై నియంత్రణ సంస్థ విచారణను ఎదుర్కొంటోంది. మహారాష్ట్ర ఛారిటీ కమిషనర్ ఆదేశాల కారణంగా ఆ ట్రస్ట్ సమావేశాలు నిర్వహించడంపైనా ఆంక్షలు ఉన్నాయి. చంద్రశేఖరన్ మూడోసారి చైర్మన్‌గా కొనసాగేందుకు తనను తాను ప్రతిపాదించుకోవడం లేదని టాటా సన్స్ నామినీ డైరెక్టర్లకు ఈమెయిల్ ద్వారా తెలియజేసినట్లు టాటా ట్రస్ట్ ఒక ప్రకటనలో తెలిపింది. టాటా సన్స్ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌కు అనుగుణంగా, కొత్త బోర్డు చైర్మన్‌గా నియమించాల్సిన వ్యక్తిని సిఫారసు చేసేందుకు వీలుగా వీలైనంత త్వరగా సెలెక్షన్ కమిటీ ఏర్పాటును ప్రారంభించాలని తీర్మానించినట్లు వెల్లడించారు. నాయకత్వ మార్పు సజావుగా, నిర్ణీత సమయంలో, క్రమబద్ధంగా జరిగేలా టాటా సన్స్‌కు పూర్తి సహకారం అందిస్తామని టాటా ట్రస్ట్ తెలిపింది. టాటా సన్స్, టాటా గ్రూప్ విలువలు, దీర్ఘకాలిక ప్రయోజనాలకు అనుగుణంగా ఈ మార్పు ఉండేలా చూస్తామని పేర్కొంది. గత పదేళ్లలో టాటా సన్స్, టాటా గ్రూప్‌కు చంద్రశేఖరన్ అందించిన విశేష సేవలు, నాయకత్వానికి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ పేర్కొంది. ముఖ్యంగా గ్రూప్‌లో గణనీయమైన మార్పులు, వృద్ధి, పరివర్తన చోటుచేసుకున్న సమయంలో ఆయన అందించిన సేవలను ట్రస్ట్ కొనియాడింది.

## వాణిజ్యం



## భారత్ వాణిజ్య లోటు జులైలో 31.9 బిలియన్ డాలర్లకు పెరుగుదల

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** భారత్ వాణిజ్య లోటు జులై నెలలో 31.9 బిలియన్ డాలర్లకు పెరిగింది. గత ఏడాది ఇదే నెలలో నమోదైన 27.88 బిలియన్ డాలర్లతో పోలిస్తే లోటు పెరిగినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ కమర్షియల్ ఇంటెలిజెన్స్ అండ్ స్టాటిస్టిక్స్ గురువారం వెల్లడించింది. వాణిజ్యనిపుణుల అంచనా 30.5 బిలియన్ డాలర్లతో పోలిస్తే వాణిజ్య లోటు కొంత అధికంగా నమోదైంది. జులైలో దిగుమతులు 17.5 శాతం వార్షిక వృద్ధితో 76.22 బిలియన్ డాలర్లకు చేరుకోగా, ఎగుమతులు 19.6 శాతం పెరిగి 44 బిలియన్ డాలర్లకు చేరాయి. దిగుమతులతో పోలిస్తే ఎగుమతులు వేగంగా పెరిగినప్పటికీ, దిగుమతుల విలువ అధికంగా ఉండటంతో వాణిజ్య లోటు విస్తరించింది. మొత్తం వాణిజ్యంలో సరుకుల వాణిజ్య లోటు వాటా గత ఏడాది 27.3 శాతంగా ఉండగా, ఈ ఏడాది జూలైలో 26.5 శాతానికి తగ్గింది. ఎగుమతుల్లో ఎలక్ట్రానిక్స్ దూకుడు పెట్రోలియం ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇంజినీరింగ్ ఉత్పత్తులు, రత్నాలు-ఆభరణాలు, ఇనుప ఖనిజం, మాంసం-పౌల్ట్రీ ఉత్పత్తులు ఎగుమతుల్లో మెరుగైన పనితీరు కనబరిచాయి. ఎలక్ట్రానిక్ వస్తువుల ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 30 శాతం పెరిగాయి. ఇంజినీరింగ్ వస్తువుల ఎగుమతులు 18 శాతం, రత్నాలు-ఆభరణాలు 6 శాతం, ఇనుప ఖనిజం 33 శాతం, మాంసం-పౌల్ట్రీ ఉత్పత్తుల ఎగుమతులు 45 శాతం వృద్ధి చెందాయి. తైవాన్, జపాన్, వియత్నాం, ఆస్ట్రేలియా, స్పెయిన్, ఆస్ట్రియా, ఆసియాన్ దేశాలకు ఎగుమతుల్లో గణనీయమైన వృద్ధి నమోదైంది. కెన్యా, ఎస్‌ఏసీయూ ప్రాంతాలకు కూడా ఈ ఏడాది తొలి నాలుగు నెలల్లో ఎగుమతులు పెరిగాయి.



## స్వల్ప లాభాలతోనే సెన్సెక్స్, నిఫ్టీ ముగింపు

**ముంబయి, ఆగస్టు 13:** వారాంతపు బీఎస్ఈ డెరివేటివ్స్ కాంట్రాక్టుల గడువు ముగింపు నేపథ్యంలో గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లు ఒడిదుడుకుల మధ్య స్వల్ప లాభనష్టాలతో ముగిశాయి. మెటల్, ప్రైవేట్ బ్యాంకింగ్, ఆర్థిక సేవల షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తగా ఎఫ్ఎంసీజీ, ఐటీ, కెమికల్ షేర్లలో కొనుగోళ్లు మార్కెట్‌కు అండగా నిలిచాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు రెండూ లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 113.61 పాయింట్లు లాభపడింది. మరోవైపు నిఫ్టీ 50 40.10 పాయింట్లు కోల్పోయి 24,395.85 వద్ద ముగిసింది. నిఫ్టీని పైకి నడిపిన షేర్లలో లార్సెన్ అండ్ టూబ్రో, ఎటర్నల్ 1.26 శాతం చొప్పున, టీసీఎస్ 1.08 శాతం చొప్పున లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సూచీ 0.29 శాతం, బీఎస్ఈ 250 స్మాల్‌క్యాప్ సూచీ 0.09 శాతం చొప్పున పెరిగాయి. బీఎస్ఈలో మొత్తం 2,192 షేర్లు లాభపడగా, 2,127 షేర్లు నష్టపోయాయి. మరో 237 షేర్లలో ఎలాంటి మార్పు లేదు. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ ముడిచమురు అక్టోబర్ 2026 ఫ్యూచర్స్ బ్యారెల్‌కు 1.64 డాలర్లు తగ్గి 87.34 డాలర్లకు చేరింది. విదేశీ మారక మార్కెట్లో రూపాయి స్వల్పంగా బలపడింది. గత సెషన్‌లో 95.3325 వద్ద ముగిసిన రూపాయి గురువారం 95.4800 వద్ద కొనసాగింది. భారత్ 10 ఏళ్ల బెంచ్‌మార్క్ ప్రభుత్వ బాండ్ రాబడి 0.28 శాతం తగ్గి 6.758 శాతానికి చేరింది. గత సెషన్‌లో ఇది 6.777 శాతంగా ఉంది. ఎంసీఎక్స్‌లో అక్టోబర్ 5, 2026 డెలివరీ బంగారం ఫ్యూచర్స్ 0.44 శాతం తగ్గి 10 గ్రాములకు రూ.1,54,200 వద్ద నిలిచాయి. టాటా మోటార్స్ 3.82 శాతం, గుజరాత్ ఫ్లోరోకెమికల్స్ 3.57 శాతం, మిశ్రధాతు నిగమ్ 9.19 శాతం, బ్లాక్ బాక్స్ 7.76 శాతం, లెన్స్‌కార్ట్ సొల్యూషన్స్ 1.63 శాతం, ఆస్ట్రల్ 8.74 శాతం, లింకన్ ఫార్మాస్యూటికల్స్ 4.79 శాతం పెరిగితే థైరోకేర్ టెక్నాలజీస్ 6.21 శాతం, గ్రాసిమ్ ఇండస్ట్రీస్ 1.54 శాతం, 63 మూన్స్ టెక్నాలజీస్ 8.09 శాతం, 63 మూన్స్ టెక్నాలజీస్ 8.09 శాతం చొప్పున క్షీణించాయి.

## 'ఫండ్స్'లోకి రికార్డు స్థాయిలో పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** భారత మ్యూచువల్ ఫండ్‌రంగంలోకి వచ్చిన మొత్తం నికర పెట్టుబడులు ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయి రూ.85.75 లక్షల కోట్లకు చేరుకున్నాయి. వివిధ మార్కెట్ విభాగాల్లో పెట్టుబడిదారుల విశ్వాసం బలంగా కొనసాగుతున్నదానికి పెట్టుబడుల రాక నిదర్శనమని ఆంఫీ వెల్లడించింది. జిఐపిఎల్ క్యాపిటల్ నివేదిక ప్రకారం.. జూన్‌తో పోలిస్తే జూలైలో మొత్తం నికర పెట్టుబడులు సుమారు 4.30 శాతం పెరిగాయి. ఏడాది కాలంలో మ్యూచువల్ ఫండ్ల నికర ఆస్తుల నిర్వహణ విలువ 13.80 శాతం వృద్ధిని నమోదు చేసింది. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల యాజమాన్య వివరాలను పరిశీలిస్తే వివిధ వర్గాల మధ్య దాదాపు సమతుల్య పంపిణీ కనిపించింది. మొత్తం మ్యూచువల్ ఫండ్ ఆస్తుల్లో కార్పొరేట్లు 37.17 శాతంతో అత్యధిక వాటాను కలిగి ఉన్నాయి. ఆ తర్వాత అధిక నికర విలువ కలిగిన వ్యక్తులు 33.83 శాతం వాటాతో రెండో స్థానంలో ఉన్నారు. రిటైల్ ఇన్వెస్టర్ల వాటా సుమారు 27 శాతంగా ఉండగా, బ్యాంకులు, ఆర్థిక సంస్థల వాటా 1.92 శాతంగా ఉంది. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు , విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల వాటా కలిపి సుమారు 0.07 శాతంగా ఉంది. ఇతర రంగాల్లో పరిశీలిస్తే ఈక్విటీ, బ్యాలెన్స్‌డ్ ఫండ్లు ఆధిపత్యం కొనసాగిస్తున్నాయి. మొత్తం మ్యూచువల్ ఫండ్ ఆస్తుల్లో వీటి వాటా 61.06 శాతంగా ఉంది. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు, ఫండ్ ఆఫ్ ఫండ్స్ 14.01 శాతం వాటాను నిర్వహిస్తున్నాయి. లిక్విడ్, మనీ మార్కెట్ ఫండ్ల వాటా 13.37 శాతంగా ఉండగా లిక్విడ్, మనీ మార్కెట్ ఉత్పత్తులను మినహాయించిన డెట్ ఫండ్ల వాటా 11.57 శాతంగా ఉంది. ఈక్విటీ ఫండ్లలోకి రూ.24,697 కోట్ల పెట్టుబడులు జూలైలో ఈక్విటీ విభాగంపై పెట్టుబడిదారుల్లో భారీ ఆసక్తి కనిపించింది. ఈ విభాగంలోకి మొత్తం రూ.24,697 కోట్ల నికర పెట్టుబడులు వచ్చాయి. ఈక్విటీ విభాగంలో పెట్టుబడిదారులు స్మాల్‌క్యాప్ ఫండ్లకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వగా మిడ్‌క్యాప్, ఫ్లెక్సీక్యాప్ తదితర కేటగిరీలు కూడా మెరుగైన పెట్టుబడులను ఆకర్షించాయి.







Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.